ANDHRA BHOOMI

SECUNDERABAD
ANDHRA PRADESH
Phone: Editorial — 74003
Office — 72244

THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఉదయం ★★

Regd. A-309.

ఆంధ్రభూమి చందారేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28-00	రు. 23-00
అర్ధ సంవత్సరానికి	రు. 15-00	రు. 12-00
మూడు నెలలకు	రు. 8-00	రు. 6-25

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

క్యాబినెట్ సైజు అంటే పరకు కాలం అంటే 18	4-00
కంట్రాక్టు 100 అంటే 12 నెలలకు	„ 3-00
కంపెనీలు పెంపర్లు, కోరు పోటీలు	„ 6-00
కంపెనీ అర్థశతవార్షికోత్సవాలు	„ 4-00

110769

సంపుటి 4 : సంచిక 38 * సికిందరాబాద్ 9-11-1963 శనివారం * 6 పేజీలు: 7 నయా పైసలు

కేంద్రంలో వ్యవసాయోత్పత్తి బోర్డును స్థాపించే అవకాశం

జాతీయాభివృద్ధి మండలి సమావేశంలో వెల్లడి

మైనర్ ఇరిగేషన్ పథకాల కేటాయింపు పరిమితి 15 లక్షలకు హెచ్చింపు

న్యూఢిల్లీ, నవంబర్ 8 (పి.టి.ఐ)

"వ్యవసాయం, అభివృద్ధికంతటికీ కీలకం, ఆధారభూతం" అని వర్ణించి, వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని నేడిక్కడ ప్రారంభమైన జాతీయాభివృద్ధి మండలి ద్విదిన సమావేశంలో ప్రధాని నెహ్రూ, రాష్ట్రాల ముఖ్యమంత్రులకు సలహా ఇచ్చారు.

"వ్యవసాయంలో విఫలమైనట్టయితే పారిశ్రామికరంగంలో కూడా మీరు విఫలమవడం అని వార్యం" అని ప్రధాని హెచ్చరించారు.

వ్యవసాయాభివృద్ధి మార్గంలో అవరోధాలను తొలగించవలసిన ఆవశ్యకత ముఖ్యమంత్రుల ప్రసంగాలలో ప్రధానాంశమైనట్లు తెలుస్తున్నది.

ఇందునిమిత్తం కేంద్రంలో ఒక వ్యవసాయోత్పత్తి బోర్డును ఏర్పాటు చేయాలని కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ ప్రతిపాదించినట్టు తెలుస్తున్నది.

ఈ బోర్డుకు తాను వైస్ఛైర్మన్‌గా తమ సహచర మంత్రి డాక్టర్ రామ సుభాగ్ సింగ్, ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖ, సమాజాభివృద్ధిశాఖ ప్లానింగ్ శాఖల మంత్రులు, శ్రీ భగవత్, ప్లానింగ్ కమిషన్‌లో వ్యవసాయ వ్యవహారాల సభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణ సభ్యులుగా ఉండాలన్నారు. ఈ బోర్డు సమన్వయసాధనవ్యవస్థగానపనిచేయవచ్చు రేపు చివరి సమావేశంలో జాతీయాభివృద్ధి మండలి ఈ ప్రతిపాదనను ఆమోదించడం సంభవం.

రాష్ట్రాల మంత్రులతో చర్చల పరంపర

ఒక్కొక్క రాష్ట్రాన్ని ఎదుర్కొంటున్న ప్రత్యేక సమస్యలపై వచ్చే నెలలో రాష్ట్రాల మంత్రులతో చర్చల నిమిత్తం తాము ప్రాంతీయ సమావేశాల పరంపరను ఏర్పాటు చేయబోతున్నటు కూడా స్వరణ్ సింగ్ చెప్పారు. పాండ్రవ్యవసాయ పథకం క్రింద ఎన్నిక చేసిన జిల్లాలో మరికొంత గట్టి కృషి జరిపితే ఫలితం లభ్యం కాగలదని ఆయన అభిప్రాయపడ్డారు.

వచ్చే సంవత్సరపు బడ్జెట్ ప్రతిపాదనలు రూపొందించేటప్పుడు వ్యవసాయానికి ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వవలసిన ఆవశ్యకతను జ్ఞాపకం ఉంచుకోవాలని ఆయన ముఖ్యమంత్రులను కోరారు.

ఎక్కువ సహాయానికి అభ్యర్థన

వివిధ ప్రణాళికా పథకాలను అమలు పరచడానికిగాను కేంద్రం ఇతోధికంగా సహాయం చేయాలని అందరు ముఖ్యమంత్రులూ కోరినట్టు తెలుస్తున్నది.

భూ సంస్కరణల ప్రగతి కూడా చర్చకు వచ్చినది.

ప్రధాని భూసంస్కరణలను సరిగా అమలుపరచలేదన్న అభిప్రాయం ప్రకటించగా పలువురు ముఖ్యమంత్రులు మాత్రం తాము ఈ విషయంలో శక్తి వంచన లేకుండా చర్యలు గైకొన్నామన్నారు.

రాజస్థాన్‌లో భూ సంస్కరణల ప్రగతి నిరాశజనకంగా ఉన్నదని ముఖ్యమంత్రి సుఖాడియా అంగీకరించారు.

సలహాలు

ప్లానింగ్ కమిషన్ తాత్కాలిక ఉపాధ్యక్షుడు శ్రీ పి. ఎమ్. త్రివేది మాట్లాడుతూ మధ్యాంతర సమీక్షలో ప్లానింగ్ కమిషన్ వివిధరంగాలలోబలహీనతను గుర్తించి వాటికి నివారణోపాయాలను సూచించినదని అన్నారు. కొన్ని విభాగాలు చూచినట్టయితే తృతీయప్రణాళిక తొలి రెండు సంవత్సరాలలో పథకాల అమలుతీరు వెల్లడైన ఫలితాలకంటే బాగానే ఉన్నాదని అన్నారు.

వనరుల సేకరణ విషయంలో

(మిగతా 6వ పేజీలో)

ఆదాయపు పన్ను అధికారుల సమావేశంలో కేంద్ర ఆర్థికమంత్రి టి. టి. కృష్ణమాచారి ప్రసంగిస్తున్న దృశ్యం

ఉప ఎన్నికలో బ్రిటిష్ ప్రధాని హ్యూమ్ గెలుపు

పెర్త్ (స్కాట్లాండ్) నవంబర్ 8

బ్రిటిష్ ప్రధాని సర్ అలెక్ డగ్లస్ హ్యూమ్ కిన్‌రోస్-వెస్ట్ పెర్త్‌షైర్ పార్లమెంటరీఉపఎన్నికలో నేడువిజయం సాధించి ప్రధానమంత్రిగా కామన్స్ సభలోప్రవేశించడానికి అర్హతపొందారు

1959వ సంవత్సరంఎన్నికలలోవచ్చిన మెజారిటితో పోల్చినపుడు, కన్సర్వేటివ్ పార్టీకి ఇప్పుడు 3 వేల వోట్లకుపైగా మెజారిటీ తగ్గిపోయింది.

వోట్ల వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

సర్ అలెక్ డగ్లస్ హ్యూమ్ (కన్సర్వేటివ్) 14,147.

అలస్టార్ డంకన్ మిల్లర్ (లిబరల్) 4,319.

ఆండ్రూ ఫారెస్టర్ (లేబర్) 3,752

ఆర్డర్ డొనాల్డ్‌సన్ (స్కాటిష్ నేషనలిస్ట్) 1,801.

మరి ముగ్గురు ఇండిపెండెంట్ అభ్యర్థులకు 78 వోట్లు, 45వోట్లు, 23వోట్లు వచ్చాయి.

1959వ సంవత్సరం జనరల్ ఎన్నికలలో ఈ నియోజకవర్గంనుండి కన్సర్వేటివ్ పార్టీ అభ్యర్థి ముక్కోణపు పోటీలో 3,248 వోట్ల మెజారిటీతో గెలుపొందారు.

అభివృద్ధి కంతటికీ వ్యవసాయం మూలం

ఫ్యాక్టరీల స్థాపనతో పురోగతిని సాధించినట్టు భావించరాదనిముఖ్యమంత్రులకుప్రధానిహెచ్చరిక

న్యూఢిల్లీ, నవంబరు 8 (పి. టి. ఐ)

సార్వత్రిక అభివృద్ధికి ఆధారమైన వ్యవసాయం ప్రాధాన్యాన్ని గుర్తించాలని ప్రధాని నేడు ముఖ్యమంత్రులకు ఉద్బోధించారు పెద్ద కర్మాగారాలు స్థాపించి దేశ సమస్యలన్నిటినీ పరిష్కరించాలన్న ఊహ ప్రపంచంలో విహరించరాదని ఆయన హితవు చెప్పారు.

రెండు రోజులపాటు జరిగే జాతీయాభివృద్ధి మండలి సమావేశాన్ని ప్రధాని ప్రారంభించారు.

అనేక రంగాలలో ముఖ్యంగా వ్యవసాయ రంగంలో అభివృద్ధి శీఘ్రగతిన జరగలేదని ప్రధానిఅన్నారు వ్యవసాయ రంగం విఫలమైనట్లయితే పారిశ్రామిక రంగంలోకూడా వైఫల్యమే ఎదుర్కొనవలసివస్తుందని ఆయనఅన్నారు.

పేదరికం నిర్మూలనా సమస్యలు పరిశ్రమలు అభివృద్ధి చెందినిది పరిష్కారం కాని మాట వాస్తవమే అయినప్పటికీ వ్యవసాయాభివృద్ధిని అలక్ష్యం చేయడానికి వీలులేదని ప్రధాని స్పష్టీకరించారు.

సోవియట్ యూనియన్‌వంటి అభివృద్ధి చెందిన దేశంలో కూడా వ్యవసాయమే సార్వత్రిక అభివృద్ధికి ఆధారమన్న అభిప్రాయానికి వస్తున్నారని ఆయన తెలిపారు.

భూసంస్కరణలు

దేశం స్వతంత్రమై 15 సంవత్సరాలు గడిచినప్పటికి అనేక ఒత్తిడుల కారణంగా భూసంస్కరణలు పూర్తిగా అమలు జరగక పోవడం శోచనీయమని ప్రధాని అన్నారు.

దేశమంతటా భూసంస్కరణలుసత్వరంగా అమలుజరిగి తీరవలసిందేనని ప్రధాని అన్నారు.

వ్యవసాయరంగంలో ఫలితాలు గత రెండు మూడేళ్ళలో వచ్చినట్లుగా ఉండగూడదని, ఈ మధ్య ముందుకు పోవలసింది పోయి వెనుకబడటం జరుగుతున్నదని ఆయన అన్నారు:

ప్లానింగ్ కార్యక్రమాలలో సహకార సమన్వయాలు అత్యవసరమని అవాంఛనీయమైన ఘర్షణకు ఆస్కారంలేకుండా చేయాలనిచెపుతూఒకోసారిరాష్ట్రాలమధ్య దురదృష్టకరమైన పోటీలు జరుగుతూ ఉండడంతోనవీయమని ప్రధానిఅన్నారు.

దేశాభివృద్ధివిషయంలో సమష్టిదృక్పథం అలవరచుకోవాలని అన్నిరాష్ట్రాలు, కేంద్రం కలిసి కట్టుగా అభివృద్ధిపథంలో పురోగమించాలని ఆయనఅన్నారు.

పరిపాలనా యంత్రాంగంలో సంస్కరణలు

పరిపాలనా యంత్రంగాన్ని సంస్కరించవలసిన అవసరాన్ని గురించి నొక్కి చెపుతూ ప్రణాళికను అమలు పరచడం అనేక క్లిష్టతలతో కూడుకున్నదని క్రింది స్థాయివరకు కూడా ప్రభుత్వయంత్రాంగానికి ప్రణాళికా పథకాల నిర్వహణతో సంబంధం ఉంటుదనీకాని క్రిందిస్థాయిలో ప్రభుత్వ యంత్రాంగం సక్రమంగా పనిచేయలేదని ప్రధానిఅన్నారు. ఇది అత్యంత దురదృష్టకరమైన విషయమని, మంత్రులుగా లేకుండా కూడా రాజకీయరంగంలో చేనిచేయ వచ్చునుకదా మరివారు మంత్రులుగా ఉన్నారుకదా! అన్నారు ప్రధాని.

మంత్రిగా ఉన్నా లేకున్నా మరింకే పని చేస్తున్నా నదవి ప్రధానం కాదని, మనిషే ప్రధానమని ఆయన అన్నారు ప్రపంచంలో గల మెజిస్ట్రేసీ కలిసి కూడా ఒక్క మనిషిని తయారుచేయ జాలవని ప్రధాని అన్నారు.

పోటాపోటీలకు స్వస్తి చెప్పాలి

నిరంతర పరిశ్రమ నేటి అవసరమని, వాదాలతో వివాదాలతో పోటాపోటీలతో కాలక్షేపం చేయకుండా ప్రజలంతా కృషి నిమగ్నులై ఉండడానికి అనువైన వాతావరణం సృష్టించాలని

(మిగతా 6వ పేజీలో)

శీఘ్రగతిలో విద్యాకార్యక్రమాల నిర్వహణావశ్యకత

తగుశ్రద్ధ చూపకపోతే లక్ష్యసాధన కుంటుపడగల సూచన

న్యూఢిల్లీ, నవంబర్ 8 (పి.టి.ఐ)

పురోగతి ఇప్పటి సరళిలోనే కొనసాగితే ఐదవ ప్రణాళిక సమాప్తమయ్యే నాటికికూడా 6-14 సంవత్సరాల వయస్కుల బాల బాలికలందరికీ విద్యాసౌకర్యాలను కల్పించాలనే లక్ష్యం సాధ్యపడదని అధికారవర్గాలవారు పేర్కొంటున్నారు.

1950-51 సంవత్సరం నుండి ప్రాథమిక విద్యారంగంలో మహత్తర అభివృద్ధి సాధించడం జరిగింది. 5.9 కోట్ల మంది బాలబాలికలకు ప్రాథమిక విద్యాసౌకర్యం కల్పించాలనేది తృతీయప్రణాళికా లక్ష్యం. 1965-66 సంవత్సరానికి 6.8కోట్లమంది ప్రాథమిక పాఠశాలలకు హాజరౌతారు.

అయితా సార్వజనీన ప్రాథమిక విద్య అనేది కేటాయింపు, ఉపాధ్యాయుల శిక్షణలను ఎన్నో రెట్లు పెంచనిదే సాధ్యపడదు.

ప్రాథమిక విద్యాకార్యక్రమాన్ని మరింత త్వరితగతిలో సాధించే విషయంపై ఈనెల 10, 11, 12 తేదీలలో ఇక్కడ జరుగనున్న రాష్ట్ర విద్యామంత్రులు, వైస్ ఛాన్సెలర్ల సమావేశం చర్చిస్తుంది. బాలికల విద్యా సమస్యకు అధిక ప్రాధాన్యం ఇస్తారు.

చైనా-పాక్ సరిహద్దు ఏరియల్ సర్వే పూర్తి

కరాచీ, నవంబర్ 8 (పి.టి.ఐ)

చైనా పాకిస్తాన్ సరిహద్దునిర్ధారణలో ప్రధానఘట్టమైన ఏరియల్ సర్వే నిన్నటికి పూర్తయినది.

సుచేతా చర్యపై కేంద్ర పార్లమెంటరీ బోర్డు చర్చజరిపే సూచన

న్యూఢిల్లీ, నవంబరు 8 పి.టి.ఐ

అధిష్ఠాన వర్గానికి తెలుపకుండానే ఉత్తర ప్రదేశ్ మంత్రి వర్గంలో కొన్ని మార్పులు చేయడం, ఆరుమంది పార్లమెంటరీ కార్యదర్శులను నియమించడంపై కేంద్ర పార్లమెంటరీ బోర్డు వచ్చే వారం జరిగే సమావేశంలో పరిశీలించగలదని తెలుస్తున్నది.

జైపూర్ ఏ.ఐ.సి.సి సమావేశం సందర్భంలోనే ఈ విషయంపై పార్లమెంటరీ బోర్డులో ప్రస్తావన వచ్చింది. కాని ముఖ్యమంత్రి శ్రీమతి కృపలానీ అభిప్రాయం తెలుసుకోనడానికి గాను ఈ వ్యవహారం పరిశీలనను తరువాతి సమావేశానికి వాయిదా వేయడం జరిగింది.

యు.పి సమస్యతోపాటు పార్లమెంటరీబోర్డు సభ్యులకు పనికేటాయింపు విషయంకూడా వచ్చే సమావేశంలో చర్చిస్తారు.

గ్రీటింగ్ కార్డ్ రైలుఇంజను

కరాచీ, నవంబర్ 8 (పి.టి.ఐ)

రైలు ఇంజన్‌ను తయారు చేసిన 12 మంది కార్మికుల సంతకాలతో "అభినందన సందేశపురస్సరమైన లోకోమోటివ్" నిన్న కరాచీలో పాకిస్తాన్ పశ్చిమ రైల్వేకి అందినది, ఒక సుప్రసిద్ధ సంస్థ పాకిస్తాన్‌కు పరపరా చేసిన 200 రైలుఇంజన్లలో ఇదే చిట్టచివరిది.

కేంద్ర అధికార భాషగా క్రమంగా హిందీని ప్రవేశపెట్టడానికి సంఘం

న్యూఢిల్లీ, నవంబర్ 8 (పిటి.ఐ)

హిందీ భాషాభివృద్ధితోపాటు దానిని వ్యాప్తిపరచి, అధికార కార్యకలాపాలలో క్రమంగా దాని వినియోగానికి సంబంధించిన కార్యక్రమాన్ని పరిశీలించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రులు సభ్యులుగా కేంద్ర హోంమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా అధ్యక్షతను ఉన్నతస్థాయి సంఘాన్ని ఏర్పాటుచేయడం జరిగింది.

నేడు ఇక్కడ జరిగిన ముఖ్యమంత్రుల ఇష్టాగోష్ఠి సమావేశంలో పై నిర్ణయం గైకొన్నారు. ఈ సమావేశానికి శ్రీ నందా అధ్యక్షత వహించారు. కేంద్ర ఆహార, వ్యవసాయశాఖమంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ ఈ సమావేశానికి హాజరైనారు.

ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం పొడిగింపు, విద్యార్థులలో క్రమశిక్షణా రాహిత్యాన్ని అరికట్టడానికి గైకొనవలసిన చర్యలు, వ్యవసాయశాఖలో అఖిల భారత సర్వీసు ఏర్పాటు మొదలగు సమస్యలపై కూడా ముఖ్యమంత్రులు పరిశీలన జరిపారు.

హిందీ భాషా సంఘంలో కేంద్ర న్యాయశాఖా మంత్రి శ్రీ ఎ. కె. సేన్, విద్యాశాఖ మంత్రి ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ కూడా సభ్యులుగా ఉంటారు.

1965వ సంవత్సరం తర్వాత కూడా ఇంగ్లీషును అదనపు అధికార భాషగా కొనసాగించడానికి బిల్లును ప్రవేశపెట్టనందున, హిందీని వ్యాప్తిపరచే కార్యక్రమం మరింతగా సాగవచ్చునని అధికార భాషా బిల్లుపై జరిగిన పార్లమెంటు చర్చ సందర్భంలో పలువురు సభ్యులుఅన్నారు. ప్రస్తుతంలోపు హిందీ భాషాభివృద్ధితోపాటు దానిని వ్యాప్తి పరచడానికి అందరికి ఆమోదయోగ్య

(మిగతా 6వ పేజీలో)

లాతీతిల్లా ప్రాంత వివాదంపై చర్చకు పాక్ సుముఖత

కరాచీ, నవంబర్ 8 (పి టి.ఐ)

అస్సామ్ తూర్పు పాకిస్తాన్ సరిహద్దులోని లాతీతిల్లా ప్రాంతసరిహద్దు విషయమై ఉత్పన్నమైన వివాదాన్ని చర్చించే నిమిత్తం ఉభయదేశాల సర్వేశాఖల ప్రధానాధికారుల స్థాయి సమావేశానికి పాక్ ప్రభుత్వం అంగీకరించింది.

సమావేశం ఏర్పాటుకు సంబంధించిన వివరాలను పాక్ ప్రభుత్వం రూపొందిస్తున్నట్టు అధికార ప్రకటన తెలుపుతున్నది.

ఈ నిర్ణయాన్ని త్వరలోనే ఢిల్లీ ప్రభుత్వానికి తెలియజేయనున్నట్టు కూడా అధికారప్రకటన తెలుపుతున్నది

తాత్కాలిక గవర్నరుగా చంద్రారెడ్డి నియామకం

న్యూఢిల్లీ, నవంబరు 8 (యు. ఎన్. ఐ)

రాష్ట్ర గవర్నరు, జనరల్ శ్రీ నగేశ్ సెలవుపై వెళ్ళుతున్నందున ఆయన స్థానంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డి తాత్కాలిక గవర్నరుగా పని చేస్తారని రాష్ట్రపతి భవనంనుండి వెలువడిన ప్రకటన తెలుపుతున్నది.

ఆరోగ్య కారణాలవల్ల గవర్నర్ శ్రీ నగేశ్ ఒక నెల రోజులపాటు సెలవు పుచ్చుకున్నారు.

న్యాయమూర్తి శ్రీ పి సత్యనారాయణ రాజు (శ్రీ చంద్రారెడ్డిస్థానంలో తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరిస్తారు.

వివిధ స్థాయిలలో సన్నిహితవ్యక్తిగత సంబంధాల అభివృద్ధి ఆవశ్యకత

మహేంద్ర, రాధాకృష్ణన్ సంయుక్త ప్రకటనలో ఉద్ఘాటన

న్యూఢిల్లీ, నవంబర్ 8 (యు.యన్.ఐ)

భారత, నేపాల్ దేశాల మధ్య సంప్రదాయ సిద్ధమైన స్నేహ సంబంధాలను మరితంగా పటిష్ఠం చేయడానికి వివిధ స్థాయిలలో వ్యక్తిగత సంబంధాలను నెలకొల్పుకోవడం ఆవశ్యకమని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్, నేపాల్ రాజు మహేంద్ర అంగీకరించారు.

నేపాల్‌లో రాష్ట్రపతి నాలుగు రోజుల అధికార పరటన ముగిసిన సందర్భంగా నేడు వెలువడిన సంయుక్త ప్రకటన ఈ అంశాన్ని వివరిస్తున్నది.

రెండు దేశాలు స్వేచ్ఛా ప్రాదేశిక సమగ్రతలతో సురక్షితంగా ఉండడమే ఉభయుల అభిమతమని వారిద్దరు పునరుద్ఘాటించారు

ఖాట్మండూ, ఢిల్లీ నగరాలలో వేర్వేరు కాలంలో ఈ సంయుక్త ప్రకటన జారీ అయినది.

ఈ పర్యటన సందర్భంగా రాష్ట్రపతి, నేపాల్ రాజు, ప్రధాని డాక్టర్ తులసీగిరి ప్రభృతులతో ఉభయ దేశాలకు ఆసక్తికల వివిధాంశాలపై పరస్పరాభిప్రాయాలను తెలుపుకోవడం జరిగింది. సాంఘిక, ఆర్థిక, అంతర్జాతీయ సమస్యల పట్ల ఉభయుల దృక్పథంలో సామ్యం ఉన్నట్టు ఈ చర్చలవల్ల వ్యక్తమైనది.

ఈ పర్యటన సందర్భంగా తమపట్ల చూపిన ఆదరణకు రాష్ట్రపతి తమ కృతజ్ఞత తెలిపారు.

ఢిల్లీకి రాష్ట్రపతి ఆగమనం

న్యూఢిల్లీ, నవంబరు 8 (యు. ఎన్. ఐ.)

రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నాలుగురోజులపాటు నేపాల్‌లో పర్యటించి నేడు ఇక్కడికి తిరిగి వచ్చారు. జాతీయ పతాకాలతో పాలం విమానాశ్రయాన్ని అలంకరించి రాష్ట్రపతికి స్వాగతమిచ్చారు.

ప్రధాని నెహ్రూ, కొందరు మంత్రులు, పార్లమెంటు సభ్యులు, విదేశాతి రాయబారులు రాష్ట్రపతికి స్వాగతమివ్వడానికి విమానాశ్రయానికి వచ్చారు.

రాష్ట్రపతి విమానాశ్రయంలో అడుగుపెట్టగానే 31 ఫిరంగులు పేల్చి రాష్ట్రపతికి స్వాగతం చెప్పారు. ఆతరువాత త్రివిధ సైనికదళాలు సైనికవందనం సమర్పించాయి.

ముమ్మరమైన కార్యక్రమాలతో నేపాల్‌లో నాలుగురోజులు హాయిగా గడిచాయని రాష్ట్రపతి పత్రికా విలేకరులతో అన్నారు.

ప్రజలముఖాల్లో ఆనందంగోచరించిందని, భారతదేశ ప్రతినిధినిచూచినప్పుడు బారిముఖాలు వికసించాయని రాష్ట్రపతి అన్నారు.

తమపర్యటన ఉభయదేశాలమధ్య పరస్పరావగాహన పెరగడానికి కొంత తోడ్పడి ఉంటుందని ఆయన తమ ఆశాభావాన్ని వ్యక్తపరచారు. ఆతరువాత ప్రధానినోట కలిసి ఆయన రాష్ట్రపతి భవనానికి వెళ్ళారు.

రాష్ట్రపతి వీడ్కోలు సందేశం

ఖాట్మండూ, నవంబర్ 8 (పి. టి. ఐ.)

నేపాల్‌లో నాలుగు రోజులపాటు అధికార పర్యటన ముగించుకొని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేడు ఉదయం ఇక్కడనుండి ఐ. ఎ. యస్. ప్రత్యేక విమానంలో న్యూఢిల్లీకిబయలు దేరారు.

నేపాల్ రాజు మహేంద్రవిమానాశ్రయానికి వచ్చి రాష్ట్రపతికి వీడ్కోలు చెప్పారు.

నేపాల్ పైనికుల గౌరవవందనాన్ని రాష్ట్రపతి స్వీకరించారు. రాష్ట్రపతి బయలుదేరిన వెంటనే ఆయనవీడ్కోలు సందేశాన్ని నేపాల్ రేడియో ప్రసారం చేసింది.

నేపాల్‌ను రెండవసారి సందర్శించడానికి అవకాశం కల్పించినందుకు రాష్ట్రపతి తమ వీడ్కోలు సందేశంలో కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్రపతి వీడ్కోలు సందేశాన్ని నేపాల్ రేడియో ప్రసారం చేసింది.

తాను అరేళ్ళక్రితం వచ్చిన నాటికీ నేటికీ అనేక మార్పులు వచ్చాయని, అన్నిటికంటే ముఖ్యమైన మార్పు మహేంద్రరాజు ప్రవేశపెట్టిన సంస్కరణలని రాష్ట్రపతి అన్నారు.

ఇలాంటి సంస్కరణలు ప్రవేశపెట్టడానికి ప్రజలలో అపారమైన విశ్వాసం ధైర్య సాహసాలు అవసరమని నేపాల్ ప్రజలశక్తి సామర్థ్యాలకు, ఆశావాదానికి తాత్కాణమనీ ఆయన అన్నారు

నేపాల్-భారత దేశాలు ప్రణాళికాపరమైన జీవనస్థాయిని పెంచడానికియత్నిస్తున్నాయని ఉభయ దేశాలుకూడా అన్ని దేశాలతో స్నేహంగా ఉంటూ తటస్థ విధానాన్ని అనుసరిస్తున్నాయిని ఆయన అన్నారు.

టపాకాయలు పేలి ఐదుగురు స్త్రీలు, ఐదుగురు పిల్లల దుర్మరణం

రెండు గృహాలు పూర్తిగా దగ్ధం: జగ్గయ్యపేటలో దుర్ఘటన

జగ్గయ్యపేట, నవంబర్ 8

నిన్నరాత్రి యిక్కడ ఒక లారీడ్రైవర్ ఇంట్లో దీపావళి టపాకాయలు పేలినందువల్ల రెండు ఇండ్లు పూర్తిగా దగ్ధమైనాయి. ముగ్గురు స్త్రీలు, ఐదుగురు పిల్లలు మరణించారు.

స్థానిక అగ్నిమాపక దళాధికారి, రక్షణ నిమిత్తం వెంటనే వచ్చారు పిల్చింది, ఈ సంఘటన జరిగిన ప్రదేశానికి శిథిలాల నుండి కొన్ని కళేబరాలను వారు బయటికి తీశారు ఇవ్వాళ 4 దయం కూడా శిథిల ప్రదేశాల క్రింద మృతి చెందిన ఊరవి అనుమానంతో అగ్నిమాపక దళంవారు పరిశోధనలు జరిపారు. గాయపడిన నలుగురిని ప్రభుత్వ వైద్యశాలలో చేర్చారు. తరువాత వారిలో యిద్దరు మృతిచెందారు. తాలూకా మెజిస్ట్రేటు గాయపడిన వారిపక్షమందు మరణవాంగ్మూలములు తీసికున్నారు ఈ పల్లంలో ఇటువంటి సంఘటన జరిగటం యిదే ప్రథమం.

పంచాంగం

శనివారం
9-11-1963

శ్రీ శోభకృత్ సం॥ర నిజ ఆశ్వయుజ బహుళ నవమి రాత్రి 12-32 వరకు మఘ తెల్లవారుజామున 4-32 వరకు, వర్జ్యం పగలు 3 49 మొదలు 5.34 వరకు.

వ్యాపారస్తులకు:- వెండి బంగారాలు తేజి, వ్రత్తినూలు తేజి, నూనెలు మ ది. మిర్చి, లవంగాలు తేజ. కంపెనీవాటాలు తేజి.

రైతులకు:- మామూలు పనులు చూచుకొనుట మ చిది. గట్ల తగాయిదాలు రాకు డా చూచుకోండి.

మంచిచెడ్డలు:- దైవందినకార్యాలకు, మామూలు వృత్తి వ్యాపారాలకు, సంప కార్యాలకు, విదేశాలకు, వ్యాయామ క్రీడలకు అనుకూలము, ప్రయాణాలకు, పెట్టుబడులకు, స్థిరాస్తి లావాదేవీలకు ప్రతికూలము.

అదృష్ట సంఖ్యలు: 9 0-8

ఆంధ్రభూమి

శనివారం, నవంబరు 9-63

ప్రజారోగ్య సమస్యలు

ఘనమైన ఆదర్శాలను ఏకరువు పెట్టి ఆచరణ దగ్గరకు వచ్చేసరికి ఆగిపోవడంలో కేంద్ర ఆరోగ్యమంత్రి శ్రీమతి సుశీలా నయ్యార్ తక్కిన కాంగ్రెస్ నాయకుల కెవరికీ తీసిపోరు. పదవిలోకి వచ్చిన నాటినుండీ దేశ ప్రజల ఆరోగ్య సమస్యల గురించి ఆమె చాలా ఉపన్యాసాలిచ్చారు; చాలా పథకాలు వాగ్దానం చేశారు. కుటుంబ నియంత్రణం నుండి గ్రామాలకు మంచినీటి సరఫరా వరకూ, వైద్య ఆరోగ్య శాఖలను కలిపివేయడం నుండి మందుల ఉత్పత్తిని జాతీయం చేయడం వరకూ అన్ని సమస్యల గురించీ ఆమె ఆలోచిస్తున్నారు.

ఐతే చైతన్యవంతమైన ఆమె నాయకత్వాన యింత వరకూ ఏ ఒక్క సమస్యా పరిష్కారమూ కొంచెమైనా ముందుకు కదిలినట్లు లేదు. కారణం కూడా ఆమె వివరించారు. ప్రజారోగ్య సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం [కేందంగాని రాష్ట్రాలుగాని] కేటాయిస్తున్న ధనం అతి స్వల్పం. మొదటి ప్రణాళికలో 5 శాతం ఖర్చు పెడితే, రెండవ ప్రణాళికలో నాలుగున్నర శాతం, మూడవ ప్రణాళికలో మూడున్నర శాతం —అలా క్రమంగా కేటాయింపు తగ్గుతూ వస్తున్నది! ప్రజల సంక్షేమం గురించి గంభీరమైన ఉపన్యాసాలివ్వడమే తప్ప, వాగ్దానాలు కార్యరూపం ధరించడం లేదు.

ఇంకో విశేషముంది: కేంద్రంలోగాని, రాష్ట్రాలలోగాని వైద్య ఆరోగ్య శాఖలు ఎప్పుడూ జూనియర్లకు, కొత్తగా మంత్రివర్గం లోకి వచ్చిన వారికి కేటాయిస్తారు. అనగా పాలకవర్గం దృష్టిలో ఆ శాఖ కంతగా ప్రాముఖ్యం లేదన్నమాట.

ఈ వారం మద్రాసులో మూడు రోజులపాటు జరిగిన కేంద్ర ఆరోగ్య సదస్సులో శ్రీమతి నయ్యార్ చాలా అంశాలగురించిప్రస్తావించారు; సమస్యలకేం సమృద్ధిగా ఉన్నాయి జనాభావిరీతంగా పెరిగిపోతున్నది. కుటుంబ నియంత్రణపథకాలుఅనుకున్న ఫలితాలనివ్వడం లేదు. కొన్ని పట్టణాలలోనూ నగరాలలోనూ మినహాయిస్తే లక్షలాది గ్రామాలలో ప్రజలకు పరిశుభ్రమైన మంచినీరు దొరకదు; కొన్ని చోట్ల అసలు నీరేదొరకదు! మరుగు దొడ్డి సౌకర్యాలు అసలేలేవు. పట్టణాలలో కూడా మరుగు దొడ్డి సౌకర్యాలు పరమ అనాగరికంగా ఉంటాయి. వాటిని శుభ్రం చేయడానికి మనుషులను వినియోగించే పద్ధతి అమానుషంగా ఉంటుంది. ఆ పనికి ఆవిధంగా మనుషులను నియమించే పద్ధతి కొనసాగినంతవరకూ మనది నాగరిక సమాజం అనిపించుకోదు.

ప్రాథమికమైన అవసరాలలోనే ఆవగింజంత ప్రగతిని సాధించలేకపోయిన ప్రభుత్వాలు, కల్తీ, నకిలీ మందుల నిరోధాన్నీ. ఆహారపదార్థాల కల్తీ నిరోధాన్నీ సాధించలేకపోవడంలోఆశ్చర్యమేముంది? క్రిందటి సంవత్సరం కల్తీ మందుల తయారీ గురించి దేశవ్యాప్తంగా గొడవ జరిగింది. కేంద్ర ఆరోగ్య మంత్రి చాలా అట్టహాసం చేశారు; చట్టాలను మార్చిస్తామన్నారు. దోషులను కఠినంగా శిక్షిస్తామన్నారు; అంతే. కొంత దుమారం రేగాక మళ్ళీఅంతా చప్పబడిపోయింది.

ఇప్పుడు శ్రీమతి సుశీలా నయ్యార్ కొత్త వాగ్దానం చేస్తున్నారు. నాలుగవ ప్రణాళికాంతానికి మందుల పరిశ్రమలో 80 శాతాన్ని జాతీయం చేస్తారట! ఏ విధంగా?పిపిఫ్రీ వంటిఒకటి రెండు ఫ్యాక్టరీలు మినహాయించి తక్కిన వన్నీ ప్రయివేటు యాజమాన్యంలో ఉన్నాయి. వాటిలో ముఖ్యమైనవన్నీ విదేశ కంపెనీలు. అన్నింటినీ జాతీయం చేయడానికి పెట్టుబడి ఎక్కడనుండి వస్తుంది? సాంకేతిక నిపుణులు ఎక్కడ నుండి వస్తారు? విదేశ కంపెనీల కిచ్చిన హామీలు ఏమవుతాయి?- ఈ విషయాలేవీఆమె వివరించలేదు. అవన్నీ ప్రభుత్వం చేకూర్చుకోగలదనుకున్నా, 80 శాతం జాతీయం చేయాలంటే, తక్షణం నేడు పనిప్రారంభిస్తేగాని నాలుగవ ప్రణాళికాంతానికి ఉత్పత్తి ప్రారంభం కాదు. ఊరికే మంత్రదండం తిప్పితే కార్ఖానాలు మొలిచిపోవు.

బాధ్యతగల మంత్రులు ఎందుకంత అవలీలగా ప్రకటనలు చేస్తారో తెలియదు. ఔషధాలతయారీతో ప్రారంభించేకన్న అంతకన్న ప్రాథమిక అవసరాలను చేపడితే బాగుంటుంది. దేశంలో ఫ్యాక్టరీలు నిర్మించినవిదేశ కంపెనీలూ, ప్రఖ్యాతిచెందిన దేశీయ కంపెనీలూ-ప్రామాణికమైనమందులనేతయారుచేస్తున్నాయి. ఐతే వాటి ధరలు సామాన్యుడికి అందుబాటులో లేవు. ధరలను తగ్గింపచేసేచర్యలను ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా తీసుకోవాలి. ప్రభుత్వం స్వయంగా చేపట్టవలసినవిగ్రామాలకు మంచినీటి సరఫరా పథకాలూ, డ్రైయినేజీ పథకాలూను. మునిసిపాలిటీలకూ పంచాయతీలకూ ఆర్థిక స్తోమత లేదు. అంచేత ప్రభుత్వమే సహాయం చేయాలి. వాటితో పాటు ఆహార పదార్థాల కల్తీని నిరోధించ గల్గాలి. ఈమూడు సమస్యలనూ విజయవంతంగా పరిష్కరించిన తరవాత ఔషధోత్పత్తి జాతీయకరణను నిదానంగాఆలోచించవచ్చును. ఇంతకూ, ఏ కార్యక్రమాన్ని చేపట్టాలన్నా, ఆరోగ్యశాఖ పద్దు క్రింద కేటాయింపును ఎక్కువ చేయాలి. భౌతికారోగ్యం చెడిన జాతి ఏమి సాధిస్తుంది?

రాజకీయ పర్యావలోకనం

పాకిస్తాన్ దుష్ప్రచారంలోని అసలురహస్యం

భారతదేశంపై పాకిస్తాన్ కొత్త ఫక్కీలో తిరిగి దుష్ప్రచారం ప్రారంభించింది. భారత దేశం వైమానిక విన్యాసాలు ప్రారంభించేసమయంచూచి, పాకిస్తాన్ యీ ప్రచారాన్ని తీవ్రతరం చేసింది. భారతదేశ రక్షణ సన్నాహాల పట్ల పాకిస్తాన్ భయసందేహాలను వెలిబుచ్చుతూ భారీఎత్తున సాగించిన ప్రచారానికి వాస్తవిక రూపం యిచ్చి యితరులను నమ్మించడానికి, కాశ్మీరులో యుద్ధ విరమణ రేఖకి భారత ప్రాంతంలో గల బాక్ నాట్ గ్రామంలో పాకిస్తాన్ అల్లరులు లేవదీసింది. తమప్రాంతంపైకేదురాక్రమణ జరిపేదేశం ఎక్కడైనా వుంటుందా? చైనాప్రచార లక్ష్యాలకనుగుణంగా పాకిస్తాన్ ఈ పత్తుగడ ప్రారంభించింది.

చైనా 1962 అక్టోబరులో భారతదేశంపై భారీఎత్తునవచ్చి దురాక్రమణ జరపడంతో భారత ఉపఖండానికి యావత్తూ ప్రమాదంఏర్పడింది అప్పుడు చైనా దురాక్రమణ ఫలితాలను పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ సైతం పసికట్టగలిగాడు

1962 నవంబరు 6వ తేదీన అయూబ్ ఖాన్ ప్రధానమంత్రి శ్రీ జవాహర్ లాల్ నెహ్రూకు వ్రాసిన లేఖలో "భారత ఉపఖండ భద్రతను కాపాడే గురుతర బాధ్యత మీ భుజస్కంధాలపైన వున్నదని మేము పూర్తిగా గుర్తించాము" అని వ్రాశాడు

క్రిందటి సంవత్సరం చైనా, భారతదేశంపై దాడిచేయలేదని చైనా సాగిస్తున్న ప్రచారానికి పాకిస్తాన్ విదేశాంగమంత్రి యిప్పుడు వంతపాడుతున్నారు. అమెరికా బ్రిటనులకు చెందిన అత్యున్నత ఉద్యోగులలో పాకిస్తాన్ విదేశాంగమంత్రి పై మాటలు చెప్పారట. పాకిస్థాన్ పత్రికలు రేడియో యిదేపద్ధతిలో భారతదేశంపై వ్యతిరేకప్రచారాన్ని కొనసాగిస్తున్నాయి. చైనా తమపై దాడి ప్రారంభించిందని భారతదేశం ఊహించుకుంటున్నదని, చైనా తిరిగి దురాక్రమణ జరిపే అవకాశంలేని పాకిస్తాన్ పత్రికలు, రేడియో అంటున్నాయి

మిత్రదేశాల నుంచి భారతదేశం స్వీకరించిన సహాయాన్నీ, చైనా సైనిక తత్వంపల ప్రసంగానికి కలుగనున్న ముప్పుదృష్ట్యా చూడాలి. హిమాలయాలకు దక్షిణాన చైనా సామ్రాజ్య విస్తరణకాంక్షకు భారతదేశం తొలి లక్ష్యమైంది. భారతదేశం తగిన కట్టుబాట్లు చేసుకోకపోతే, పాకిస్థాన్ తో సహా ఆ ప్రాంతం యావత్తుకూ ప్రమాదం సంభవించేది.

విదేశ ఆయుధ సహాయం ముందుగా భారతదేశానికి లభించినా, ఆ ప్రాంతంలోని చిన్న దేశాల ప్రాదేశిక భద్రతనూ స్వాతంత్ర్యాన్నీ రక్షించుకుని, ప్రపంచ

ఎస్. స్వామి

శాంతినీ, ప్రజాస్వామ్యాన్నీ పదిలపరచడానికి అవకాశం కల్పించింది. కాశ్మీరులోని 2,000 చదరపు మైళ్ల భారత భూభాగాన్ని చైనాకు దఖలుపరుస్తూ చైనా పాకిస్తాన్‌తో హద్దూపుడిగా చేసుకున్న సరిహద్దు ఒప్పందం పొరుగు దేశాలపై చైనా దురాలోచనలకు చిహ్నం

ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య ఎట్టి విభేదాలున్నా, భారత ఉపఖండం సుస్థిరత, శాంతి ఉభయుల శ్రేయస్సుకూ అవసరమనీ. అందుకునిన్నంగా పాకిస్తాన్ వ్యవహారి చదని నమ్ముతున్నానని, భిన్నంగా వ్యవహరిస్తే భారతదేశ భద్రతేగాక యీప్రాంతంలోని స్వతంత్ర దేశాలన్నింటికీ ప్రమాదం తప్పదని మన ప్రధానమంత్రి 1962 నవంబరు 12 తేదీన అయూబ్ ఖాన్‌కు వ్రాసిన లేఖలో పేర్కొన్నారు.

పాకిస్తాన్ భయసందేహాలను నివృత్తి చేయాలన్న ఉద్దేశ్యంతో మన ప్రధానమంత్రి పాకిస్తాన్‌కు అభయహస్తం యిచ్చారు మిత్రదేశాలనుంచిలభించేసహాయాలను చైనా దురాక్రమణ ప్రతిఘటనకు మాత్రమే భారతదేశం వినియోగిస్తుందని, యితరత్రా వినియోగించదనీ శ్రీ నెహ్రూ పాకిస్తాన్‌కు వాగ్దానం చేశారు. భారతదేశం చైనాకు లొంగిపోతే ఆ ప్రాంతంలోని స్వతంత్ర దేశాలన్నింటికీ ముప్పుతప్పదని శ్రీ నెహ్రూ స్పష్టం చేశారు.

నిర్బంధసంధి చేసుకోవల్సిందిగా భారతదేశం పాకిస్తాన్‌ను బెదిరించే కోరింది పాకిస్తాన్ సమేమిరాలాది. వాస్తవాన్ని విస్మరించి, భారతదేశం చిన్నదేశాలను బ్రతకనీయదనీ, హిందూ మహాసముద్ర ప్రాంతంలో నాయకత్వంకోసం భారతదేశం పెనుగులాడుతున్నదని పాకిస్తాన్ నాయకులూ, పత్రికలూ ఉద్వేత్తు ప్రచారం సాగించాయి. భారత రాజ్యాంగంలోని ఆదేశసూత్రాల కనుగుణంగా యితరదేశాలతో భారతదేశం సంబంధాలను పెంపొందించుకుంటున్నది. ఆఫ్రికా, ఆఫ్రికాలలోని దేశాలకు వలస పరిపాలన నుంచి విముక్తి పొందడానికి భారతదేశంచేసిన సహాయం చరిత్రాత్మకమైనది.

శాంతిసాధన కృషి

ఆగ్నేయాసియా దేశాల ఆర్థిక పురోభివృద్ధికి భారతదేశం తగినంత సహాయం చేసింది. ఒక్క కొలంబో

(మిగతా 8వ కాలంలో)

యథాలాపం

నావంటి, అష్టాదశ మహాపాపాలలో ఎక్కువ పర్యంచేసి పాపాలుచేసిన ఒక బన్నపాపిని మరణానంతరం యమధర్మ మహారాజులుంగారి సమక్షంలో నిలబెట్టినప్పుడు ఆయన ఒక అతి కఠోర శిక్ష విధించగా, అతడు ఒక చిన్నా చిరునవ్వు నవ్వి, "అయ్యా, యమధర్మరాజా! ఆంధ్ర రాజధాని నగరమైన హైదరాబాద్ పట్టణంలో ఆర్.టి.సి బస్సులో ప్రయాణ శిక్షలు అనునిత్యం అనుభవించిన నావంటి పాపానికునికి ఈపాటిశిక్ష అంతమాత్రం. చీమకుట్టినంత బాధకూడా లేదు", అని జవాబిచ్చాడట. అప్పుడు ఆ యమధర్మరాజులుంగారు, నివ్వెరపోయి, ఇదేం చిత్రం చెప్పుమా! నేను ప్రత్యేక ప్లానింగ్ కమిషన్ నియామకం కావించి, శిక్షా ప్రణాళికపై ప్రగాఢ పరిశోధనలు జరిపించి, ఎన్ని విధాలుగా మనిషిని బాధించడానికి వీలవుతుందో, అన్నింటినీ తరచిచూసి శిక్షా పద్ధతులను రూపొందింప చేస్తిని నే, ఈ శిక్షాపద్ధతులన్నిటికంటె కూడా ఆంధ్ర రాజధాని నగరంలో బస్సు ప్రయాణీకుని ఇబ్బంది ఘోరమా ఏమిటి?, అయినా చూచాం", అనుకుని తన పరివార జనంలో ఒక్కొక్కరిని సాక్షాదనుభవంకోసం అక్కడికి పంపగా యావత్తు యమభటులూ ఒక్కొక్కరే సీటుదొరక్క, బస్సు స్టాండుల్లో నిల్చుని కాళ్ళు కొంకర్లుపోయి తిరిగి తమ లోకానికి తిరిగివచ్చి, 'స్వామీ ఎంతెంత వారిని సాధించారూ కానీ, బస్సులోమటుకు చోటు చేసుకోలేకపోయాము, ఈ పనికి ఒకమాటు కామే స్వయంగాపూనుకుంటే బాగుంటుంది', అని నివేదించుకున్నారట. అప్పుడు యమధర్మరాజులుంగారు తాను స్వయంగా వచ్చి స్థూలసూక్ష్మ అశరీర రూపాలలో ఏ రూపంలో బస్సును అధిరోహిద్దామని యత్నించినా ఆ మృత్యుమూర్తిని, గమనించకుండానే బస్సులు పారిపోయాయట. ఆ తరువాత యమధర్మరాజులుంగారు మహాపాపులకు మరణానంతరం విధించే శిక్షలలో ఆర్.టి.సి. బస్సు ప్రయాణాన్ని కూడా ఒక ప్రముఖ శిక్షగా జాబితాలో చేర్చించారట.

ఇది కట్టుకథ అని కానీ అసత్యమని కొట్టివేయడానికి వీల్లేదు. ఎందుకంటే నేనే నిన్న స్వయంగా ఈ రచయిత (మరో ప్రముఖుని సాన్నిధ్యాధారంతో సహా) బస్సులో నిజాంరాజాబాద్ స్టేషన్ నుండి కోఠీవరకు ప్రయాణంచేస్తూ ఉన్నప్పుడు మధ్యలో నాలుగు స్టేజీలవద్ద బస్సులో కావలసినన్ని సీట్లు ఖాళీగా ఉన్నా బస్సు ఆపుచేయలేదు. స్టేజీల దగ్గర ప్రయాణీకులు,కరుపుగా కాటకమూ వ్యాపించి ఉన్నప్పుడు, మబ్బుతునక కోసం ఆకాశంవంక చూస్తూ నీరీక్షించే కర్షకులవలె, చేచుకుని ఉన్నారు సీట్లు ఖాళీగా ఉన్నప్పటికీ నిలుపు చేయకుండానే నాలుగు బస్సులు ఇరుల్లాపాదరసంలాగొర్లిపోయాయి. అప్పుడు ఒక కొపోద్దీపితుడైన ప్రయాణికుడు సాహసత్తుగా చేసిన వ్యాఖ్య ఇది: "సీట్లు ఖాళీగాఉన్నా బస్సులు ఆపుచెయ్యరు. దీనివల్లప్రయాణీకులకుఇబ్బంది.రాష్ట్రం రాబడికి నష్టం. పైగారండర్లనికొట్టాలని గందరగోళం చేస్తారు. వీళ్ళనికొట్టడంకాదు షూట్ చేయాలి" అన్నాడు ఆ కోపోద్దీపితుడైన ప్రయాణికుడు. ప్రయివేటు బస్సులే అవుతే ఇలా ప్రయాణికులను ఎక్కించుకోకుండా వెడితే తన రాబడి నష్టాన్ని ఆ యజమానిసహిస్తాడా? అని ఆప్రయాణికుడు ప్రశ్నించాడు. చివరకు రాష్ట్ర ప్రభుత్వం గ్రుడ్డిది కాబట్టి ఈ అవకతవకలన్నిటిని సహిస్తూ ఉన్నదని అతడు తీర్పు చెప్పాడు, నిజగానే ఈ ప్రయాణికుడు చెప్పిన తీర్పు సమంజసమైనది. రాష్ట్ర ప్రభుత్వం గ్రుడ్డిది కాబట్టే ఈ అవకతవకలన్నిటిని సహిస్తూ ఉన్నది. పెద్ద పెద్ద రాజకీయాలవరకు పోనవసరంలేదు. ప్రణాళికలు, ప్రణాళికా లక్ష్యాలు, ఐదు చక్రాలబండ్లు,రథాలు రథాల ప్రగతులూ, తిర్నాళ్లూ, పదవీ పరిత్యాగాలూ, అభిభాషణలూ, ఉద్వేగటా, ఈ గులకరాళ్ళ దన్నా మోతలతో సామాన్యునికి నిమిత్తంలేదు. కనీస సౌకర్యాలు తనకు లభిస్తున్నవా లేదా అన్నదే సామాన్యుని కొలబద్ద. అదే అతని ప్రమాణం. తక్కువ ఖర్చుతో, ఉన్నత ప్రమాణంలో జీవనం గడిచిపోతూ ఉన్నదాలేదా అన్నదే అతని ప్రశ్న.సామాన్యుడు శాస్త్రాలు కడవగలజ్ఞానంలోనివసించలేకపోతున్నాడు. ఎలక్ట్రిసిటీ బిల్లులు, మోపెడుభారం, తలకాకట్టు పెట్టి చెల్లించుకున్నా రైట్టు అరిపోవూనే ఉన్నాయి. స్నానానికి సరిపడా నీళ్ళు లేవు. కడుపునిండా తిండిలేదు. బలవర్ధక ఆహారం మాట ఎలా ఉన్నా అసలు అహారమే శూన్యం. ఏమహాలక్ష్యమూ, కారణమూ లేకుండానే సామాన్యుడు నిత్యం నిరాహారవ్రతం చెయ్యక తప్పడం లేదు. ఇక సమయానికి ఆఫీసుకు వేరుకోడానికి అతనికి ఆప్కారమేలేదు. బస్సు స్టాండుల దగ్గర "మహాభారత యుద్ధం" కోసం నిత్యం జరుగుతూనే ఉన్నది. ఈ ఇబ్బందులకు వ్యతిరేకంగా వల్లెత్తుమాట అనడానికి వీల్లేదు. ఇబ్బందుల మాట చెబితే అది రక్షణ చట్టం నిబంధనలకు వ్యతిరేకంకావచ్చు. దీనికి పాలకులు నిత్యం పనిపాటా లేకుండా భోగభాగ్యాలు అనుభవించేవారూ, ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెబుతూ శాలాన్ని కాగితంలా కాలుస్తూ వృథాచేసే వారు, సింపిల్ లైఫ్ గడపాలనీ త్యాగమే ధ్యేయమనీ చెబుతూ, గోల్డ్ ఫ్లేకు సిగరెట్లూ, పొందూరు ఖాదీలూ, తప్పవాడని వారు, ప్రజలకష్టాల వల్లకీలో నిత్యం సుఖంగా ప్రయాణం చేసే పాలకులు చెప్పేవి రెండు రెండు సమాధానాలు: ఒకటి: "ఇప్పుడు దేశం కష్టంలో ఉంది. మీరు మాట్లాడవద్దు". రెండవది: "ఇది యుగాంతరం. ఓపిక పట్టాలి". ఈ రెండు సమాధానాలూ పాలకులు చిలకల్లా వల్లెస్తారు. కాని, వారు ఒక విషయాన్ని విస్మరిస్తున్నారు. చరిత్రను రూపొందించేది, చరిత్ర గమనాన్ని నిర్దేశించేది సామాన్యుడు, విధిమానిసి. నెపోలియన్, హిట్లర్, మనలోని, వంటి మహావ్యక్తులు కారు. ఈ మహావ్యక్తులు ఒక్కొక్క పరిస్థితిలో ఆడిన కీలు బొమ్మలు. తెరచాటున ఉండి ఈ కీలు బొమ్మల్ని ఆడించింది కూడా అమాయకులైన ప్రజలే. వారు-వారే మిటి?-మాంధాతాది మహాచక్రవర్తులే మట్టిలో కలిసిపోయారు. మొన్నటి మొన్నటే ఉమేదిక్కులేని రావుచచ్చాడు. ప్రజల్ని సుఖపెట్టలేని పాలకులెవరైనా-వారు ఎంతటివారైనా - ఇదే వివక్షర పరిణామాన్ని ఎదుర్కొంటారు. ఇది చరిత్ర ధర్మం.

—(బెల్లంకొండ)

దక్షిణ వియత్నామ్ నూతన ప్రభుత్వానికి అమెరికా పరిగణన

వాషింగ్‌టన్, నవంబర్ 8

దక్షిణ వియత్నామ్ నూతన ప్రభుత్వాన్ని దౌత్య స్థాయిలో గుర్తిస్తూ అమెరికా నిన్న రాత్రి ఒక ప్రకటన చేసినది. వియత్నామ్‌లో అమెరికా రాయబారి ఈ విషయాన్ని తెలుపుతూ వైగాన్‌లో ఒక లేఖ అందచేయనున్నట్టు కూడా అమెరికా ప్రభుత్వం తన ప్రకటనలో పేర్కొన్నది.

పండరీపురంలో స్వామి అభేదానంద్ జీ

హైదరాబాద్ నవంబర్ 8

స్వామి అభేదానంద్ జీ పండరీపురం చేరారు. స్థానికరోడ్డులోని శ్రీ గడ్డి మఠంలో ధర్మశాలలో నివసిస్తున్నారు. ఈ నెల 3వ తేదీనుంచి 61 రోజుల పాటు అఖండ నామం జరుపుతున్నారు. స్వామీజీ పూర్తి ఆరోగ్యంతో వున్నారు.

రాష్ట్రపతిరాధాకృష్ణన్‌కు త్రిభువన్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్

కాట్మాండూ, నవంబర్ 8 (పి. టి. ఐ.)

నేపాల్‌లోని త్రిభువన్ విశ్వవిద్యాలయం నేడిక్కడ ఏర్పాటు చేసిన ఒక ప్రత్యేక స్నాతకోత్సవంలో లిటరేచర్‌లో గౌరవ డాక్టరేట్ పట్టాను రాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు ప్రదానం చేశారు.

ఈ విశ్వవిద్యాలయంనుండి లిటరేచర్‌లో గౌరవ డాక్టరేట్‌ను పొందిన వారిలో డాక్టర్ రాధాకృష్ణన్ ప్రథములు.

ఈ విశ్వవిద్యాలయం పట్టభద్రుల జాబితాలో అత్యున్నత స్థానాన్ని డాక్టర్ రాధాకృష్ణన్ అలంకరించడంతో ప్రారంభదశలోనే ఉన్న ఈ విశ్వవిద్యాలయం అత్యున్నతమని గౌరవపట్ట ప్రదానం చేస్తూ యూనివర్సిటీ ఛాన్సెలర్ రాజు మహేంద్ర అన్నారు

పోలీసు విధుల నిర్వహణలో ప్రజాసహకారప్రాధాన్యం

అఖిల భారత వార్షికోత్సవాల సందర్భంలో ప్రధాని ఉద్బోధ

న్యూఢిల్లీ, నవంబరు 8 (పి.టి ఐ)

పోలీసుశాఖ తమ కార్యవిధులను విజయవంతంగా నిర్వర్తించగలగాలంటే ప్రజల సహకారం అత్యావసరమని ప్రధాని శ్రీ నెహ్రూ నేడిక్కడ అన్నారు.

అఖిలభారత పోలీసుదళాల పదవ వార్షికోత్సవాల ముగింపురోజున ప్రసంగిస్తూ ప్రధాని పోలీసుల విధులను వివరించి ప్రజలు వారితో సహకరించాలని కోరారు.

ఎంత ఎక్కువగా ప్రజల సహకారం మీరు పొందగలిగితే అంతసులభంగా మీరు మీ విధులను నిర్వర్తించ గలుగుతారని ప్రధాని పోలీసు అధికారులకు ఉద్బోధించారు.

నేరాలు జరగకుండా నిరోధించడం, శ్రేయోరాజ్యం, శాంతి భద్రతలను కాపాడడం ప్రజా సహకారం పొందడం ద్వారా సులభ సాధ్యం కాగలవని ఆయన అన్నారు.

అపరాధ పరిశోధనలో అత్యంత ఆధునికమైన పద్ధతులను అనుసరించాలని కూడా ప్రధాని సూచించారు.

ఇండియాకు నేపాల్ సర్వవిధ సహాయం

రాష్ట్రపతి ఏర్పాటుచేసిన విందులో ప్రసంగిస్తూ రాజు మహేంద్ర హామీ

ఖాట్మాండు, నవంబర్ 8 (యు.ఎస్.ఐ)

భారత దేశంతో పిలయినంతవరకూ నేపాల్ సహకరించ గలదని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌కు నిన్న రాజా మహేంద్ర హామీ ఇచ్చారు.

తమకు, రాజరత్నకూ గౌరవార్థంగా భారత రాష్ట్రపతిఏర్పాటు చేసినవిందులో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు

"మనవిధానాలకూ,పరిస్థితులకూఅనుగుణ్యమైన పద్ధతిలో భారత దేశానికి ఎట్టి సహాయం అందచేయడానికైనా మేము సిద్ధమే అని ఆయన అన్నారు

రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ప్రస్తుత పర్యటనను ప్రస్తావిస్తూ ఆయన ఇలా అన్నారు.

"ఈ విధంగా వ్యక్తిగత సంబంధాలను ఏర్పరచుకోవడం వల్ల మన మధ్య ఇరు దేశాల మధ్య సంబంధాలు మరి తటుతర మయాయి. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా ఇరు దేశాల సంబంధాలు పటుతరం కాగలవు.

నేపాల్‌లో సాంఘిక, తదితర సంస్కరణలను ప్రవేశ పెట్టడానికి చర్యలు గైకొంటున్నందుకు నేపాల్ రాజును రాష్ట్రపతి ప్రశంసించారు.

లాల్ ఖిల్లాలో బహాదుర్ షా 101వ వర్ధంతి

న్యూఢిల్లి, నవంబరు 8 (పి.టి.ఐ.)

చిట్టచివరి మొగల్ పాదుషా బహాదుర్ షా జఫర్ 101వ వర్ధంతి ఇక్కడ లాల్ ఖిల్లాలో జరిగింది.

"దివాన్ ఆమ్"లో జరిగిన సభలో ప్రధాని నెహ్రూ బహాదుర్ షా పుణ్యాన్ని స్మరించారు.

బహాదుర్ షా రంగూన్ జైలులో మరణించారు. ఆయనముని మనుమరాలు 80 వళ్ళ వృద్ధురాలు. శ్రీమతి ఖమర్ సుల్తానా ప్రధానితోబాటు పక్కన ఎర్రరాతి పలకపై కూర్చున్నారు. ప్రముఖచరిత్రకారుడు డాక్టర్ తారాచంద్ జఫర్ సంస్మరణ ప్రసంగంగావించారు.

ఫ్రెంచి మందుల కర్మాగారంలో ప్రేలుడు: పలువురి మృతి

మెలుస్, ఫ్రాన్స్, నవంబర్ 8 (రాయిటర్)

ఇక్కడ ఒక పెట్రోఫార్మస్యూటికల్స్ ఫ్యాక్టరీలో సంభవించిన ప్రేలుడు ఫలితంగా అనేకమంది చనిపోయారనీ, మరి కొందరు 20 మందిగాయపడ్డారనీ తెలుస్తున్నది. డిపార్ట్‌మెంటల్ బ్రిగేడ్ పర్యవేక్షణలో శిథిలాలనుండి గాయపడ్డవారినీ, మృతిచెందినవారి కళేబరాలను బయటకు తీస్తున్నారు.

"అధికారంలో ఉన్ననాడులేని స్వేచ్ఛ ఈనాడు లభ్యమైంది"

కామరాజ్ పథకం స్వానుభవంలో తనకు ఎంతో లాభం చేకూర్చిందని మొరార్జీ వివరణ

నాడియాడ్, నవంబర్ 8

కామరాజ్ పథకంవల్ల తను స్వయంగా చాలా లాభపడ్డానని, గత 17 సంవత్సరాలలోను తాను అధికారంలో ఉన్నప్పుడు ఏనాడూ అనుభవించని స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను ఈనాడు అనుభవించ కలుగుతున్నానని, కేంద్ర మాజీమంత్రి శ్రీమొరార్జీ దేశాయ్ నిన్న ఇక్కడ అన్నారు.

స్థానిక కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ఆయన పై విధంగా అన్నారు

కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు ఇప్పుడు, తరచుగా సమావేశాలు జరుపుతూ పూర్వాంకంకంటె కూడా ఎంతో క్రియాశీలకంగా పనిచేస్తూ ఉన్నదని శ్రీ మొరార్జీ అన్నారు. కాంగ్రెస్ వాదులపై అవినీతి ఆరోపణలను పర్యాప్తు చేసే నిమిత్తం పార్లమెంటరీబోర్డు కమిటీలను ఏర్పాటు చేసినదని, ఈ ఆరోపణలు కనుక నిజమని తేలిన పక్షంలో, ఆ కాంగ్రెస్ సభ్యునిపై చర్యతీసుకొనడం జరుగుతుందని, నిజంకాని ఆరోపణల విషయంలో ఆరోపణలు చేసినవారిపై చర్యగైకొనబడగలదని ఆయన అన్నారు. కాంగ్రెస్ వాదులలో ఐక్యత ఎంతైనా అవసరమని శ్రీ మొరార్జీ ఉద్ఘాటించారు కాంగ్రెస్ సంస్థను పునరుజ్జీవితం చేయడానికి పటిష్టం చేయడానికి కృషిచేయాలని శ్రీ మొరార్జీ ఉద్బోధించారు.

అన్నంపై సున్నం నీళ్ళు చల్లితే శిక్ష

శ్రీమతి సుశీలానయ్యార్ వెల్లడి

మద్రాసు, నవంబర్ 8 (యు యస్.ఐ.)

అన్నంమీద సున్నం నీళ్ళు చల్లే పద్ధతిని చాలా తీవ్రమైన విషయంగా భావిస్తామని, కేంద్ర ఆరోగ్యశాఖామంత్రిణి శ్రీమతి సుశీలానయ్యార్ నేడిక్కడ అన్నారు.

సున్నంలో కాల్షియంవుంది కాబట్టి అది ఆరోగ్యానికి మంచిదని మద్రాస్ కార్పొరేషన్ ఆరోగ్యాధికారి యిటీవల చేసిన వ్యాఖ్యను, పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో, శ్రీమతి నయ్యార్ దృష్టికి తీసుకురాగా,ఆరోగ్యానికి తీసుకోవలసిన కాల్షియంకు, అన్నంమీద చల్లే సున్నానికి తేడా వున్నదని ఆమె అన్నారు.

అన్నంమీద సున్నం నీళ్ళు చల్లటం ఆరోగ్యానికి మంచిదంటూ కార్పొరేషన్ ఆరోగ్యాధికారి చేసిన ప్రకటనవిని ఆశ్చర్యపోయానని శ్రీమతి నయ్యార్ అన్నారు.

హోటళ్ళలో ప్రజలకు మంచి ఆహారం పెట్టేట్టు చూడవలసిన బాధ్యత మున్సిపల్ కార్పొరేషన్‌లమీద, మున్సిపాలిటీలమీదవుంది. అన్నంమీద సున్నం నీళ్ళుచల్లే పద్ధతి పురాతనమైనది. ఇటీవల దీనిమీద వివాదం బయలుదేరిందని ఆమె అన్నారు.

నేరస్తులకు జైలుశిక్ష నిర్బంధంగా విధిస్తూ, ఆహార కల్తీ నిరోధక చట్టానికి సవరణ తీసుకురావటానికి కేంద్ర ప్రభుత్వం యోచిస్తోందని శ్రీమతి సుశీలా నయ్యార్ యీ సందర్భంలో తెలియ జేశారు.

బస్సు ప్రమాదంలో ఒకని మరణం, 25 మందికి గాయాలు

రాజకోట్, నవంబర్ 8 (పి.టి.ఐ)

దొరాజి పట్టణంవద్ద ప్రయాణికుల బస్సు బోల్తాకొట్టి ఒక వ్యక్తి మరణించాడు. 25 మందికి గాయాలయ్యాయి. అందులోయిద్దరికి తీవ్రమయినగాయాలు తగిలాయి

హిందూపురంలో సహకార సప్తాహం

హిందూపురం, నవంబర్ 7

ఈనెల 2వ తేదీన అఖిలభారత సహకార వారోత్సవమును పురస్కరించుకొని సహకార సంఘాల డిప్యూటి రిజిస్ట్రారు శ్రీ యం. ఆర్. ఏకాంబరం, సహకారోద్యోగ బృందం, పాఠశాలల బాలబాలికలు పట్టణ సహకార బ్యాంకు ఆవరణము నుండి బయలుదేరి పురముఖ్య వీధులగుండా ఊరేగింపుజరిపారు. బ్యాండు మేళంతో సహకారసూక్తులు గల అట్టలను ధరించి, సహకార నినాదములు చేయుచు సుమారు అర మైలు పొడవుగల ఊరేగింపులో పురప్రముఖులు పలువురు పాల్గొన్నారు.

సహకార శాఖ జీపుకారును సుందరంగా అలంకరించి ఊరేగింపు వరకు ముందుగా పోనిచ్చారు.

ఊరేగింపు పట్టణ సహకార బ్యాంకును చేరుకొనగానే బ్యాంకు ఆవరణమున సహకార వారోత్సవమును డిప్యూటి రిజిస్ట్రారు ప్రారంభించారు.

సహకార బ్యాంకు అధ్యక్షులు: రావు సాహేబ్: శ్రీ టి. జయకీర్తి సహకార పతాకమును ఆవిష్కరించారు.

కోఆపరేటివ్ ఇన్‌స్పెక్టర్: శ్రీ కె. హనన్ ప్రమాణ స్వీకార పత్రాన్ని చదివారు.

సహకారవారోత్సవాల ప్రాముఖ్యతను డిప్యూటీ రిజిస్ట్రారు క్లుప్తముగనివివరించారు.

తదనంతరంబడిపిల్లలకు పెప్పరమింట్లు బొరుగులు పెల్లం పంచిపెట్టారు. ఆహూతులకు తేనీటివిందు. యేర్పరచారు.

పురపాలక సంఘాధ్యక్షులు: శ్రీ కట్టా లక్ష్మీనారాయణయ్య అధ్యక్షతన సాయంకాలం బహిరంగ సభ జరిగింది.

చిరంజీవులు ఉష, యం. గౌరి ప్రార్థన చేశారు. డిప్యూటి రిజిస్ట్రారు సభికులకు వాటి ముఖ్య అతిథికి స్వాగతం చెప్పారు.

కోఆపరేటివ్ ఇన్‌స్పెక్టర్ శ్రీహనన్ సభాధ్యక్షులను పుష్పమాలాలంకృతులు గావించారు.

సభాధ్యక్షులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, పండిత నెహ్రూజీగారలు సహకార సప్తాహం సందర్భమున ప్రకటించిన సందేశములను చదివి వినిపించారు.

తదుపరి స్థానిక భూమి తనఖా బ్యాంకు అధ్యక్షులు శ్రీ లేపాక్షి వెంకట నారాయణప్ప, కొడిగెనహళ్ళి పంచాయతీ సమితి ఉపాధ్యక్షులు; శ్రీ కె. అంజినరెడ్డి సహకారోద్యమ చరిత్రను వివరించారు.

తరువాత స్థానిక మహాత్మాగాంధి పురపాలక మహోన్నత పాఠశాల విద్యార్థులు 'కళకోసం' అను సాంఘిక నాటకం ప్రదర్శించారు. చి॥ కె. విజ్ఞాన్యయ్య 'శ్రీ కృష్ణ రాయబారం'లోని ఘట్టములను యేక పాత్రాభినయంతోపాటు పద్యములను, సంభాషణలను అనర్గళంగ రాగతాళయుక్తంగ వల్లించి, ప్రేక్షకుల, శ్రోతల మెప్పు పొందారు.

పైన్ ఆర్ట్స్ అసోసియేషన్ వారు "దేశంకోసం" అను నాటకమును ప్రదర్శించారు.

నల్గొండ రిజిస్ట్రార్ (జనరల్) శ్రీ బి. సుబ్బారాయుడు వందన సమర్పణం చేశారు. జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగిసింది.

రెండవనాటి కార్యక్రమం

అఖిలభారత సహకార సప్తాహమును పురస్కరించుకొని ఈనెల 3వ ఉత్పత్తి దారుల దినోత్సవం స్థానికపట్టణ సహకారబ్యాంకు ఆవరణమున రెండవనాటి కార్యక్రమం జరుపబడింది.

నాటిసభకు అధ్యక్షులు, శ్రీ టి. జయకీర్తి అధ్యక్షత వహించారు డిప్యూటీ రిజిస్ట్రారు. శ్రీ యం. ఆర్. ఏకాంబరం సభాధ్యక్షులకు, సభికులకు స్వాగతంచెప్పారు.

సహకార మార్కెటింగ్ సొసైటి కార్యదర్శి: శ్రీ డి. సత్యనారాయణరావు సభాధ్యక్షులను పుష్పమాలాలంకృతులు కావించారు.

నాటి ప్రాశస్త్యమును గురించి కొడిగెనహళ్ళి పంచాయితీ సమితి స్కూళ్ళ జ్యూనియర్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ శ్రీ చౌళూరు రామారావు, గోరంట్ల పంచాయతిసమితి సహకార సంఘాల విస్తరణాధికారి శ్రీ కె కృష్ణమూర్తి రావు, స్థానికడిప్యూటి రిజిస్ట్రారు కార్యాలయంలోని కోఆపరేటివ్ సబ్‌రిజిస్ట్రార్ (జనరల్) శ్రీ బి. సుబ్బారాయుడు ప్రసంగించారు.

సహకార రంగంలో ఉత్పత్తి చారులు చేయూత నొసంగితామువందించినపంటల వలన సరియైన లాభములు గడించవలెననియు, వ్యాపారులు సయితం హెచ్చు లాభములు ఆశించకంసహకార మార్కెట్టులలో నిర్ణీత ధరలకు ఆహార ధాన్యములను వినిమయ చారులకు అందచేయవలసినదిగప్రసంగికులు తమప్రసంగములలో విజ్ఞప్తి చేశారు.

రాత్రి పోస్టల్ అండ్ టెలిగ్రాఫ్ ఆమెచ్యూర్ డ్రామటిక్ అసోసియేషన్ వారు "బంధుప్రీతి" లేక "కొరివిదయ్యాలు" అను హాస్యభరిత సామాజిక నాటకమును మిత్రకళాసమితివారు "బంగారునంకెళ్ళు" అను ఉత్తమమైన నాటికను ప్రేక్షకుల ప్రశంసలతో ప్రదర్శించారు. పాత్రధారులు సముచిత నటనా సామర్థ్యంతో నటించి ప్రేక్షకుల మన్ననలకు పాత్రులు కాగలిగారు జాతీయగీతంతో కార్యక్రమం ముగిసింది.



నగరంలో నిజామియా జనరల్ ఆస్పత్రిలో ఆంధ్రప్రదేశ్ యూనాని తిబ్బి సెమినార్ కు రాష్ట్ర గవర్నర్ శ్రీ శ్రీనగేశ్ ఈ నెల 6వ తేదీనాడు ప్రారంభోత్సవం జరిపినప్పటి దృశ్యం,

కలకత్తాలో ఏడుగురు పాకిస్తానీల అరెస్టు

కలకత్తా, నవంబర్ 8 (యు.యన్.ఐ)

సక్రమమైన ప్రయాణానుమతి పత్రాలు లేకుండా భారతదేశ లో ప్రవేశించారనే నేరంపై దక్షిణ కలకత్తా వేగన్ ప్రాంతంలో ఏడుగురు పాకిస్తానీలను, స్పెషల్ బ్రాంచి పోలీసులు నిన్నఉదయం అరెస్టు చేశారు.

అడ్వరయిజ్‌మెంట్లపై పన్ను: ఆర్థికమంత్రుల సమావేశంలో పరిశీలన

న్యూఢిల్లీ, నవంబరు 8 (పి.టి.ఐ)

పత్రికల అడ్వర్టయిజ్‌మెంట్లపై పన్నువేసే ప్రతిపాదన ఆర్థికమంత్రుల సమావేశంలో చర్చకు వచ్చింది.

చిన్న పత్రికలు, ప్రాంతీయభాషల పత్రికలు దెబ్బతిటాయన్న కారణంపై ఒకరిద్దరు ఆర్థికమంత్రులు ఈ ప్రతిపాదనను వ్యతిరేకించారు.

'ఆధ్యాత్మికోన్నతికి అవిరళ కృషి అవసరం

పొన్నూరులో శ్రీ కృష్ణానంద సరస్వతీ స్వామివారి ప్రసంగాలు

(ఆంధ్రభూమి విలేఖరి)

పొన్నూరు, నవంబర్ 8

మైసూరు సంస్థానములోని లంకాపుర (విద్యారణ్య) పీఠాధీశ్వరులు శ్రీకృష్ణానంద సరస్వతి స్వాములవారు తమ ఆంధ్రదేశ సంచారములో నాల్గురోజులక్రింద పొన్నూరు విచ్చేశారు పొన్నూరు శ్రీ కన్యకాపరమేశ్వరి దేవస్థానం సత్రంలో మకాంచేసి, ప్రతినిత్యము భక్తి, జ్ఞాన, వైరాగ్య, మోక్ష, ప్రాప్తి గురించి అమూల్యమైన ఉపన్యాసములు యిస్తున్నారు. ముఖ్యంగా వీరి ఉపన్యాసములు హిందూమతం, విగ్రహారాధన వర్ణ ఆశ్రమ ధర్మములమీద విపులమైన ఉపన్యాసాలు సాగుతుంటాయి.

గతసాయంకాలం శ్రీస్వాములవారు భగవద్గీతపై తమ అమూల్యమైన ఉపన్యాసంచేశారు. భగవద్గీతలో "భావాన్ని శరీరానికి అన్వయింపజేస్తూ "ధర్మక్షేత్రే కురుక్షేత్రే" అన్న శ్లోకంవలన సకల ధర్మములకుక్షేత్రమైన ఈ శరీరము ధర్మక్షేత్రము కానివాడు అది కురుక్షేత్రం (రుధిరభూమి) అయిపోతుంది కాబట్టి "శరీర మాద్యంఖలుధర్మ సాధనం" అన్నది, సకల ధర్మాచరణకు మూలమైన శరీరమును ముందు పోషించుకోవాలి, అదియును ధర్మాచరణమే".

హిందూ మతమునుగురించి ప్రసంగిస్తూ హిందూమతములో ఎందరెందరో దేవుళ్ళున్నారు. ఎవరినని పూజించేటట్లు. అనేది విపరీతపు ప్రశ్న ఒకేమూర్తికి వలయాకారంగా అమర్చిన విద్యుత్ దీపములలో ఎన్నో రంగుల బల్బులు అమర్చబడతాయి. వాటి ప్రకాశంకూడ అలాచేఉంటుంది అయితే అన్నిలైట్లకు ప్రసరించే 'విద్యుత్' మాత్రం నిర్గుణము, నిర్వికారము మనకు ఎలాంటి రంగు యిష్టమో అలాంటి బల్బును అమర్చుకొని, ఆశాంతి పుంజమును మనం చూచి ఆనందిస్తున్నాము అలాగే భగవంతుని రూపములో, ఏ పేరుతో మనం పూజించినా మనకు ఆయా రూపములోనే సాక్షాత్కరించి మనకు ఇష్ట కామ్యార్థసిద్ధి కలుగుతుంది. అందుకే గీతలో "యథా మాం ప్రపద్యంతే చింతేశాన్ తథైవ భజామ్యహం॥ అన్నాడు పరాశరుడు. కాబట్టి మూర్తి యేదైనా, నిర్వికారము, అనిర్వచనీయమైన శక్తి ఒక్కటే అది అనంతము అది ప్రత్యక్షమయ్యేదికాదు" అన్నారు.

వర్ణాశ్రమ ధర్మాలను గురించి ప్రసంగిస్తూ "అనాది నుండి మనకు వృత్తులమీద పట్టి కులాలు నిర్మింపబడినవి." చాతుర్వర్ణమయా సృష్టం గుణకర్మవిభాగశః అని కృష్ణుడు అన్నాడు. అలాంటి వృత్తి విలువ లేనిదైనా దాన్ని త్యజించడం మంచిది కాదు, శ్రేయాన్ స్వధర్మోవిగుణః పరధర్మాత్ స్వనుష్ఠితాత్" అని యు భగవంతుడు స్పష్టంగా చెప్పాడు నేడు ప్రజానీకం తమ తమ ధర్మాలను త్యజించి ఇతర ధర్మాలను చేపట్టడంలో దేశంలో ధర్మచ్యుతి జరిగింది. దేశంలో అల్లకల్లోలం జరిగింది. మరల దేశంలో వర్ణాశ్రమ ధర్మాలుసు పతిష్ఠితం అయిననాడు దేశం సుభిక్షం కాగలదు " అని అన్నారు.

దేవాలయములలో కొబ్బరికాయలు కొట్టటం దేనికి? శిలాదీనిమ ప్రతికువల్ల జరిగే కెమిటి? అనే ప్రశ్నలు ప్రతి స్థలమున వినిపిస్తున్నవంటూ శ్రీ స్వాములవారు మనకు యిప్పుడు "వైర్‌లెస్" సిస్టం అమలులోనున్నది ఒక కేంద్రములో "మాగ్నెట్" నుండి బయలు వెడలిన శబ్దం గాలిలో వయనించి, నిర్ణీత కేంద్రములోని "మాగ్నెట్" ద్వారా అక్కడ వినిపిస్తున్నదికదా! అలానే అర్చా స్వరూపుడైన భగవానునిన్ని ధానంలో జరిగే ప్రతి "పవర్య" వైర్‌లెస్ లాగా భగవంతుని సన్నిధానం చేరుతుంది తద్వారా హృదయ స్థైర్యల్యం సాధించిన భక్తులకు వాంఛితార్థ సిద్ధి చేకూరుతున్నది" అని అన్నారు ఇలాగే స్వాముల వారు అనర్గళమైన ధారా శుద్ధితో, మహోన్నతమైన విషయ సమన్వయముతో పండితపామర జనరంజకంగా ఉపన్యాసాలు చేస్తున్నారు.

పొన్నూరు — నిడుబ్రోలు పట్టణాలలోని ప్రజలుకాక, చుట్టుపట్ల గ్రామాలనుండి కూడ ప్రజలు విశేషంగా వచ్చి శ్రీ స్వాముల వారి ధర్మోపన్యాసములు వింటున్నారు. శ్రీ స్వాముల వారి బహుముఖ ప్రజ్ఞకు పండితులు సైతం శాభిస్తున్నారు.

కృష్ణా డి.సి.సి. వ్యవహారం: చిట్టి ఆరోపణలు నిజం కావని పమిడేశ్వరరావు ఖండన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ, నవంబర్ 8

కృష్ణాజిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు, శాసన సభ్యుడు శ్రీ పిన్నింటి పమిడేశ్వరరావు ఈ క్రింది విధంగా తెలుపుతున్నారు:-

ఈ నెల రెండవ తేదీన శ్రీ మరుపిళ్ళ చిట్టి అధ్యక్షతన జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం జరిపింది. విజయవాడకు చెందిన కొందరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు. కార్యదర్శులపై క్రమశిక్షణచర్య గైకొనే వ్యవహారం సమావేశంలో ప్రస్తావనకు వచ్చినప్పుడు తాను విజయవాడ పట్టణ కాంగ్రెస్ కమిటీకి కూడా అధ్యక్షుడై ఉన్నందువల్ల ఈ సందర్భంలో అధ్యక్షత వహించడానికి శ్రీ మరుపిళ్ళచిట్టి అంగీకరించలేదు.

ఆయన సమావేశంనుండి నిష్క్రమించిన తర్వాత కార్యవర్గ సభ్యులు మరొకరిని సమావేశాధ్యక్షునిగా ఎన్నుకొని ఆ నాటి మిగతాకార్యక్రమాన్ని నిర్వహించారు.

శ్రీ చిట్టితనపై చేసిన ఆరోపణలను ఖండిస్తూ తాను "మినిట్స్ పుస్తకాన్ని" లాగివేసిన విషయం వాస్తవం కాదని శ్రీ పమిడేశ్వరరావు తెలుపుతున్నారు.

అంతేకాకుండా రాష్ట్ర మద్యనిషేధ ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీ యమ్. ఆర్. అప్పారావు రాజీనామా చేయడం వల్ల ఏర్పడిన ఖాళీలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కార్యవర్గం తనను ఎన్నుకొన్నదని కూడా శ్రీ పమిడేశ్వరరావు అన్నారు.

కృష్ణాజిల్లాలో 70 వేల ఎకరాల భూమికి రెండవ పంట నీటి సరఫరా ఏర్పాటు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ, నవంబరు 8

కృష్ణాజిల్లాలో రెండు పంటలు పండించే ప్రాంతాన్ని గురించి తుది నిర్ణయం చేయడానికై నిన్న ఇక్కడ జరిగిన రెవిన్యూ, పబ్లిక్ వర్క్సు శాఖలకు చెందిన అధికారుల సంయుక్త సమావేశానికి కృష్ణాజిల్లా కలెక్టర్ శ్రీ కె. సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు.

సమావేశానికి హాజరైన అనధికార సభ్యులలో పార్లమెంట్ సభ్యులు రాష్ట్ర ఉభయశాసన సభల సభ్యులు వివిధ స్థాయిలలో నివివిధ పంచాయితీ సమితుల అధ్యక్షులు కలరువరదలవల్ల తమతమ ప్రాంతాలకు సంభవించిన నష్టకష్టాలను వారు సమావేశం దృష్టికి తెచ్చారు.

ఈ జిల్లాలోని కొల్లేరు, ఉప్పుటేరు బోన్‌లలో చీఫ్ ఇంజనీరు ఇటీవల పర్యటించిన సందర్భంలో ఆయన వెంటవున్న సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ ఎన్. సుబ్బారావు సమావేశంలో ప్రసంగిస్తూ వరదలవల్ల 10 వేల ఎకరాలకుపైగా దెబ్బతిన్నదని వేలకొలది యకరాలపంట పూర్తి నష్టానికి గురిఅయిందనిచెప్పారు. ఉప్పుటేరు, కొల్లేరు సరస్సులకు వచ్చిన వరదలు క్రమంగా తగుముఖం పడుతున్నాయని, వీటివల్లవాటితో నష్టానికి వరదలు పూర్తిగా తగ్గేవరకు అంచనాలు వేయడానికి వీలులేదన్నఅభిప్రాయాన్ని వ్యక్తంచేసారాయన సమావేశంలో చర్చలు పూరి అయినమీదట 70 వేల యకరాలభూమిలో రెండవసారివరిపంట వేయడానికి, 10 ఎకరాలలోపట్టిని రెండవపంటగా వేయడానికి ఇదేవిధంగా 10 వేల యకరాలలో చెరుకుపంటవేయడానికి అవసరమయ్యే నీటిని సరఫరాచేయడానికిసమావేశ సభ్యులు నిశ్చయించారు.

సమావేశానంతరం సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ ఎన్. సుబ్బారావు ఆంధ్రభూమి ప్రతినిధితో మాట్లాడుతూ గుంటూరుజిల్లాలో వరదల కారణంగా ఈఏడాది 50 వేల ఎకరాల పంటలోనగానికి నగం కాలుబడి కాగిలదని 40 వేల ఎకరాల పంట పూర్తిగా దెబ్బతిని పోయిందనిచెప్పారు.

కృష్ణాజిల్లాలోని కొల్లేరు ప్రాంతంలో వరదలవల్ల 60 వేల యకరాల పంట పూర్తిగా దెబ్బతినిపోయిందని, మిగిలిన పంటలో సగానికిసగం ఈ సంవత్సరం చేతికి రావచ్చునన్నారాయన. ఈ వరదనీటిలో మునిగివున్నదని ఆయన తెలిపారు. వరదలవల్ల దెబ్బతిన్న కాలువలు, తదితర వ్యవసాయ నీటివనరులు మొదలైనవాటికి మరమ్మతులు చేయడానికి కనీసం రూ 7 లక్షలను మంజూరు చేయవలసిందని పబ్లిక్ వర్క్సుశాఖవరద ప్రాంతాలలో పర్యటించిన రివెన్యూ బోర్డు సభ్యునికి చీఫ్ ఇంజనీరుకు విజ్ఞప్తి చేసిందన్నారు.

ఖాస్‌మహల్ కప్పుకూలి ఇద్దరి మరణం: మరిఐదుగురికి గాయాలు

హైదరాబాద్, నవంబరు 8 (ఎ. యస్. యస్.)

మొయినుద్దౌలా ప్యాలెస్‌లోని ఖాస్ మహల్ పైకప్పు కూలి, హస్మత్ బి(50) జానిమియా (9) అనే యిద్దరు వ్యక్తులు మరణించారు.

గాయాలుతగిలిన మరి ఐదుగురిని ఉస్మానియా ఆసుపత్రికి తేరారు. వారక్కడ కోలుకొంటున్నారు.

సమాచారం అందినవెంటనే ప్రమాదం జరిగిన ప్రదేశానికి పోలీసుకమిషనర్ టి. చాత్మినార్ సర్కిల్ అసిస్టెంట్ పోలీసు కమిషనర్ హుటాహుటిని వెళ్ళి రక్షణ చర్యలు జరపించారు.

ఈ భవనాన్ని వేలంపాటలో కొనుక్కుని కొన్నికుటుంబాలు అందులో నివసిస్తున్నాయి. భవనాన్ని పడగొట్టే పనిని కాంట్రాక్టరుకు అప్పజెప్పారు ఈ రోజు భవనాన్ని పడగొడుతున్న సమయంలో. కొందరు వ్యక్తులు దొంగతనంగా రాళ్ళను స్వంత ప్రయోజనంకోసం సేకరించటం ప్రారంభించారు. అదేసమయంలో పైకప్పుకూలి యీ ప్రమాదం సంభవించింది. పోలీసువారు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అచ్యుతాపురం పంచాయతీ సమితికి రాష్ట్ర ప్రభుత్వం సంజాయిషీ నోటీసు

స్థాయీ సంఘాన్ని ఎందుకు రద్దుచేయరాదో తెలపవలసిందిగా ఉత్తర్వు

విశాఖపట్నం, నవంబర్ 8 (పి.టి.ఐ)

కొండగెనెలక్రితం నాంబిల్లి గ్రామంలో నెలకొల్పిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అవసరమైనప్పుడల్లా (తరచుగా) మందులు కొనడానికి బి.డి.ఓ.కు అనుమతి ఇవ్వలేదని, ఈ కారణాన సమితి స్థాయీ సంఘాన్ని ఎందుకు రద్దుచేయకూడదో తెలుపవలసిందని రాష్ట్ర ప్రభుత్వం అచ్యుతాపురం పంచాయతీ సమితికి సంజాయిషీనోటీసును జారీచేసింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నెలకొల్పవలసింది అచ్యుతాపురంలోనా, లేక బాబిల్లిలోనా అన్న అంశంపై సుదీర్ఘ తగాదా నడచింది. ఈ వ్యవహారం కోర్టుదాకా పోయిన తర్వాత ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నాంబిల్లిలో కొద్ది నెలల క్రితం నెలకొల్పటం జరిగింది. అయితే కొన్ని రాజకీయ కారణాల దృష్ట్యా ఈ కేంద్రానికి అవసరమైనప్పుడల్లా మందులు కొనడానికి స్థానిక బి.డి.ఓ.కు అనుమతి ఇవ్వలేదు. ఈ కారణాన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సౌకర్యాలు లేక ఈ ప్రాంతానికి చెందిన కొందరు ప్రజలు అసువులు కోల్పోవడం గ్రహించి చింది.

వియత్నాం తిరుగుబాటులో 33 మంది మృతి

235 మందికి గాయాలు

సైగాన్, నవంబర్ 8 (ఎ. యఫ్. పి)

వియత్నాంలో నవంబర్ నెల మొదట్లో జరిగిన తిరుగుబాటులో మొత్తం 33 మంది మృతి చెందారని, 235 మంది యితరులు గాయపడ్డారని, యివ్వాళ అధికార ప్రకటన వెలువడింది.

విప్లవ దళాలలో 9 మంది మృతి చెందారని 46 మంది గాయపడ్డారని, స్వర్గీయ దిన్ దియంను బలపరచిన దళాలలో 4 గురు మృతి చెందారని, 44 మంది గాయపడ్డారని, ప్రజానీకంలో 20 మంది మరణించినట్టు 145 మంది గాయపడ్డట్టు పైప్రకటనలో వుంది.

చిలీలో బృహత్తర భగోళ పరిశోధనా కేంద్రం నిర్మాణం

శాంటియాగో, నవంబర్ 8 (ఎ. పి)

ప్రపంచంలోకెల్లా పెద్దదైన భగోళ పరిశోధనా కేంద్రాన్ని చిలీలో నిర్మిస్తున్నారు.

యూరపియన్ భగోళ పరిశోధనా సంస్థతో చిలీ ప్రభుత్వం కుదుర్చుకొన్న ఒప్పందాన్ని పురస్కరించుకొని ఈ కేంద్రాన్ని నిర్మిస్తున్నారు.

"భారతభూమి" వార్షికోత్సవం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ, నవంబర్ 8

శ్రీ క్రొవ్విడి సూర్యప్రకాశరావు సంపాదకత్వాన వెలువడుతున్న భారతభూమి పత్రిక చతుర్థ వార్షికోత్సవాలు స్థానిక ఎస్.కె.పి.వి.వి హైస్కూలులో జరిగాయి కృష్ణాజిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ యం అంజిరెడ్డి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంలో మానవ సేవక్ సమాజ్ సభ్యులు సమావేశమై భారతభూమి సంపాదకులు శ్రీ క్రొవ్విడి సూర్యప్రకాశరావుకు అభినందనలు తెలిపారు. పత్రిక వార్షికోత్సవం జయప్రదం కావాలని కోరుతూ శ్రీ కె.యం. మున్షీ, ఉపరాష్ట్రపతి, డాక్టర్ జాకీర్ హుసేన్, రాష్ట్ర ప్రభుత్వ ఆస్థాన కవి మధుశ్రీ కాళీకృష్ణాచార్య, గోరాప్రభృతులు శుభాకాంక్షలు పంపారు.

శ్రీ క్రొవ్విడి సూర్యప్రకాశరావు అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు. సభ అనంతరం సాంస్కృతిక ప్రదర్శనాలు జరిగాయి.

పశ్చు, ఎండుచేపలకు ఆక్ట్రాయి వర్తింపు

హైదరాబాదు, నవంబరు 7 ఎ.ఎన్.ఎస్. అన్నివిధాలైన ఫలాలకి ఎండుచేపలకి కూడా ఆక్ట్రాయివన్నును మునిసిపల్ కార్పొరేషన్ వర్తింపజేసింది.

ఇతరవరకు ఎండుచేపలమీద, ఎండుఫలాలమీద ఆక్ట్రాయివన్ను విధించటం కాని వసూలుచేయటంకాని జరగలేదు.

ఈవిషయంపై రాష్ట్ర అడ్వొకేటు జనరల్ అభిప్రాయాన్ని కోరగా, మునిసిపల్ కార్పొరేషన్ సరిహద్దులలోపలకువచ్చే చేపలు, పళ్లు, పామాయిలు ఆహారపదార్థాలపైన నగర కార్పొరేషన్ చట్టం 1956 కిందపన్ను విధించవచ్చునని అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

గుజరాత్‌లో మద్యనిషేధ విధానం

ప్రజాభిప్రాయాన్ని సానుకూలం చేసుకోడానికి కమిటీ ఏర్పాటు

అహమదాబాద్, నవంబర్ 8

మద్యనిషేధంపై ప్రభుత్వ విధానానికి ప్రజాభిప్రాయాన్ని సానుకూలం చేసుకోవడానికి గుజరాత్ ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటుచేసింది ఈకమిటికి రాష్ట్రమద్యనిషేధ మంత్రి అధ్యక్షుడుగా ఉన్నారు.

పబ్లిక్ సర్వీస్‌కమిషన్ సభ్యుడు శ్రీ పిచ్చిరెడ్డి అస్తమయం

హైదరాబాద్, నవంబర్ 8 (పి.టి.ఐ)

నిన్నరాత్రి గుండెవ్యాధితో ఉస్మానియా జనరల్ హాస్పిటల్‌లో తీర్చలేకపోయిన ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్‌కమిషన్ సభ్యులు శ్రీ పి. పిచ్చిరెడ్డి, (వయస్సు 58) ఇవ్వాళ ఉదయం తెల్లవారు జామున మృతిచెందారు.

అనిభక్త మద్రాసు రాష్ట్రంలోను, ఆంధ్రప్రదేశ్‌లోను, ఉద్యోగనిర్వహణలో శ్రీ పిచ్చిరెడ్డి ఖ్యాతిగాంచారు. ఇటీవల ఆయన ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ బోర్డు కార్యదర్శి పదవినుండి విరమించారు అటుపిమ్మట రాష్ట్రపబ్లిక్ సర్వీస్ కమీషన్ సభ్యుడుగా ఆయన నియుక్తులైనారు.

భార్య ముగ్గురుపుత్రులు, ఒకకుమార్తె వారికి ఉన్నారు రేపటి ఉదయం అంత్యక్రియలు జరుగుతాయి.

కలెక్టరుకు వరికుంటపాడు సమితిలోని పంచాయతీ అధ్యక్షుల మెమోరాండం

నెల్లూరు, నవంబర్ 8

నెల్లూరుజిల్లా వరికుంటపాడు పంచాయతీ సమితిలోని వివిధ గ్రామ పంచాయితీల అధ్యక్షులు సమితి పరిస్థితులను పేర్కొంటూ నెల్లూరు కలెక్టర్‌కు ఒక మెమొరాండాన్ని సమర్పించారు.

ఆంధ్రప్రదేశ్ పంచాయితీల చట్టాన్ని సవరించడానికి తొలిచర్యగా రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం నిర్వహణలో ఉన్న పంచాయితీలను విలీనం చేయడానికి లేక వాటిని విడదీయడానికి వీలుగా ఉత్తర్వులను పంపిందని ఈ ఉత్తర్వుల అమలు జరిపే సమయంలో పంచాయతీ ప్రాంతాల జనాభాను పెంచడానికి, తగ్గించడానికి ఆదాయ వ్యత్యాసాలను సర్దుబాటు చేయడానికై అవసరమైన చర్యలను తీసుకొనే సమయంలో ఈ విషయాలను నిష్పక్షపాతంగా పరిశీలించాలని మెమొరాండం కోరింది.

కొన్ని అంశాలపై నిర్ణయాలు తీసుకొనడానికై గత నెల 10న జరిపిన 6వ స్థాయీసంఘ సమావేశంలో సమావేశ సభ్యులు వ్యవహరించిన తీరును ప్రస్తావించి ఈ కమిటిలోని మొత్తం మెజారిటీ, మైనారిటీ వర్గాలుగా మారి సమితిలోని పంచాయితీల విలీనీకరణకు విముఖత్వాన్ని వ్యక్తంచేసారని ఈ విషయాన్ని పరిశీలి చి తగుచర్యలు తీసుకోవలసిందని సమితిలోని పంచాయితీల అధ్యక్షులు ప్రభుత్వాన్ని కోరారు. ఉదయగిరి తాలూకాలో రెండు పంచాయితీ సమితులను రాజకీయ కారణాల దృష్ట్యా సరిగా యేర్పాటు చేయలేదని ఈ సందర్భంలో స్థానిక ప్రజలు ఇచ్చిన సలహాలను మన్నించకపోవడం వలనే ఈ విధంగా జరిగిందని అభిప్రాయాన్ని వ్యక్తంచేసారు. ఈ ప్రాంతానికి చెందినవారు ఇచ్చిన దురుద్దేశ పూర్వకమైన సలహాలు ఇవ్వడంవల్లనే ఉదయగిరి తాలూకాలో ఈ రెండు పంచాయితీ సమితులు సరియైన పద్ధతులలో ఏర్పాటు కాలేని పరికుంటపాడు సమితిలో పంచాయితీల అధ్యక్షులు మెమొరాండంలో తెలియచేసారు.

పంచాయతీ రాజ్ వ్యవహారాలలో ముఖ్యంగా పంచాయతీలు, పంచాయతీ సమితులు ఏర్పాటుచేసే విషయంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా చూడవలసిందని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ లోఘడ జిల్లాపరిషత్తు 6వ స్థాయీ సంఘం చేసిన అనుచిత నిర్ణయాలను ఈ క్రింది విధంగా ప్రభుత్వ దృష్టికి తెచ్చారు.

ఇటికిపల్లి, గండిపాలెం పంచాయతీల మధ్యదూరం 8 ఫర్లాంగులు ఉండటమే కాక వాటి ఆదాయం కూడా సంతృప్తికరంగా లేదన్న అభిప్రాయాన్ని ప్రభుత్వం వ్యక్తం చేసింది ఈ రెండు పంచాయతీలను విడివిడిగా ఉంచాలని జిల్లాపరిషత్తు సిఫార్సు చేసింది. గ్రుడుపల్లి, పబ్బులేటిపల్లి గ్రామాలకు అవసరమయ్యే ఆదాయం, జనాభా మొదలైనవి లేక పోయినప్పటికి ఈ రెండు గ్రామాల పంచాయతీలనుకూడ విడి విడిగాఉంచాలని జిల్లాపరిషత్తు సిఫార్సుచేసింది. చౌదేపల్లి కృష్ణంపల్లి గ్రామాలమధ్య దూరం ఒకటిన్నరమైళ్ళు ఉండడంతోపాటు ఈ రెండు గ్రామాలమధ్య పిల్లవరుగల అనే పెద్దవాగు ఒకటి ఉన్నది. ఈ రెండు గ్రామాలను విలీనీకరణ మొనర్చి ఒకే పంచాయతీగా వెలకొల్పడానికి పరిషత్తు సిఫార్సుచేసింది.

సెమళ్లదిన్నె, బెడుసుపల్లి గంగవరం పోంపల్లి గ్రామాలనుచేర్చి సెమళ్ళదిన్నె పంచాయతీని ఏర్పాటు చేసారు పెద్ది రెడ్డిపల్లి, పామూరు గ్రామ పంచాయతీలనుండి వేలమధ్య దూరంబి మైళ్ళు ఉన్నా అంతేకాక ఈ రెండు గ్రామాలను ఒక వాగు లేరుచేస్తున్నది. విడిగాఉన్న వీటి పంచాయితీలను కలిపి ఒకే పంచాయతీగా వేర్పాటు చేయాలని జిల్లా పరిషత్తు సిఫార్సుచేసింది.

వేంపాడు పంచాయతీ అవసరమైన జనాభా, ఆదాయంకలిగి ఉండలేదు. ఈ పంచాయతీని విడిగా ఉంచాలని పరిషత్తు సిఫార్సు చేసింది. తిరువురు పంచాయతీని విభజించవలసిన అవసరం లేకున్నప్పటికి దానిని విడదీయాలని సిఫార్సు చేసింది. వరికుంటపాడు పంచాయితిని విడదీయ వలసిన అవసరమున్నప్పటికి దానిని యథాతథంగా ఉంచాలని జిల్లా పరిషత్ స్థాయీ సంఘం సిఫార్సు చేసింది.

పంచాయతీలను నెలకొల్పే విషయంలో జిల్లా పరిషత్తు 6వ స్థాయీ సంఘం చేసిన పై తీర్పులు దృష్ట్యా కమిటీ సభ్యుల పాక్షిక వైఖరి స్పష్టపడుచున్నదని దీనివల్ల గ్రామీణులు పంచాయతీలు అనేక ఇబ్బందులను ఎదుర్కొన వలసిన పరిస్థితి లేర్పడగలదని అభిప్రాన్ని వరికుంటపాడు సమితి పంచాయితీల అధ్యక్షులు వ్యక్తం చేసారు. స్థాయీ సంఘం చేసిన పై నిర్ణయాలు అమలు లేకుండా చూడవలసిందని మెమొరాండంలో ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

మెమొరాండంపై సంతకాలు చేసిన వారి పేర్లుఇవి:— వరికుంటపాడు పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ ధనకొండ నరసింహం. పంచాయతీల అధ్యక్షులు శ్రీయుతులు చిలుకూరు మూలకొండయ్య మండల పురామయ్య పట్నావ చంద్రయ్య, పాలకొలను పెద వీరారెడ్డి, జానకి వెంక

రాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు నేపాల్‌లో పౌరసన్మానం

ఖట్మాండూ, నవంబరు 8 (పి. టి. ఐ)

ఖట్మాండూలోని భారతీయులు భారత దౌత్యాధికారులూ వారి కుటుంబాలు నేడు ఉదయం రాయబారి నివాస గృహం ఆవరణలో రాష్ట్రపతి డాక్టరు రాధాకృష్ణన్‌ను కలుసుకున్నారు.

తరువాత ఆయన బాగ్‌మతినది దక్షిణ తీరంలో ఇండియా సహాయంతో నెలకొల్పబడిన లలిత పట్టణం పారిశ్రామిక క్షేత్రానికి వెళ్ళారు. అక్కడ ఆయనకు పౌరసన్మానం ఏర్పాటు చేశారు.

ఇక్కడ ఏర్పాటు చేయబడిన సన్మాన సంఘంగా ఉంది. ఈ సందర్భంలో డాక్టర్ రాధాకృష్ణన్ మాట్లాడుతూ భావి నిర్మించుకోవడంలో గతంలోని ప్రాభవాన్ని మరువరాదన్నారు. అయితే గతంలోని ప్రాభవం గుర్తుకు తెచ్చుకుని ముదుస్తూ కూర్చుంటే మన వెనుకబడిపోతాం. వెనుక వాటి ఆధారంగా నమ్మకంతో భావిని నిర్మించుకోవాలన్నారు.

ఇండియా, నేపాల్ దేశాలమధ్య చిరకాలం నుండి సంబంధాలు ఉన్నాయనీ ఆ స్నేహ సంబంధాలు శతాబ్దాల తరబడి పెంపొందాలని ఆయన అన్నారు.

బీదవిద్యార్థి ఉచితభోజన వసతిగృహ ప్రారంభోత్సవం

హిందూపురం, నవంబర్ 7

స్థానిక ఆర్యవైశ్యరుటుంబీకులువదాన్యులు, శ్రీరామభక్తులైన శ్రీఆర్ వెంకటసుబ్బయ్య పదిమంది బీద విద్యార్థులకు ఉచిత భోజన వసతిగృహమును తమనివాసమునందే ప్రారంభించారు. కృతిమేపీడి విద్యార్థులసంఖ్య అభివృద్ధి పరచవలెనని వారి సంకల్పం.

విజయదశమి రోజున ఈ వసతిగృహ ప్రారంభోత్సవం పురస్కరించుకొని ఉదయం 6 నుండి 8 గంటలవరకు గీతాపారాయణం, 9 గంటలకు మహామంగళహారతి, సంతర్పణ జరిపించారు.

రాత్రి 6-30 నుండి 9-30 వరకు స్థానిక హరికథ భాగవతార్: శ్రీ నారాయణ దాసులవారు "భద్రాచల రామదాసు" అను హరికథను గానం చేశారు.

ఈ క్రిందివారు ప్రక్క వాయిద్యములు సమకూర్చారు. హార్మోనియం శ్రీ యం. గిరియప్ప; తబలా విద్వాన్ జ్ఞానప్ప. శ్రీ మారడగు ఆర్. నారాయణ మూర్తి తమ స్వీయ రచనతో ప్రశంసాపూర్వక వచనరత్నములను శ్రీవెంకటసుబ్బయ్యగారు సమర్పించుకొన్నారు. హరికథ భాగవతార్ ఆశువుగ వచనరత్నములను చదివారు.

పట్టణ బాపూజీ కళానికేతన్ అధ్యక్షులు: శ్రీ ఆర్యవైశ్యరాయణవర్మ మండీ వర్తకులు శ్రీ పుట్టాకృష్ణయ్య శ్రేష్ఠి ప్రభృతులు పెక్కుమంది భక్తులు ఈ కార్యక్రమములో పాల్గొన్నారు.

శ్రీ వెంకటసుబ్బయ్య ప్రసాదమును సభికులకు పంచిపెట్టారు.

ఆంధ్ర విద్యాభి వర్ధనీ గ్రంథాలయంలో దసరా ఉత్సవాలు

కరీంనగరు, నవంబర్ 7

తేదీ 27-10-63 శనివారం వగలు 3 గంటలకు కరీంనగరం శాలూ కాలనీలో గ్రామంలో ఆంధ్రవిద్యాభివర్ధనీ గ్రంథాలయ పక్షమున విజయదశమి ఉత్సవము జరుపబడెను. శ్రీ రత్నయ్య సాత్వికపూజ జరిపినపిమ్మట శ్రీ వి. సూర్యారావు, అధ్యక్షతన జరిగిన సమావేశములో శ్రీ వి. వెంకటరామారావు జిల్లా సర్వోదయ మండలి అధ్యక్షులు ఉపన్యసిస్తూ హిందువుల పండుగలలో విజయదశమికిగల ప్రాముఖ్యతను గూర్చి వివరించిరి. ఉత్సవములలో పేడుకలలో, పర్వదినములలో, జంతుబలిచేయుట కూడదని యు, దురాచారములను, మూఢ విశ్వాసములను రూపుమాపి మన నాగరికత, సభ్యతగల సమాజమును నెలకొల్పాలనివారు ప్రకటించారు. సాత్వికాహారమును భుజింపవలెననియు మనుష్యుడు మాంసాహారము స్వాభావికాహారమనియు, మూగజీవులను చేపునిపేర బలియొసంగుట బూజులుబట్టిన ఆచారమనియువిద్యావంతులు ఈ ఆచారములను తొలగించి ప్రజలలో ప్రచారము చేయాలన్నారు

ఈసందర్భమున దేశరక్షణకు, దేశాభివృద్ధికిగాను జాతీయసమైక్యత ఎంతో అవసరమని భావిస్తూ సభలో పాల్గొన్న వారందరు ప్రతిజ్ఞా పత్రముపై సంతకములుచేసి దేశరక్షణకై ప్రతిజ్ఞా సూచనముగా కంకణములు ధరించిరి

గ్రంథాలయకార్యదర్శి శ్రీ బి. కొండలరావు కృతజ్ఞతావందనములతో కార్యక్రమము గంటబడెను ఇదేసందర్భమున గ్రంథాలయములో ఒక గ్రంథప్రదర్శనముకూడా ఏర్పాటుచేయబడెను.

శ్రీ టి. హెచ్. కిషన్‌రావు గ్రంథాలయమునకు ఒక రేడియోను విరాళముగా మిమ్మటకును ఒక ఆంధ్రనిఘంటువు పుస్తకమును తెప్పించుటకును వాగ్దానము చేసిరి.

యుగోస్లావియాకు అమెరికా సైనిక, ఆర్థిక సహాయ నిషేధం

వాషింగ్టన్, నవంబర్ 8 (రాయిటర్)

ఇవ్వాళ రాత్రి యుగోస్లావియాకు సైనిక ఆర్థిక సహాయాన్ని నిషేధిస్తూ అమెరికా సెనెట్ ఓటు చేసింది.

విదేశ సహాయ కార్యక్రమాన్ని గురించి చర్చ జరుగుతూండగా అమెరికా సైనిక ఆర్థిక సహాయ నిషేధాన్ని పోటీ ఓటుతో ఆమోదించారు.

విందులు, పార్టీలలో బియ్యం వాడకంపై మహారాష్ట్రలో నిషేధం

బొంబాయి, నవంబరు 8 (పి.టి.ఐ)

వందమందికి పైన హాజరయ్యే ఏపార్టీలో కాని, విందులలోకాని వరిఅన్నము, బియ్యంతో తయారుచేసిన ఇతర పదార్థాలు వడ్డించడాన్ని నిషేధించడానికి మహారాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

రాష్ట్ర రైతుకూలీ కౌల్దార్లు సభ తీర్మానాలు

అడ్‌హాక్ కమిటీ ఏర్పాటు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ, నవంబరు 8

కేంద్రప్రభుత్వ భారత రాజ్యాంగానికి తీసుకురాదలచిన 17 వ సవరణ నిర్దుష్టంగా లేదనీ, అయితే ఈ సవరణ ప్రభుత్వానికిఅపరిమితమైనదని స్వేచ్ఛాధికారాలను సంక్రమింపచేస్తుందని పేర్కొంటూ దీని వల్ల రాగల పరిణామాలను ఇబ్బందులను వివరిస్తూ ఆంధ్రప్రదేశ్ రైతుకూలీ కౌల్దార్ల సభ ఒక తీర్మానం చేసింది.

భూములపై గరిష్ట పరిమితులనునిర్ధరించడం వలభించే మిగులు భూములను సామ్యవాద పద్ధతులలో భూమిలేని పేదలకే పంపకం చేయాలని రాష్ట్ర రైతుకూలీ కౌల్దార్ల సభ ప్రభుత్వానికి సూచించింది వ్యవసాయ వాణిజ్య రంగాలను సహకార దృక్పథంద్వారాప్రోత్సహించడానికై సామ్యవాద పద్ధతులలో మిగులు భూముల పంపిణీ జరపాలన్న ప్రతిపాదన పట్ల సభ సుముఖతనూ వ్యక్తం చేసింది. రాష్ట్ర రైతుకూలీ కౌల్దార్ల సభలో ఏర్పాటైన అడ్‌హాక్ కమిటీకి ఈ దిగువ వారు ఎన్నికైనారు. కన్వీనర్ శ్రీ టి. చౌదరి, సభ్యులు శ్రీ యుతులు యు. ముకుందరెడ్డి, పి. సాంబయ్య, టి. వెంకటరెడ్డి, జె. వెంకయ్య.

అణ్వస్త్ర పరీక్షలను కొనసాగించడానికి ఫ్రాన్స్ నిర్ణయం

పారిస్, నవంబర్ 8 (ఎ. పి)

స్వదేశంలోను విదేశాలలోను కూడా ఎంతగా ఆక్షేపణలువచ్చినా అణ్వస్త్ర పరీక్షలను ఫ్రాన్స్ కొనసాగించి తీరుతుందని రక్షణ మంత్రి పియరీ మెస్మర్ నిన్న ఇక్కడ ప్రకటించారు.

ఫ్రెంచి పార్లమెంటులో ప్రసంగిస్తూ స్వదేశంలోని విమర్శలను విదేశాల ఆక్షేపణలు పెడచెవిన పెట్టబోమని మెస్మర్ అన్నారు.

1964 సంవత్సర బడ్జెట్‌పై చర్చలో ప్రసంగిస్తూ అత్యంత ప్రాధాన్యమైన ఈ అణ్వస్త్రాలు ఫ్రాన్స్ స్వేచ్ఛాస్వాతంత్ర్యాలకు పరిరక్షణకు వినియోగపడునని భావిస్తున్నందుకే పరీక్షించాలనిదృఢంగా సంకల్పించినట్టు మెస్మర్ అన్నారు

అణ్వస్త్రాయుధాగారాన్ని నెలకొల్పడంలో తొలి భాగంగా అణుబాంబులను సహా వాటిని ప్రయోగించడానికి ఉపకరించే కాంబర్లను తయారు చేస్తారు రెండవ దశలో అణుశక్తితో నడచే జలాంతర్గాములను తయారు చేయాలని సంకల్పించినట్టు మెస్మర్ ప్రకటించారు

వచ్చే సంవత్సరకాలానికి 20 అణుబాంబుల ఉత్పత్తి

హిరోషిమా నుధ్వంసం చేసిన అణుబాంబుకన్నా మూడు రెట్లు అధికమైన శక్తికల 20 అణ్వాయుధాలను 1964 సంవత్సరానికి ఫ్రాన్స్ సమకూర్చుకోగలదని అధికార పక్ష సభ్యుడు జోయల్ థేయల్ ప్రకటించారు.

ఒక్కొక్క అణుబాంబును ఒక్కొక్క సూపర్ సానిక బాంబర్‌కు అమరుస్తారు

అమెరికా అధ్యక్షపదవికి పోటీ చేయాలని రాక్‌ఫెల్లర్ నిర్ణయం

న్యూయార్క్, నవంబర్ 8 (ఎ పి)

అమెరికా అధ్యక్షపదవికి రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా పోటీచేయాలని నిర్ణయించుకొన్నట్టు న్యూయార్క్ గవర్నర్ నెల్సన్ రాక్‌ఫెల్లర్ నిన్న ప్రకటించారు.

నందికొట్కూరులో ఎన్. జి. వో.ల కోర్కెల దినం

నందికొట్కూరు, నవంబర్ 8

ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ పిలుపుమేరకు నందికొట్కూరుతాలూకా యూనిట్లు అధ్యక్షుల ఈనెల 8వ తేదీ సాయంత్రం 5 30 గంటలకు నందికొట్కూరులో వినాయకుని సమితి ఆవరణలో సమితి అధ్యక్షులు శ్రీ ఇప్పల తిమ్మారెడ్డిగారి అధ్యక్షతక్రింద బహిరంగ సమావేశము జరిగింది. హైస్కూలు టీచరు ఆంజనేయరాజుగారు ప్రార్థనతో సమావేశం ప్రారంభమైంది

నందికొట్కూరు తాలూకా యూనిటు కార్యదర్శి శ్రీ రాఘవేంద్రమూర్తిగారు మొదట "జాతీయ సమైక్యతా ప్రతిజ్ఞా పత్రాన్ని చదివి వినిపించగా అందరు ఉద్యోగులు ఏకగ్రీవముగా ఆమోదించి ప్రభుత్వం యెడతమ భక్తిని చెల్లించారు.

నందికొట్కూరు శాసనసభ్యులు శ్రీ పి వెంకటకృష్ణారెడ్డిగారు సమావేశమును ప్రారంభించారు

పరిషత్తు గాంధీ మెమోరియల్ మల్టిపర్పస్ హైస్కూలు హెడ్మాస్టరు శ్రీ యం. ఎల్. ఎన్. శర్మ మాట్లాడుచూ అన్నిరకాల ఉద్యోగులు కలియట ఈ గ్రామానికే కొత్త అనియు, ముందు దేశభక్తి ప్రతిన తీసికొనియే మా కోర్కెలను తెల్పుకుంటున్నామనిరి.

తెలంగాణాఉద్యోగులు ఎన్.జి.ఓలలో చేరినారు. ఆంధ్రలో ప్రయివేటు, స్థానిక సంస్థలలోని వారగుటచే ఇప్పుడిప్పుడే చేరుతున్నారు. కనుక ఒక్క ఎన్.జి.ఓ. అన్న పేరును "పబ్లికు సర్వెంట్స్ అసోసియేషన్"అని విస్తృతవర్తుట మంచిదని తెల్పిరి.

గరల్స్ మిడిల్ స్కూల్ హెడ్ మిస్ట్రెస్ కుమారి విమలమ్మగారు మాట్లాడుచూ, తినుటకు రొట్టెను పదిమంది పిల్లలు అమ్మను అడుగుతారు. అట్లే ఉద్యోగులు అడిగేది జీతాలని జీతాలు పెంచమనేనని అన్నారు. ఎన్.జి.ఓల కోర్కెలను తీర్చాలని ఆమె అన్నారు.

డాక్టరు శేషగిరిరావు మాట్లాడుచూ ఎన్ జి.ఓలు ప్రభుత్వ యంత్రాంగానికి వెన్నెముకవంటివారు. అధిక ధరలకు పిరి కోర్కెలు న్యాయంగా ఉన్నవి అవి తీర్చాలని తెల్పిరి.

శ్రీ మల్లి భాస్కరయ్య (అడ్వొకేటు) మాట్లాడుచూ, కోర్కెలను ప్రభుత్వ పెద్దలు, సంఘ పెద్దలు సమిష్టి చర్చల ద్వారాతీర్చుకొనువట్లు ఏర్పాటుచేయుటమ చిదనియూ, ఉద్యోగులకు ఎల్.ఐ.సి ద్వారా ఇండ్ల స్కీము వర్తింపజేయుట మంచిదని తెల్పిరి.

సబ్ రిజిస్ట్రారు శ్రీ ఎం.ఎ. రషీద్, ఖాన్‌గారు మాట్లాడుచూ ఈ కోర్కెలు, దిశ రాష్ట్రంలో, జిల్లాపరిషత్తులలో అన్ని జిల్లాకుల కేంద్రములలోను ఈరోజే జరుగుచున్నవి. ఇది 1వ తేదీన జరుగవలసి యుండెను. అప్పుడు హైస్కూలు టీచర్లు స్కూళ్ళు తెరువబడి, వ్యవధిలేదాలని కోరినందున ఈరోజు 8-11-63 జరుపుకొనుచున్నామనిరి.

ఈ కోర్కెలు కోరుట మదరాసు కాంపోజిట్ స్టేట్ ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశం పంతులుగారిని కోరగా వారు కొద్ది సవరణ నిసిరి. తర్వాత 1956లో నెల్లూరు సమావేశం ద్వారా 50 60వేల పుస్తకాల ద్వారా మా అవసరాలు కోరబడగా, ముగ్గురిలో ఒక కమిటిని ప్రభుత్వం వేసింది కాని వారు కారణాలు సరిగా అవగాహన చేసుకొని నిర్ణయించలేదు.

ఆ తర్వాత ఒకరోజు పని మానుకొని మా కోర్కెలు తెల్పాము. దానితో కొందరిపై చర్యలుతీసుకొనుట, ఉపసంహరించుట అందరికి తెలుసు.

ఇప్పుడు మా కోర్కెలు సాలుగే అని వాటిని ఈ క్రిందివిధంగా వివరించిరి:-

డి. ఏ. 10రూపాయలు పెంచుట. బియ్యం దిగుమతి చేసుకునే మదరాసు రాష్ట్రంలో 10అణాలకు భోజనం దొరుకుతే, బియ్యం ఎగుమతిచేసే ఏలూరులో 12అణాలకు భోజనం వుంది. మన రాష్ట్రం అంతటా అంతే. కనుక డి.ఏ ఒక పదిరూపాయలు పెంచమన్నాము.

(2.) జీతాల తేడాలు. (3) ఇంటి అద్దె అలవెన్సు, (4) సెలవు బోనస్

ఈ కోర్కెలు న్యాయమైనవి. కనీస అవసరాలని వివరించి చెప్పిరి.

జీవితంపై గ్రంథముల ప్రభావం

అక్కినేని నాగేశ్వరరావు కాలేజిలో గోష్ఠి

గుడివాడ, నవంబర్ 8

అక్కినేని నాగేశ్వరరావు కాలేజి "సంస్కృత భాషాపరిషత్తు" "జీవితంపై గ్రంథముల ప్రభావం" అనే విషయాన్నిగురించి క్రిందటివారం 29 30 తేదీలలో గోష్ఠి జరిపింది. కాలేజి గ్రంథాలయాధికారి శ్రీ జె. రాఘవేంద్రరావు గోష్ఠిని ప్రారంభించారు.

పరిషత్ ఉపాధ్యక్షులు శ్రీ ఎస్. వేణుగోపాలరావు, రెండు దినాలలోను ప్రారంభవాక్యాలు చెప్పారు

మొదటిదినం శ్రీ రాఘవేంద్రరావు గ్రంథపఠనావశ్యకతను గురించి ప్రసంగించారు

రెండవదినం ఆయన ఉపన్యసిస్తూ కనీసం మహాకావ్యాలైనా చదవాలనీ, మానవ జీవితంపైన, ప్రవర్తనపైన వీటి ప్రభావం అపారంగా వుంటుందని చెప్పారు మన రాజకీయవేత్తలు, ప్రతిపక్షోద్యోగులు మహాకావ్యాలు చదివితే ప్రజాజీవితం విశుద్ధతను కలిగి ఆకర్షణీయమౌతుందన్నారు

రెండుదినాల కార్యక్రమం వందన సమర్పణతో ముగిసింది.

సమితి తీర్మానాలను సాలాజార్ ప్రభుత్వం లెక్కచేయబోదట

వాషింగ్‌టన్, నవంబర్ 8

ఐక్యరాజ్య సమితి తీర్మానాలను పోర్చుగల్ లెక్క చేయలేదని పోర్చుగీస్ విదేశాంగమంత్రి డాక్టర్ ఫ్రాంకో నోగ్వీరా నిన్న ఇక్కడ నేషనల్ ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతూ అన్నారు.

ప్రస్తుత ప్రపంచంలో ప్రాముఖ్యం కలిగిన రాజ్యాలకు, వాటి అభిప్రాయాలకు, సమితిలో ప్రాధాన్యం లేదనీ, అందుచేత సమితి వాటిని ప్రాతినిధ్యం వహించే సంస్థ కాదనీ ఆయన విమర్శించారు. సమితి వ్యవహారణ దోషభూయిష్ఠంగా ఉన్నదనికూడా ఆయన విమర్శించారు. ప్రపంచ శాంతికి ప్రమాదం తెచ్చిపెట్టగల కొల్లెక్టివ్ సమస్యను చర్చించకుండా ఉన్న సమితి చేతిపై పోర్చుగల్‌ను ఆడిపోయడం విడ్డూరంగా కనుపిస్తున్నదని నోగ్వీరా అన్నారు.

దక్షిణాఫ్రికాపై వచ్చే మంగళవారం భద్రతామండలి చర్చ

ఐక్యరాజ్యసమితి నవంబర్ 8 (ఎ.పి.)

దక్షిణాఫ్రికా జాతివిచక్షణావిధానాలపై చర్చించే నిమిత్తం వచ్చే మంగళవారంనాడు సమావేశం కావలసిందిగా సమితి భద్రతామండలి సభ్యదేశాలు అంగీకరించాయి.

అమెరికాపై సమితిలో సిరియా, యెమెన్‌ల నిశిత విమర్శ

ఐక్యరాజ్యసమితి, నవంబర్ 8 (ఎ.పి.)

ఇజ్రాయెల్ ప్రభుత్వాన్ని సమర్థిస్తున్నందుకు అమెరికాను సిరియా, ఎమెన్ నిన్న సమితి రాజకీయ సంఘంలో నిశితంగా విమర్శించాయి.

ఇజ్రాయెల్ ప్రభుత్వ విధానాలలో వాలీశం, వలసవాదం, జాతివివక్షతలలో అవలక్షణాలన్నీ గూడుకట్టుకొన్నాయని వారు విమర్శించారు.

ఇజ్రాయెల్ సిరియా సంపదనాపూరితదని సిరియా ప్రతినిధి విమర్శించారు.

సైనిక బడ్జెట్‌కు ఫ్రాన్స్ జాతీయ అసెంబ్లీ ఆమోదం

పారిస్, నవంబర్ 8

యుద్ధతంత్రప్రాధాన్యంగల అణ్వస్త్ర సంపద అభివృద్ధికి అధికమైన అవకాశం కల్పించే సైనిక బడ్జెట్‌ను ఫ్రాన్స్ జాతీయ అసెంబ్లీ నేడు ఆమోదించింది.

గోధుమ కొనుగోలు విషయంలో అమెరికాతో ఒప్పందం కుదిరే అవకాశం

సోవియెట్ ప్రధాని కృశ్చేవ్ ఆశాభావం

మాస్కో, నవంబర్ 8

అమెరికా గోధుమ కొనుగోలు విషయంలో ఒక ఒప్పందం కుదిరే అవకాశం ఉన్నదని తాను భావిస్తున్నానని సోవియెట్ ప్రధాని కృశ్చేవ్ నిన్న అన్నారు.

ఈ విషయంలో ఉభయదేశాల మధ్య సంప్రతింపులు అనుకూల ధోరణిలో సాగుతూ ఉన్నవని ఆయన వివరించారు.

అమెరికా గోధుమ వర్తకులు నిహేతుకమైన వైఖరితో సంప్రతింపులు సాగిస్తున్నట్టు తనకు అందిన వార్తలవల్ల తెలుస్తున్నదని, అందుచేత ఒక ఒప్పందం కుదిరే అవకాశం ఉన్నదని తాను భావిస్తున్నానని ఆయన అన్నారు.

అల్జీరియా, అల్బేనియా సాంస్కృతిక బృందం

పారిస్, నవంబర్ 8 (యు. ఎస్. ఐ.)

విద్యా క్రీడలు, సమాచార ప్రసార రంగాలలో పరస్పర సహకారానికి వీలు కల్పించే సాంస్కృతిక ఒప్పందంపై అల్జీరియా, అల్బేనియా దేశాలు సంతకాలు చేసాయి. ఉభయదేశాల మైత్రి ఈ ఒప్పందం దృఢతరం చేయగలదని సంయుక్త ప్రకటన పేర్కొంటున్నది.

పోలీసు పతకాలు బహూకరణ

న్యూఢిల్లీ, నవంబర్ 8 (పి.టి.ఐ)

అమితమైన ధైర్యసాహసాలు చూపించినందుకు 14 మంది పోలీసులకు "ప్రధానమంత్రి ప్రాణరక్షణ పతకాలతో ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నేడు అలంకరించారు.

10వ అఖిల భారత పోలీస్ డ్యూటీ మీటులో ప్రధానమంత్రి వారికి యీపతకాలను బహూకరించారు.

కానిస్టేబుల్ రామ్‌భరోసె సెమిస్సార్ (పశ్చిమబెంగాల్) సబిన్‌స్పెక్టర్ బి. లక్ష్మణ్ నాయక్ (ఆంధ్రప్రదేశ్) సబిన్‌స్పెక్టర్ ఇ.వి. కృష్ణప్ప(మైసూర్) కానిస్టేబుల్ ఇ. మన్నుభలవిళ్లి, మొదలైన పదారు పతకాలు పొందిన వారిలో వున్నారు.

లూటన్ ఎన్నికలో కన్సర్వేటివ్ అభ్యర్థి ఓటమి

లేబర్ పార్టీకి నాలుగువేల ఓట్ల మెజారిటీ

లూటన్ నవంబర్ 8 (రాయిటర్)

లూటన్ పార్లమెంటరీ నియోజకవర్గ ఉప ఎన్నికలో ప్రతిపక్షమైన లేబర్ పార్టీ అభ్యర్థి అధిక మెజారిటీతో గెలుపొందాడన్న వార్త ప్రధాని సర్ అలెక్ డగ్లస్ హ్యూమ్ పార్టీకి తీవ్ర ఆఘాతమనే పేర్కొన వలసి ఉంటుంది.

లేబర్ పార్టీ అభ్యర్థికి విల్ హోయీ 21,108 వోట్లు రాగా, కన్సర్వేటివ్ పార్టీ అభ్యర్థికి 17869 వోట్లు మాత్రమే లభించాయి. లేబర్ పార్టీకి సుమారు నాలుగు వేల వోట్ల మెజారిటీ లభించింది.

ఇదే నియోజకవర్గంలో 1959 జనరల్ ఎన్నికలలో కన్సర్వేటి పార్టీ 5వేల వోట్ల మెజారిటీతో గెలుపొందింది.

హెయిల్ సెలాసీ విదేశ పర్యటన సమాప్తి

అడ్డిస్ అబాబా, నవంబర్ (యు ఎస్ ఐ)

అమెరికా ఆఫ్రికా యూరప్ దేశాలలో ఎదు వారాలపాటు పర్యటన జరిపి ఇథియోపియా చక్రవర్తి హెయిల్ సెలాసీ నిన్న ఇక్కడికి తిరిగి వచ్చారు.

డాక్టర్ సి. వి. రామన్ 75 వ జన్మదినం

బెంగుళూరు నవంబర్ 7 (యు.ఎస్ ఐ.)

సుప్రసిద్ధ భారతీయ శాస్త్రవేత్త డాక్టర్ సి.వి. రామన్ నేడు 75 వ జన్మదినం జరుపుకున్నారు.

అమెరికామద్దతుతో తిరుగుబాటుప్రతిఘటనకు ఆభరక్షణాలలో జెమ్ విఫలయత్నం

రాయబారి హెన్రీకేబిట్ లాడ్జ్‌తో టెలిఫోన్‌లో సంభాషించిన ఉదంతం

సైగాన్, నవంబర్ 8 (ఎ. యఫ్. పి)

ఈనెల 1 వ తేదీ నాడు దక్షిణ వియత్నామ్‌లో సైనిక తిరుగుబాటు ప్రారంభమైన సమయంలో దిన్ జెమ్ అమెరికా రాయబారి హెన్రీకేబిట్ లాడ్జ్‌తో టెలిఫోన్‌లో సంభాషించిన ఉదంతాన్ని విశ్వసనీయమైన వర్గాలవారు వెల్లడించారు.

తిరుగుబాటు ప్రారంభమైనది. కాని, అధ్యక్షుని అధికార నివాస గృహంపై ముట్టడి మొదలు కాలేదు. సాయంత్రం నాలుగున్నర గంటలప్పుడు దిన్ జెమ్ అమెరికా రాయబారిని టెలిఫోన్‌లో పిలిచి తిరుగుబాటుపట్ల మీ వైఖరి ఏమిటి? అని ప్రశ్నించారు.

అమెరికా ప్రభుత్వంనుండి తనకు నిర్దుష్టమైన ఆదేశాలేమీ లేవనీ, అధ్యక్షుడు జెమ్ భద్రత గురించే తాను ఆందోళన చెందుతున్నాననీ, తనవల్ల అయ్యే సహాయం ఉంటే తెలియజేయ వలసిందని శ్రీ లాడ్జ్ సమాధానం చెప్పారు.

మరో అరగంటలోగానే తిరుగుబాటు నాయకుల దగ్గర నుండి ఫోన్ పిలుపు జెమ్‌కు వచ్చింది. తమకు లొంగిపోయి దేశాన్ని వదలి వెళ్ళిపోవలసిందిగా తిరుగుబాటు సేవానులు అందరూ ఒకరి తర్వాత ఒకరు జెమ్‌కు వచ్చచెప్పాలని ఫోన్ ద్వారా యత్నించారు.

ఆ సూచనకు జెమ్ దాదాపు అంగీకరించారనీ, అయితే సోదరుడు దిన్ నహుదూర్యోధలవల్ల వలాయనం కావాలని నిర్ణయించుకొన్నారు.

ఆ రోజు సాయంత్రం 7-8 గంటల మధ్యకాలంలో భవనంలోనుండి రహస్య భూగర్భ మార్గం ద్వారా బోలన్‌లోని రహస్య స్థావరానికి వలాయనమైనారు కాని, దిన్ జెమ్ సోదరులకు దుర్మరణం తప్పలేదు.

దక్షిణాఫ్రికాకు చమురు సరఫరాపై ఆంక్షలకు అమెరికా వ్యతిరేకత

ఐక్యరాజ్య సమితి, న్యూయార్క్, నవంబర్ 8

దక్షిణాఫ్రికాకు చమురు సరఫరాపై ఆంక్షలు విధించడానికి అమెరికా తన వ్యతిరేకతను తెలిపింది. దక్షిణాఫ్రికాకు చమురు సరఫరాపై ఆంక్షలు విధించాలని కోరుతూ ఆఫ్రోఏషియన్ రాజ్యాలు సమర్పించిన విజ్ఞప్తిని అంగీకరించలేనని అమెరికా తెలిపింది.

గ్రీస్‌లో నూతన మంత్రివర్గం

ఏథెన్స్, నవంబర్ 8 (యు.ఎస్.ఐ)

జార్జిపాపాండ్రెయో నాయకత్వాన గ్రీస్‌లో నూతన మంత్రివర్గం ఏర్పడినది.

ప్రపంచంలో మొదటి అణుశక్తి యంత్రం మూసివేత

ఓక్‌రిడ్జ్ (టెనెసీ), నవంబరు 7

ప్రపంచంలో మొట్టమొదటిఅణుశక్తి ఉత్పాదకయంత్రం మూసివేయబడింది. అణుశక్తి సంకేతశాస్త్రాభివృద్ధికి కారణమైన ఈ యంత్రం టెనెసీ రాష్ట్రంలో ఓక్‌రిడ్జ్‌వద్ద ఉన్నది.

పరమాణుయుగ కర్తలలో కొందరగు, అమెరికా అణుశక్తికమిషన్ అధ్యక్షులుడాక్టర్ గ్లెన్ సీబార్గ్, మరి 40మంది శాస్త్రవేత్తలు ఈనెల 4 న ఈ ఆధునిక పురాతన యంత్రాన్ని మూసివేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ గ్రాఫైట్ రియాక్టర్‌ను నిర్మించి 20 ఏళ్లు నిండింది. మధ్యమధ్య స్వల్ప మరమ్మతులకోసం ఎప్పుడో కరాచిత్తుగా తప్ప ఈ 20 ఏళ్లూ ఈ యంత్రం పనిచేస్తూనే ఉన్నది.

దీని నిర్మాణం 1948 ఫిబ్రవరి 2వ ప్రారంభమైంది. అంతకు రెండు నెలల ముందే డాక్టర్ ఎన్రికో ఫెర్మి, షికాగో విశ్వవిద్యాలయంలో ప్రపంచంలో తొలిసారిగా అణుశక్తి సాధ్యాన్ని పని చేయించి పరమాణువుల నుంచి శక్తిని తయారు చేయటం సాధ్యమని రుజువు చేశారు.

ఓక్‌రిడ్జ్ గ్రాఫైట్ రియాక్టర్ అణుశక్తి ఉత్పాదక యంత్రం)1948 నవంబర్ 4 న పనిచేయటం ప్రారంభించి తొలిసారిగా ప్లుటోనియం-239 పదార్థాన్ని తయారు చేసింది. తర్వాతా అటంబాంబు (అణ్వాయుధం) నిర్మాణంజరి పోయినవి.

సాధ్యమైంది.

యుద్ధానంతరం ఈ ఓక్‌రిడ్జ్ యంత్రం ప్రధానంగా ఐసోటోపులు తయారు చేయ ప్రారంభించింది. ఇవి పరిశోధనలకు, పరిశ్రమలకు, వ్యవసాయానికి ఇటు అమెరికాలోనూ, అటు ఇతర స్వతంత్ర దేశాలలోనూ ఉపయోగపడుతూవచ్చినవి

1950 అనంతరం మరికొన్ని రియాక్టర్లు నిర్మాణం అయ్యే వరకు ఇదొక్కటే ప్రధాన కేంద్రంగా ఉండేది.

ఈ యంత్రం మూసివేత సందర్భంలో (సోమవారంనాడు) జరిగిన ఉపన్యాసాలలో ఎక్కువ భాగం సాంకేతిక విషయాలను గురించినవి. ఈ శాస్త్రవేత్తలు తమ చర్చలలో ఈ రియాక్టర్ "మితిమీరి రూపొందించబడింది" అని అంగీకరించారు. అంటే దీనికి కట్టిన గచ్చుగోడలు కావలసిన దానికంటే మందంగా ఉన్నవని వీరు తేల్చారు. రియాక్టర్‌ని "స్లంటన్ వైల్" అని కూడా అంటారు.

ఈ రియాక్టర్ అనుభవంతో పోలిస్తే నూతన విజ్ఞానం వల్లనే ఈ యంత్రం పనికిరానిదిగా నిర్ణయించబడింది. డాక్టర్ ఆర్ ఎల్. డ్వాన్ (ఈ లేబరేటరీ మొదటి పరిశోధన డైరెక్టరు) యంత్రాన్ని మూసివేశారు. ఆయనొక మీట నొక్కగానే గేల్వనోమీటర్ ఆగిపోయింది. 20 ఏళ్లుగా ఈ యంత్రం పని చేస్తున్నట్టు సూచిస్తూ ఉండిన చిన్న ఎర్రని దీపాలు మసకపడి

ఆకాశవాణి

ఆదివారం 10-11-63

హైదరాబాద్-ఎ

406.4 మీ (740 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ 6-40 ఆంగ్లములో వార్తలు 6-45భక్తిరంజని (విజయవాడ నుండి రిలే) 6-55 మా కథలు-వలి 7-00తెలుగులో వార్తలు7-15సంగీతశిక్షణ (విజయవాడ నుండిరిలే) 7-30 అమరవాణి సంస్కృత కార్యక్రమము 7-45 మల్లి కార్టూన మమ్సూర్: ఖయాల్ 8-00 ఆంగ్లంలో వార్తలు 8-15 దేశభక్తి గీతాలు 8-30 హైదరాబాద్ బి వలె 9-00 వాతావరణ సూచన, 9-30 హైదరాబాద్ బి వలె 11-00 ప్రసార సమాప్తి.

మ: 12-30 చిత్రజగత్ 1-00 రంగవల్లి స్త్రీల కార్యక్రమం 1-40హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, 2-10 ఉర్దూలో వార్తలు 2-20 బాలవిహారం పిల్లల కార్యక్రమము 3-00 ప్రసార సమాప్తి.

3-30 రేడియో సంగీత సమ్మేళన (మద్రాసు నుండి రిలే) 5-00 ప్రసార విశేషాలు

సా: 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 వస్తు సాంగం 6-20 నగరవాణి 7-00 తెలుగులో వార్తలు 7-15 మెహఫిల్-ఇ-షేర్: స్వీయకవిత (ఉర్దూ) 7-30 హైదరాబాద్ బి వలె 8-30 ఢిల్లీ నుండి రిలే 8.45 మౌలానా అబుల్‌కలామ్ ఆజాద్ ప్రసంగం (ఉర్దూ) 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 హైదరాబాద్ బి వలె 10-30 ఆంగ్లములో వార్తలు 10.35 హైదరాబాద్ బి వలె 11-00 వాతావరణసూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

హైదరాబాద్- బి

కడప

252.1 మీ (1190 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

89 42 మీ (3855 కిలోసై)

ఉ 6-30 హైదరాబాద్ ఎ వలె7-45 ప్రసార సమాప్తి

60.02 మీ 4990 కిలోసై

వాణిజ్య భూమి

కలకత్తా స్టాక్ ఎక్స్ఛేంజిలో ధరల పెరుగుదల

కలకత్తా, నవంబరు 8 (పి టి ఐ) వాయిదా మార్కెట్‌లో విపరీతమైన కొనుగోలు సాగడంతో కొన్ని కంపెనీల షేరుల ధరలు పెరిగి మొత్తం మీద చాలా అభివృద్ధి కనబడింది. టీ లో ముఖ్యంగా గెస్టికేస్, ఇండియన్ కేబుల్, డన్‌లప్ రబ్బర్, విల్లాజ్యూట్, ఓరియంట్ పేపర్ వాటాలలో ఈ పెరుగుదల కనబడింది

నేటి ముగింపు ధరలు,- ఇండియన్ ఐరన్ 25-36, ఇండియన్ స్టీల్ మెటీరియల్ 28-60, గెస్టికేస్ 42 87 ఇండియన్ కేబుల్ 3-68బుర్రాకూర్ 17-37,విల్లా జ్యూట్ 34-37, హేస్టింగ్ 18-81, ఓరియంట్ పేపర్ 40-50, శ్రీగోపాల్ 26-19.

ఇతరములు

అస్సామ్‌నిల్లిమానిట 7-75, బిప్రా స్టోక్ లైమ్ 22-50, సోనీ వ్యాలీ4-81, ఆల్‌కలి 35-44, బెంగాల్ 100-00, కలకత్తాటామ్సు 10-25, ఎలెక్ట్రిక్ కన్‌స్ట్రక్షన్ 14-12,బ్రిటిష్ పెయింట్స్ 23-50, డయర్ మీకిన్ బ్రూయరీస్ 32-50, జెనరల్ బైర్స్ 9-87, గుడ్ ఇయర్ 33-75, హింద్ అల్యూమినియమ్ 14-50, హింద్ బిల్డింగ్ అండ్ గ్లాస్ 17-50, ఇంపీరియల్ టోబాకో 10-12; ఇస్సాక్ హోల్డింగ్స్ 16-31, జె. కె. సింథటిక్ 12-09, జయశ్రీ ఇండియన్ 18-75; మార్టిన్ బర్న్ 29-00, పేషవల్ రబ్బర్ 12-62, పేషవల్ టోబాకో 12-62, ఫిలిప్స్‌కార్బన్ 16-87, ఫిలిప్స్ ఇండియా 80-25, వ్యాలీస్ 133-00; సిర్ సిల్క్ 10-44, టాల్ ఫర్డ్ 4-06, యూనియన్ కార్బైడ్ 42-50, యూనివర్సల్ కేబుల్ 12-25, యూనివర్సల్ ఎలెక్ట్రిక్ 10-12; బ్లార్ పూర్ 18-87, బెంగాల్ పేపర్ 28-78, పేషాయి 8-06, ఇండియా పేపర్‌పల్ప్ 18-87;నిర్పూర్ 15-19 స్టార్చ్ ప్రొడక్ట్స్ 10-75, టిటాగర్ పేపర్ 18-44, అండమాన్ టింబర్ 7-06,

టీ

బ్రూ మాటియా 28-60, బిష్‌నాథ్ 19-37, డెహాడూన్ 84-00, రాజ భట్ 12-00

ప్రిఫరెన్స్

కాల్మియా (భారత్) 8-16, త్రైత్ చేట్ 110-00, తజ్‌పూర్ 7 81.

గమనిక,- ఈ నెల 15వ తేదీన (దీపావళినాడు) సాయంత్రం గం 5-30 నిల నుండి 7 గంటలవరకు మార్కెట్‌లో వ్యాపారం సాగుతుంది

మద్రాస్ స్టాక్ ఎక్స్ఛేంజి

నేడు మద్రాసు స్టాక్ ఎక్స్ఛేంజిలో వ్యాపారం చక్కువగా షేర్ స్టైల్స్‌కు మాత్రమే పరిమితమైంది. సుగర్స్, ప్లాన్ టెంగ్స్‌లో వ్యాపారం లేదు.

వాయిదా పట్టీలో ముగింపు ధరలు

దక్కన్ సుగర్స్ 12-60, బూబాంబే 2-70, కొచ్చిన్ మలబార్స్ 6-20, కన్నాలిడేటెడ్ కాఫీ 22-25. పౌల్ట్రీ లాండ్ వ్యాలీ 4-65 పెరియకరమలై 3-46 లక్ష్మి 135-50, మధుర 34 10, సౌత్ ఇండియా విస్కోజ్ 149-00, తిరువాన్కూర్ రేయాన్స్ 27-50, అల్యూమినియమ్ ఇండస్ట్రీస్ 19 90;ఆశోక్ లీల్యాండ్స్ 7-47; దాల్మియాసిమెంట్స్ 13-10, ఇండియాసిమెంట్స్ 5-78, మెట్టూరుకెమికల్స్ 13 30

గవర్నమెంట్ సెక్యూరిటీలు

3 శాతం పేపరు 71 00, 3 శాతం (1966 ఆపైన) 68 50, 4 శాతం (1969) 99 56, 4 శాతం మద్రాసు గవర్నమెంట్ రుణాలు (1964)99-97 4 శాతం (1967) 98-75, 4 1/2 శాతం (1974) 98-85

బ్యాంకులు

ఇండియన్ బ్యాంకు 157-50, ఇండియన్ టవర్స్ బ్యాంకు 148-00, బాండ్స్ బ్యాంక్ 37 00, సుజాని పేషవల్ బ్యాంకు 19-37

సుగర్స్

ఆంధ్ర 17-36, కాపెక్ 112-00, ఇ.ఐ.డి. 37 75; కొలాక్ 7-00

ప్లాన్‌టింగ్స్

రబ్బరు,- పైలాస్ 6-28, పుల్లస్ గోడ్ 2-48, రాజగిరి 18-60 తిరువాడీస్ 2-02, పైకుండం 33-75

రబ్బరు, టీ,- మిడ్‌ల్యాండ్ 11-30,

టీ,- దేవమాలా 24 60, హైలేండ్ బురియా 12 40, హైల్యాండ్ 15-62, లక్కువ్యాలీ 12-00, నెల్లియంపట్టి 3-68, పాన్ సుఖ్ 23 80, పార్క్‌సైడ్ 27-50, తలయార్ 1-97, వైఫోర్డ్ 8-12.

టీ, కాఫీ,- కాలమార్ 14-30, సెంట్రాపీక్ 4-50. మైసూర్ ప్లాంటేషన్స్ 1-95, నీలమలై 5-28. నీలగిరి 8-35 వాటర్ ఫాల్స్ 2-53.

కాఫీ:- కాఫీ ల్యాండ్ 14-60, కొకుడి 4-56. లింగాపూర్ 4 61 ఒమ్సూర్ 3-40, వర్తిహల్లి 2 65.

టెక్‌స్టైల్స్

బెంగుళూరు వుల్స్ 238-50 బకింగ్‌హామ్ 268 00. కాంబోడియా 10-12. కోయంబత్తూరు కాటన్ 169.00, కోయంబత్తూరు పయోనీర్ 268-50, కోయంబత్తూరు స్పిన్నింగ్ 87-00 కోకారి 9-38, మెట్టూరు 298-00, వలని ఆండ్యర్ 202-75, పంకజ 91-00, ప్రీమియర్ 281-00, రాధాకృష్ణ 30-00, రాజలక్ష్మి 96-50, రంగవిలాస్ 48-00 శారద 96 00, తిరుచునాపల్లి 12-80, వసంత 276-00, విరుధునగర్ 50-90.

సిమెంట్స్

మద్రాస్ 85-00, ఒరిస్సా 15-56

ఇంజనీరింగ్

ఇండియన్‌స్టీల్ రోలింగ్ 10-40, సౌత్ ఇండియాస్టీల్ 9-37 తిరుచినాపల్లిస్టీల్ రోలింగ్ 10-00.

కెమికల్స్, ఫెర్టిలైజర్స్

ఫ్యాక్ట్స్ 6 42, మైసూర్ కెమికల్ ఫెర్టిలైజర్స్ 7-95, మైసూరుకెమికల్ మాన్యుఫ్యాక్చరింగ్స్ 16-70,మైసూరు ఎలెక్ట్రిక్ 5-00, ప్రీమియర్ ఫెర్టిలైజర్స్ 6-20, తిరువాన్కూరుకెమికల్ మాన్యుఫ్యాక్చరింగ్ 17-62.

ఇతరములు

జెనరల్ పేపర్ 9-87, మద్రాసు రబ్బర్ 15-12, ఫ్యారీసిక్ స్పెక్టివరి 3 42, వ్యాలీస్ 184-00, కాసె (మద్రాస్) 8-90.

హైదరాబాదు స్టాక్ ఎక్స్ఛేంజి

నేడు హైదరాబాదుస్టాక్ ఎక్స్ఛేంజిలో వ్యాపారం ఒక్క అల్విన్ మెటల్ వాటాలకే పరిమితమైంది. విటిలో 10 నయాపైసలు మేరకుధరలు పెరిగాయి. మిగిలిన వాటాల ధరలు స్థిరంగా ఉన్నాయి.

నేటి ముగింపుధరలు

ఆర్డినరీ –

ఆజమ్‌జాహి 69-00, డి. వి. ఆర్. 73-00, ఎమ్ ఎస్ కె. 1-75, సిర్ సిల్క్ 10-37, ఉస్మాన్ షాహి 52-00, అల్విన్ మెటల్స్ 12-37, కన్‌స్ట్రక్షన్ 31-50, కెమికల్ ఫార్మ్యూటికల్స్ 21-25, కెమికల్ ఫెర్టిలైజర్స్ 10-00 బయోకెమికల్స్ 4-12, నిజామ్‌సుగర్ 59-10, సింగరేణి 10-00 వజీర్ సుల్తాన్ 85-12, రోలర్ ఫ్లోర్ 3-31, హైదరాబాదు పాటరీస్ 11-20, నిర్పూర్ పేపర్ 15-00, తుంగభద్రా ఇండస్ట్రీస్ 9-19, ఆస్‌బెస్టాస్ సిమెంటు 24-00.

ప్రిఫరెన్స్:-

ఎస్.ఎస్. రైల్వే (5శాతం)220-00. ఎస్ ఎస్. రైల్వే (6శాతం) 224-00. నిజామ్‌సుగర్ (5 శాతం) 25-00. నిజామ్‌సుగర్ (4 శాతం) 19-00; నిర్పూర్ పేపర్ (6శాతం) 80-55 సిర్ సిల్క్ (6శాతం)92-00; వజీర్ సుల్తాన్ (7శాతం) 95-55.

గవర్నమెంట్ సెక్యూరిటీలు:-

ఎస్. జి. పి. (2 1/2శాతం)84-00.

బొంబాయిస్టాక్ ఎక్స్ఛేంజి

నేడు బొంబాయిస్టాక్ ఎక్స్ఛేంజిలో వాటాల ధరలు తగ్గుస్థాయిలో ప్రారంభమైనాయి. అమ్మకంలో ఒత్తిడి రావడంతో కొన్ని కంపెనీల వాటాల ధరలు మరింత తగ్గిపోయాయి కాని తగ్గు ధరలలో కలకత్తా ఇండియన్ ఐరన్‌ను కొనుగోలుచేసేరు. కాకా స్టీల్ ఆర్డినరీ వాటాలకు స్థానిక మద్దతు లభించింది.

ముగింపుధరలు:-కాకా స్టీల్ ఆర్డినరీ 148-75; ఇండియన్ ఐరన్ 25-30; పెంచరిమిల్స్ 648-00; కోహినూర్ 336-50; స్టాండర్డ్ 670-00; వ్యవేశ 263—50; బొంబాయి డైయింగ్ 68-80.

ఇతరములు

పేషవల్ రేయాన్స్ 397-00; హింద్ మోటార్స్ 19-84; కాకా కెమికల్స్ 17-96; సిండియా స్టీమ్‌షిప్ 15 33; కాకా ఇంజనీరింగ్: 296-50 ప్రిమియర్ ఆటోమొబైల్స్ 114-00; కాకా ఆయిల్స్ 68-50; అసోసియేటెడ్ సిమెంట్ 157-75; బొంబాయి బర్మా 66-20; జేకాపూర్ సుగర్ 262 00, (ప్రిమియర్ కన్‌స్ట్రక్షన్ 166 00; వోల్టాస్ 268.00; నిర్పూర్ పేపర్ 15-24

సెక్యూరిటీలు స్థిరంగా ఉన్నాయి.

ప్రత్తి

బొంబాయి

నేడు బొంబాయి ప్రత్తి వాయిదా మార్కెటు మందకొడిగాఉంది. మొత్తం మీద కేవలం జేళ్ళ వ్యాపారం జరిగింది.

ఐ.సి.సి. మొగలాయిజరిల్లా (మార్చి) ప్రారంభం 703-00 ముగింపు 703-75.

రెడీ ధరల మార్కెటు స్థిరంగాఉంది.

నూనెగింజలు

బొంబాయి

బొంబాయి నూనెగింజల మార్కెటులో ధరల మిశ్రమంగా ఉన్నాయి. ఆముదాలలో వ్యాపారం బాగానే ఉంది. వేరు సెనగలో ధరలు కొంచెం తగ్గుముఖంగా ఉన్నాయి. అవిసెల ధరలు స్థిరంగానూ, వేరు సెనగ తెలకపిండి ధరలు నిశ్చలంగా నూ ఉన్నాయి. వేరు సెనగలో 10 వేల క్యాండీల వ్యాపారంసాగగా ఆముదాలలో వ్యాపార స్వల్పంగా ఉంది.

ఆముదాలు (మార్చి) ప్రారంభం 167-00 ముగింపు 167-00;వేరుసెనగ (జనవరి) ప్రారంభం 215-50 ముగింపు 215-37 వేరుసెనగ తెలకపిండి(జనవరి) 380-75 వద్ద స్థిరంగా ఉంది. అవిసెలు (మార్చి) ముగింపు 36-44 ప్రతిగింజలో వ్యాపారంలేదు.

హైదరాబాదు

వాయిదాధరలు:—వేరుసెనగ నూనె డి(సెంబరు) ప్రారంభం 16 52.ముగింపు 61-52 (పిబ్రవరి వ్యాపారంలేదు.

వేరుసెనగ తెలకపిండి (జనవరి మార్చి) వ్యాపారంలేదు.

రెడీధరలు:—ఆముదాలు 61-50, ఆముదం 18-25, వేరుసెనగలు 70 00. వేరుసెనగనూనె 17-00, వేరుసెనగ తెలకపిండి 24-75.

నగర మార్కెట్

కొత్తూరి సీతయ్య గుప్త

ఫోన్ : 41265

100 కిలో గ్రాముల తూకం

శుక్రవారం 8-11-63

సన్న బియ్యంకొ॥	68—00	84—00
దొడ్డు బియ్యం	56—00	58—00
గొట్టె బియ్యం	54—00	54—00
అక్కుళ్ళు	57—00	64—00
19 నెం॥	57—00	62—00
ఢిల్లీ లోగాలు	—	—
తెల్ల జొన్నలు	42—00	48—00
పట్టి జొన్నలు	30—00	37—00
పచ్చ	31—00	33—00
సమపు	150—0	175—00
పెద్ద కందులు	64—00	72—00
ఎర్ర కందులు	57—00	64—00
పెసలు కొ॥	44—00	52—50
మినుములు	58—00	68—00
పెనగలు	48—00	52—00
ఉలవలు	28—00	29—00
బెల్లం	80—00	102—50
మిర్చి	180—00	265—00
చింతపండు	40—00	80—00
ఉల్లిగడ్డ	19—00	24—00
గోధుమలు	54—00	56—00
మక్కగోధుమలు	54—00	55—00
కుసుమలు	46—00	48—00
నువ్వులు	85—00	110—00
యిలాతి పలుకు	60—00	70—00
పెద్ద యిలాతి	95—00	115—00
ఆముదాలు	58—00	60—00
పత్తి గింజలు	32—00	34—00
మాసె	16—75	
పెద్ద కందిపప్పు	90—00	95—00
చిన్నకందిపప్పు	82—00	85—00
మినప పప్పు	80—00	88—00
పెసర పప్పు	63—00	66—00
పెనగ పప్పు	56—00	62—00
సిరిసెనగ పప్పు	81—00	82—00
లంక పప్పు	53—00	55—00
ధనియాలు	82—00	85—00
ఇలాతికాయ	54—00	60—00

బొంబాయి మార్కెట్

శుక్రవారం 8-11-63

బులియన్ వెండి	236—00
రాగిముక్క	585—00
సీసం	225—00
తగరం	250—00
పుదీన	96—00
పాదరసం	2250
కర్పూరం	29—00
లవంగాలు	280—00

నూనెగింజలు రెడి

వేరుసెనగ పెద్దది	44—50
నిజాం	45—00
కోరమాండల్ రెడి	46—00

నూనెగింజలు (వాయిదా)

అవిసె పెద్దవి	38—25
చిన్నవి	36—50
ఆముదాలు (మద్రాసు)	32—50
" పెద్దవి	31—78
వేరుసెనగ నూనె రెడి	18—15
అవిసెనూనె	15—30
ఆముదం (మొదటిరకం)	15—00
" (రెండవరకం)	13—86
మిర్యాలు	156—00
కొబ్బరి నూనె	29—00

సమీకృత సాల సరఫరా ప్రాజెక్టు నిమిత్తం బ్రిటన్ నుండి వచ్చిన సీసాలు కడిగే యంత్రం. 19 టన్నుల బరువుకల ఆ యంత్రం గంటకు 12 వేల సీసాలను కడుగుతుంది.

పరిశోధనాభివృద్ధికి విజ్ఞాన శాస్త్రబోధనా విస్తరణ అవసరం

డాక్టర్ హుస్సేన్ జహీర్ సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 8

పాఠశాలలలోను, విశ్వవిద్యాలయాలలోను విజ్ఞానశాస్త్ర బోధనను అభివృద్ధి చేయని పక్షంలో దేశంలో శాస్త్ర పారిశ్రామిక పరిశోధనాభివృద్ధి కుంటుపడగలదని పరిశోధనా శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ యస్ హుస్సేన్ జహీర్ నేడిక్కడి ప్రకటించారు.

ఈ ఆవశ్యకతను గుర్తించినందువల్లనే విజ్ఞానశాస్త్రం ఇంజనీరింగ్ బోధనా పద్ధతులను పెంపొందించే నిమిత్తం వివిధ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్‌తో సహకరించాలని కేంద్ర శాస్త్ర పారిశ్రామిక పరిశోధనా మండలి ఇటీవల నిర్ణయం గైకొన్నదని ఆయన పేర్కొన్నారు.

నగరంలోని ప్రాంతీయ పరిశోధనా సంస్థ వ్యవస్థాపన దినోత్సవం సందర్భంగా ప్రసంగిస్తూ డాక్టర్ జహీర్ పై విధంగా అన్నారు. ఈ లెక్చరుకి అనుబంధంగా వెలకొల్పిన ఆడిటోరియంకు ఆయన ప్రారంభోత్సవం చేసారు.

కేంద్ర మండలి యూనివర్సిటీల మధ్య సహకారం ఫలితంగా విజ్ఞాన శాస్త్ర బోధన పెంపొందగలదని ఆయన ఆశాభావం ప్రకటించారు. ఈ విషయంపై వైస్ ఛాన్సెలర్ల వచ్చే సమావేశంలో సమగ్ర ప్రతిపాదనలను రూపొందించగలరని కూడా ఆయన అన్నారు.

హైదరాబాద్‌లోని ప్రాంతీయ పరిశోధనా లేబరేటరీకి ఉస్మానియా యూనివర్సిటీకి మధ్య వ్యక్తిగత ప్రాతిపదికపైన సన్నిహిత సంబంధం ఉన్నదని, ఇది శాశ్వత ప్రాతిపదికపై కొనసాగగలదని ఆయన ఆశాభావం ప్రకటించారు.

ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ ఈసభకు అధ్యక్షత వహించారు. జాతీయ పరిశోధనా సంస్థలకు, యూనివర్సిటీలకు మధ్య సహకారం పెంపొందాలని శ్రీ రెడ్డి అన్నారు.

స్థానికపరిశోధనా సంస్థ అధికారి డాక్టర్ జి.యస్. సిద్ధులతీసులకు స్వాగతం చెప్పారు. శ్రీభరత్ భూషణ్ వందన సమర్పణ చేసారు.

చక్కెర ఉత్పత్తి లక్ష్యం సాధించటానికి చెరుకు ధర నిర్ణయం

అవసరమని శ్రీ రాంగోపాల్ రెడ్డి అభ్యర్థన

హైదరాబాదు, నవంబర్ 8 (ఎన్ఎస్ఎస్)

ప్రస్తుతపు చెరుకుపంట కాలంలో చక్కెర ఉత్పత్తికి నిర్ణయించిన 35 లక్షలు టన్నుల లక్ష్యమును సాధించటానికి చెరుకు ఉత్పత్తి దారులకు అధికంగా ప్రోత్సాహ మివ్వటం అవసరమని తెలుపుతూ శ్రీ ఎం. గోపాలరెడ్డి ఎం.యల్.ఏ ఒక ప్రకటన చేశారు.

ఆ ప్రకటనలో యింకా యిలాపుంది.

"1963-64 సంవత్సరం వ్యవసాయ తరుణంలో ఫ్యాక్టరీకి సరఫరా చేసే చెరుకునకు నిజాం చక్కెర ఫ్యాక్టరీ మణుగు 1 రు, 1-87లు ధరలను నిర్ణయించింది. మామూలు వరిస్థితులలో ఫ్యాక్టరీ యజమానులు నిర్ణయించినధర ఆకర్షణీయంగానే ఉంటుందికాని ప్రస్తుతం పెల్లం, కాండ సారీలధర చాలా అధికంగా ఉన్నందువల్ల రైతు తమచెరుకు ఉత్పత్తులను అటువైపు మరలిస్తే వారికి మణుగుకు రు. 250 నుండి రు. 2-00 వరకు ధర లభిస్తుంది. కాండసారీ మిల్లులలో పాటినిమిత్తం భారతప్రభుత్వం చెరుకునకు మణుగుకి రు. 2 అలియాధరను ఇవ్వాలని సూచించింది. చక్కెర మిల్లులు ఈ ధరను యిచ్చినట్లైతే;భారత ప్రభుత్వం లోటును భర్తీ చేయాలని నిర్ణయించింది, కాబట్టి చక్కెర ఫ్యాక్టరీలకు యిందువల్ల కలిగే నష్టమేమీ లేదు. చక్కెర ఉత్పత్తికి నిర్ణయించిన లక్ష్యమును సమకూర్చటానికి తోడ్పడగలుగుతవి. ధరను పెంటనే నిర్ణయించకపోతే, చక్కెర ఫ్యాక్టరీలకు చేరవలసిన చెరుకు సాగిమిల్లులకు వెళ్ళే ప్రమాదముంది, కొన్నియితర రాష్ట్రములలో ప్రభుత్వం ధరలను నిర్ణయించినట్లుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా చేస్తుందని ఆశిస్తున్నాను"

'నవభారత్' సంపాదకునకు నిర్బంధం

నాగపూర్, నవంబర్ 8 (పి.టి.ఐ)

స్థానిక హిందీ దినపత్రిక "నవభారత్" సంపాదకుడు శ్రీ శైలేంద్రకుమార్ సు ఈపత్రికకు చెందిన మాగజైన్ సంపాదకుడు శ్రీ షిడో నారాయణ్ ద్వివేదిని, భారతదేశరక్షణ నిబంధనలక్రింద పత్రికలో "హానికరమైన" వార్తను ప్రకటించిన అరోపణపై, నిన్నటిదినం నాగపూర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

అనేనుక వారిని జుడిషియల్ మేజిస్ట్రేటు కోర్టులో హాజరుపరచి. భారతదేశ రక్షణ నిబంధనలలో రూలు 41(ఎ) తోపాటు 36వ నిబంధన(ఎ) (డి.క్రింద) ఛార్జిదాఖలు చేశారు.

ఒక్కొక్కరు రు. 5000 లు జామీపైన, వారిని విడుదల చేయటానికి మేజిస్ట్రేటు ఉత్తరువు చేశారు.

పైయిలు దరఖాస్తును పోలీసు శాఖోద్యోగులు ప్రతిఘటిస్తూ, అక్టోబర్ 26వ తేదీ నాటి పత్రికలో ఒక పోలీసు కానిస్టేబుల్ మరణాన్ని గురించి వెలువడిన వార్త భారతదేశరక్షణ నిబంధనల క్రింద "హానికరమైనదని"న్యాయస్థానానికి నివేదించారు.

పైపత్రిక యజమాని ప్రధాన సంపాదకుడు శ్రీ కాంగోపాల్ మహేశ్వరిని అరెస్టు చేయటానికి న్యాయస్థానం బెయిలబుల్ వారంటు జారీ చేసింది. ప్రస్తుతం ఆయన నాగపూర్ లో లేరు

కాకుమాను చోరీకేసులో మరి 60మంది అరెస్టు

(ఆంధ్రభూమి విలేకరి)

నిడుబ్రోలు, నవంబర్ 8

పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ పి శ్రీహరిరావు స్పెషల్ డిప్యూటీ పబ్లిక్ ఇన్స్పెక్టర్ శ్రీ గోపాలరావు తోడ్పాటుతో ఇక్కడికి 10 మైళ్ళ దూరాన ఉన్న కాకుమాను గ్రామంలో 60 మంది నిఐ. పి సి. 395, 412 సెక్షన్ల క్రింద నిన్న అరెస్టుచేసి ఇక్కడికి తీసుకువచ్చారు.

కాకుమాను గ్రామానికి చెందిన అదే పల్లి వెంకటేశ్వర్లు ఇంటిలో ఈ నెల 4వ తేదీ రాత్రి జరిగిన చోరీ సందర్భంలో ఈ అరెస్టులు జరిగినట్లు తెలుస్తున్నది. ఈ సందర్భంలో లొగడ అరెస్టు అయిన 11 మందిని పొన్నూరులోని రెండవతరగతి జుడిషియల్ మేజిస్ట్రేట్ కెయిలుమీద విడుదల చేసారు పోలీసు అధికారులు చోరీ అస్తిలో కొంత భాగాన్ని వశపరచుకొన్నారు. ఈ చోరీ కేసులో ఇంతవరకు 71 మంది అరెస్టు అయినారు.

డిగ్రీతరగతులలో క్లాసు పరీక్షల పద్ధతికి స్వస్తి

వచ్చే విద్యా సంవత్సరం నుండి అమలుకు ఉస్మానియా అకెడమిక్ కౌన్సిల్ నిర్ణయం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 8

1964వ సంవత్సరం మార్చి పరీక్షల నుండి బి.ఎ., బి.కామ్., బి యస్.సి. తరగతులలో క్లాసు పరీక్షల పద్ధతికి స్వస్తి చెప్పడానికి ఉస్మానియా యూనివర్సిటీ అకెడమిక్ కౌన్సిల్ నేడు నిశ్చయించింది.

క్లాసుపరీక్షల మార్కులను యూనివర్శిటీ పరీక్షల మార్కులతో కూడడం ఉండదు

సుదీర్ఘచర్చ అనంతరం అకెడమిక్ కౌన్సిల్ పై నిర్ణయం గైకొనింది.

క్లాసుపరీక్షల పద్ధతికి స్వస్తిచెప్పాలని కోరుతున్న తీర్మానాన్ని హైదరాబాద్ ఈవెనింగ్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ పి.వి రాజగోపాల్ ప్రతిపాదించారు. క్లాసు పరీక్షలు ఆచరణలో ఆశించిన ఫలితాలను ఇవ్వడంలేదని, పరీక్షలలో కాపీ కొట్టేపద్ధతిసాగుహానేఉన్నదనీ, ఈకారణాలవల్ల ఆపరీక్షల ఆశయమే దెబ్బతింటున్నదని చెబుతూ, క్లాసు పరీక్షలకు తక్షణం స్వస్తిచెప్పాలని శ్రీరాజగోపాల్ కోరారు.

క్లాసు పరీక్షల పద్ధతి కొనసాగాలని యూనివర్శిటి సైన్సు కాలేజి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ యస్.వి సుబ్బారావు సమర్థించారు కానీ, ఈ పద్ధతి విఫలమైనదని భావించిన పక్షంలో 1964 మార్చి తర్వాత ఈ పద్ధతికి స్వస్తి చెప్పాలని ప్రొఫెసర్ సుబ్బారావు సూచించారు.

చర్చలో పాల్గొన్న సభ్యులలో కొందరు ఈ పరీక్షల పద్ధతిని కొనసాగించాలని, మరి కొందరు ఈ పద్ధతికి స్వస్తి చెప్పాలనీ కోరారు. క్లాసు పరీక్షల మార్కులను యూనివర్శిటి పరీక్షల మార్కులతో కూడే పద్ధతికి స్వస్తి చెప్పడానికి అకెడమిక్ కౌన్సిల్ తీర్మానించింది

విద్యార్థులు, ప్రొఫెషనల్ కోర్సులలో ఒకదాని నుండి మరొకదానికి మార్చుకోవడానికి అనుమతి నివ్వరాదని కౌన్సిల్ నిశ్చయించింది.

సంగీతంలో రెండేళ్ళ "సంగీత విశారద" డిప్లొమా కోర్సు ప్రారంభించడానికి కౌన్సిల్ నిశ్చయించింది. ప్రభుత్వం నిర్వహించే సంగీత, నృత్య కళాశాల కోర్సును పరిగణించడానికి కూడా సమావేశం నిర్ణయించింది.

1964-65 విద్యాసంవత్సరం మొదటి బిలిచెస్ అడ్మిని స్ట్రేషన్‌లో రెండేళ్ళపోస్టు గ్రాడ్యుయేట్ కోర్సు ప్రారంభించడానికి కౌన్సిల్ నిశ్చయించింది, ఈ సందర్భంలో ప్రొఫెసర్ యస్. కే. రాజీవంజాతో సంప్రదించి పాఠ్య పథకాన్ని రూపొందించవలసిందిగా అకెడమిక్ కౌన్సిల్ చైర్మన్‌ను కోరారు.

పెదరాయవరంలో హరిజన దినోత్సవం

(ఆంధ్రభూమి విలేకరి)

కాకినాడ, నవంబర్ 8

రంగంపేట సమితికిచెందిన పెదరాయవరం గ్రామంలో త్రిందటి నెల 30 వ తేదీన హరిజనదినోత్సవం జరిగింది. జిల్లా ప్రజాస్వామ్యవహార శాఖోద్యోగి శ్రీ ఆర్. విజయవర్మ పై విషయాన్ని పత్రికా విలేకరులకు తెలుపుతూ, విడుపాటి వెడల్పైనరోడ్డు నిర్మించే నిమిత్తం తొమ్మిది గృహాలను ఎచ్చికంగా వదకొట్టారని. హరిజనులకు ప్రత్యామ్నాయంగా వేరు స్థలాలు నిర్దేశించటంవల్ల, కమ్యూనిటీ సర్వీసులద్వారా తిరిగి గృహాలు కట్టుకోవటానికి అంగీకరించారని అన్నారు.

రంగంపేట సమితికార్యాలయనిర్మాణం, గ్రామసభలంటేరు దళసభ్యులు, డిపెన్సు కార్మికక్యాంకుల సభ్యులు, యావన్మంది హరిజనులు; పెదరాయవరం గ్రామస్థులు శ్రమదానంలో పాల్గొనివాలుగు ఫర్లాంగులపొడవున కల్వాలోడ్డు, 2222 అడుగులు కల్వా డ్రెయినులు నిర్మించారని జిల్లా ప్రజాస్వామ్యవహారశాఖోద్యోగి చెప్పారు.

నాటి సాయంత్రం బహిరంగసమావేశంజరిపారు; ఈ సందర్భంలో జ్లాకు డెవలెప్ మెంటు అధికారి శ్రీ జి. సుబ్బారావు ఉపన్యసిస్తూ హరిజనుల క్షేమాభ్యున్నతులను లక్ష్యించి ప్రభుత్వం సమకూర్చుతున్న ప్రయోజనాలను సమగ్రంగా వినియోగించుకోవాలని ఉద్బోధించారు. హరిజన "చేరీలకు" ఆపాదించిన న్యూనతను తొలగించ "హరిజన్ చేరీ" అనే పేరును గ్రామస్థుల కోరికను మరించి "గాంధి నగరం"గా మార్చారు. రంగంపేట పంచాయతీసమితి అధ్యక్షులు శ్రీ వి. లక్ష్మీపతిరావు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని జరిపిన పోటీలలో ఉత్తీర్ణులైనవారికి బహుమతులు పంచిపెట్టారు.

కసాయివారి వద్దనుండి లంచం తీసుకుంటూ ఉండగా డాక్టర్ అరెస్టు

గోదావరి, నవంబర్ 7 (పి. టి. ఐ)

అవినీతి నిర్మూలన పోలీసుశాఖ యివ్వాళ ఉదయం స్థానిక కళేబరాగృహం పైన దాడి జరిపి, పశువైద్యశాఖ డాక్టరు కసాయివారి వద్దనుండి అక్రమ ప్రతిఫలం పొందుతున్నారనే అరోపణపైన పట్టుకున్నారు.

పశువైద్యశాఖ డాక్టరు పైన యిద్దరు కసాయివారు అవినీతి నిర్మూలన పోలీసు శాఖకు ఫిర్యాదు చేశారు

అవినీతి నిర్మూలన శాఖోద్యోగులు ఒక పన్నుగడపన్ని డాక్టరు చేతిసంచిలో నుండి పదహారు రూపాయలు స్వాధీనపరచుకున్నారు.

పోలీసులు ఆయనపైన కేసుపెట్టారు

సావర్కర్ సతీమణి అస్తమయం

బొంబాయి, నవంబర్ 8 (పి టి. ఐ.)

హిందూ మహాసభ మాజీ అధ్యక్షులు శ్రీ వి. డి సావర్కర్ సతీమణి శ్రీమతి యమునాబాయి సావర్కర్ యివ్వాళ ఉదయం యిక్కడ మృతిచెందారు.

శ్రీమతి యమునాబాయిసావర్కర్ వయసు 76 సంవత్సరాలు కొంత కాలం నుండి ఆమె వ్యాధి గ్రస్తురాలై కొద్ది దినాలక్రితం చికిత్స నిమిత్తం స్థానిక వైద్యశాలలో చేర్పబడింది.

ఆమె వైద్యశాలలో మరణించింది. ఆమె అవసాన కాలంలో మహారాష్ట్ర రాజకీయ సాంఘిక జీవితంలో ప్రముఖ పాత్ర వహించిన వారిలో శ్రీ సావర్కర్ చెంతనున్నారు.

సంక్షేమశాఖల మధ్య అతోధిక సహకార సమన్వయాలు

రాష్ట్ర సలహా సంఘాల అధ్యక్షుల సమావేశం సిఫార్సులు

న్యూఢిల్లీ, నవంబర్ 8

స్వచ్ఛంద సంస్థల సేవలను హెచ్చుగా వినియోగించుకోడానికి రాష్ట్రాల సంక్షేమశాఖల కృషిని రాష్ట్రసాంఘిక సంక్షేమ సలహా సంఘాల కృషితో సమన్వయపరచడం అత్యావసరమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ సలహా సంస్థల అధ్యక్షుల నవమ వార్షిక సమావేశ ప్రతినిధులు కోరారు. రెండు రోజుల పాటు జరిగిన ఈ సమావేశం యివాళ ముగిసింది. సంక్షేమ కృషిని వివిధ శాఖలకూ పంచితే, ఒక శాఖ చేసినదే మరొకశాఖ చేయడం, స్వచ్ఛంద కార్యకర్తలలో అయోమయ పరిస్థితి ఏర్పడడం జరుగుతాయి. వివిధ సాంఘిక సంక్షేమ శాఖలను సమన్వయపరిచే ఎక్కువ విధానాన్ని సిఫార్సు చేయడానికి ఒక సంఘాన్ని నెలకొల్పాలని కేంద్ర సంస్థ చేసిన నిర్ణయాన్ని ఈ సమావేశం ఆమోదించింది.

1962-63 లో ప్రారంభించిన ప్రదర్శన ప్రాజెక్టులలోని బాలలకు ఆరోగ్యం పోషకశక్తి, విద్యావినోదపాఠశాలకల్పనకు ఈ సంవత్సరానికి ఒక్కొక్క జిల్లాలో 15 లేక 20 బాలవార్డులు నెలకొల్పనున్నారు. తృతీయ పంచవర్ష ప్రణాళికాంతానికి వీటి సంఖ్యను 50 వరకూ పెంచుతారు.

నాగాభూమిలోని సమాజ వికాస బ్లాకులో

కమిషనర్ అధికారాల తగ్గింపు, సన్నాహాధికార కమిటీల ఏర్పాటు

గెజిట్‌లో ప్రకటించిన నూతన మునిసిపాలిటీల బిల్లులో ముఖ్యాంశాలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 8

పురపాలక సంఘాలకు ఎన్నికైన సభ్యులకు మునిసిపల్ పరిపాలనలో ఇతోధిక అధికారం కల్పించడం, ప్రభుత్వ జోక్యం తగ్గింపు రాష్ట్ర నూతన మున్సిపల్ ఏకీకరణబిల్లులో కొన్ని ప్రధానాంశాలు. ఈ బిల్లు నేడు గెజెట్టులో ప్రకటితమైంది.

కౌన్సిలర్ల పదవీకాలం ఐదేళ్ళు ఉండాలనీ, మునిసిపల్ ప్రాంతం నుండి రాష్ట్ర అసెంబ్లీ, కౌన్సిల్‌కు ఎన్నికైన వారికి ఎక్స్‌అఫిషియో సభ్యత్వం కల్పించాలని ఈ బిల్లు సూచిస్తున్నది.

ప్రస్తుతం, కమిషనర్ లేదా ఎగ్జిక్యుటివ్ ఆఫీసర్ నిర్వహించే కార్యకలాపాలలో కొన్ని ముఖ్యమైన విధుల నిర్వహణకుగాను సర్వాధికారాలతో ఎగ్జిక్యుటివ్ కమిటీ ఏర్పాటుకు ఈ బిల్లు అవకాశం కల్పిస్తున్నది.

మునిసిపల్ చైర్మన్, వైస్‌చైర్మన్లు ఎగ్జిక్యుటివ్ కమిటీ ఎక్స్-అఫిషియో చైర్మన్, వైస్ చైర్మన్లుగా వ్యవహరిస్తారు. జనాభా లక్షకు తక్కువగా ఉన్న మునిసిపాలిటీలలో ముగ్గురు కౌన్సిలర్లు, జనాభా లక్షకు పైబడిన మునిసిపాలిటీలలో అయిదుగురు కౌన్సిలర్లు ఎగ్జిక్యుటివ్ కమిటీలో సభ్యులుగా ఉండాలని ఈ బిల్లు పేర్కొంటున్నది. ఎన్నికైన కౌన్సిలర్లు మాత్రమే ఈ సభ్యత్వానికి అర్హులు.

కమిషనర్ లేదా ఎగ్జిక్యుటివ్ ఆఫీసర్ హోదాను సెక్రటరీగా మార్చాలని కూడా ఈబిల్లు పేర్కొంటున్నది ఎగ్జిక్యుటివ్ కమిటీ అదేశాలను నిర్వహించే అధికారి అనే అర్థం స్ఫురింప చేయడం ఈమార్పు ఉద్దేశ్యం

ఆక్ట్రాయిపన్ను రాష్ట్రమంతటికీ ఒకేవర్తింపు

ఆక్ట్రాయి పన్ను విధింపునకు కూడా ఈ బిల్లు అవకాశం కల్పిస్తున్నది. ప్రస్తుతం ఆంధ్ర ప్రాంతంలో ఈ పన్ను అమలులో లేదు. అడ్వర్టైజ్‌మెంటు పన్ను మార్కెట్ ధర ప్రకారం పెట్టుబడి ఆధారంగా అంచల వారీ వర్తితిలో ఆస్తి పన్ను విధింపునకు కూడా ఈ బిల్లు అవకాశం కల్పిస్తున్నది.

ఖర్చు 10 వేల రూపాయల లోపుగా ఉన్న సందర్భాలలో అట్టి పనులను, కంట్రాక్టులను ఎగ్జిక్యూటివ్ కమిటీ నిర్వహించడానికి అవకాశం కల్పిస్తూ నీటి సరఫరా వ్యవహారాల నిర్వహణకు లోడ్లు వెలకొల్పాలని ఈ బిల్లు పేర్కొంటున్నది.

చైర్మన్‌కు గౌరవ వేతనం, కౌన్సిలర్లకు, కౌన్సిల్ సమావేశాలకు హాజరైనందుకు ప్రయాణ భత్యం చెల్లించరూ. మించినప్పుడు ఎగ్జిక్యూటివ్ కమిటీకి 80రూపాయల కంటె తక్కువ జీతం ఉద్యోగాల విషయంలో సెక్రటరీకి నియామకఅధికారం ఉంటుంది.

రేపే రోదసీ యాత్రిక బృందం ఢిల్లీరాక

న్యూఢిల్లీ, నవంబర్ 8 (పి. టి. ఐ)

సోవియెట్ కవల రోదసీ యాత్రికులు వాలెంతినా తెరష్కోవ్, కర్నల్ బైకోవిస్కీ నవంబర్ 10 వాడు ఇక్కడికి వస్తారు.

వాలెంతినా వెంట అమెరికన్ రోదసీ యాత్రికుడైన ఆండ్రియన్ నికొలయేవ్ బైకోవిస్కీ వెంట ఆయన భార్యకూడా ఇక్కడికి వస్తున్నారు.

మొదటలో భారత ప్రభుత్వం కవల రోదసీ యాత్రికులను మాత్రమే ఆహ్వానించింది. అయితే ఈ నెల 8వ తేదీ వాలెంతినా వీజావాం కావడంతో ఆమె భర్తకూడా విధిగా ఆహ్వానం అందజేశారు.

ఈ రోదసీ యాత్రికులు రెండు వారాలపాటు, మధ్యలో రెండురోజులు తప్ప, ఈ దేశంలో ఉంటారు. ఆ రెండు రోజులలో వారు భాక్రానంగల్ వెళ్ళి వస్తారు.

జాతీయాభివృద్ధి మండలి సమావేశం

(1 వ పేజీ తరువాయి)

కేంద్రం ఆశించినదానికన్నా ఎక్కువ అభ్యున్నతిని సాధించినదన్నారు పెక్కు రాష్ట్రాలు కూడా ఈ విషయంలో బాగానే కృషి చేశాయని, కొన్ని రాష్ట్రాలుమాత్రం వెనుకబడ్డాయని అన్నారు.

వ్యవసాయోత్పత్తిని అభివృద్ధి పరచడానికి కేంద్రం రాష్ట్రాలకు ఎక్కువసహాయాన్ని అందజేసినదని శ్రీ త్రివేది అన్నారు. అయితే కొన్ని రాష్ట్రాలు, ఎక్కువకావాలనికోరుతున్నాయనున్నారు ఆ అభ్యర్థనలను ఆర్థికశాఖకుపంపించారు.

మైనర్ ఇరిగేషన్ కేటాయింపు హెచ్చింపు

ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డి, మైసూర్ ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప భారీ ఇరిగేషన్ ప్రాజెక్టులు రాష్ట్రాలకు భారంగా ఉన్నందున కేంద్ర మేజారిటీని నిర్వహించాలని కోరారు

మైనర్ ఇరిగేషన్ పథకాల కేటాయింపు పరిమితిని 10 లక్షల రూపాయల నుండి 70 లక్షలకు హెచ్చించాలని శ్రీ సంజీవ రెడ్డి సూచించారు. ఈ మొత్తాన్ని 15 లక్షలకు హెచ్చించడానికి నిర్ణయం జరిగినట్టు శ్రీ శ్రీ మన్నారాయణ చెల్లడించారు.

పాలంలోని రైతులతో ప్రత్యక్ష సంబంధం ఏర్పరచుకోడానికి ఏదో ఒక వ్యవస్థ ఏర్పాటు చేయాలని ప్రతాప్ సింగ్ కైరాన్ (పంజాబ్) అన్నారు.

ఈ యేడు 30 కోట్ల రూపాయల ఎరువులు దిగుమతి చేయనున్నట్టు శ్రీ శ్రీ మన్నారాయణ చెప్పారు.

ప్రపంచ సుందరి

లండన్. నవంబర్ 8 (ఎ.పి)

అమెరికాకు చెందిన కారోల్ జోస్ బ్రాఫర్డ్ 1963 సంవత్సరపు ప్రపంచ సుందరిగా నిన్న ఎన్నికైనది. ఆమె వయస్సు 20 ప్రపంచసుందరిగా ఆమెకు 25000 పౌనులు లభిస్తాయి.

న్యూజిలాండ్‌కు చెందిన ఎలేన్ మిస్కాల్ రెండవ సుందరిగా ఎన్నికైనది.

అల్వాల్‌లో నవకళా కేంద్ర భవన నిర్మాణం

అల్వాల్, నవంబర్ 8

స్థానిక నవకళా కేంద్రం వారు నూతన భవనాలను నిర్మిస్తున్నారు. ఈ భవనాలకు కావలసిన స్థలాన్ని మున్సిపల్ కమిటీ బహూకరించింది. శ్రీ జి. వెంకటరావు, యీ భవనాలకు దసరా పండుగ రోజున శంకుస్థాపన చేశారు. భవన నిర్మాణం వచ్చే జనవరివాటికి పూర్తవుతుందని భావిస్తున్నారు.

ఇటీవల జరిగిన నవకళా కేంద్ర సర్వ సభ్యసమావేశంలో కొన్నితీర్మానాలను చేశారు.

ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్‌లలో లాగ హైదరాబాదీలో కూడా నాటక బృందాలను ఏర్పాటు చెయ్యడానికి, తగిన చర్యలు తీసుకోవాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.

రాష్ట్ర సంగీత నాటక ఎకాడమీలో నాటకాలలో ఎక్కువగా కృషిచేస్తున్న వారినే సభ్యులుగా నియమించాలని కోరారు.

డాక్టర్ రాజారావు మృతికి సంతాపాన్ని వెలిబుచ్చుతూ మరొక తీర్మానం చేశారు.

వారసత్వంలో జ్యేష్ఠభాగం పద్ధతి

రద్దుపరచాలని కొరుతున్న బిల్లుపై ఈ నెల 22న రాజ్యసభలో చర్చ

న్యూఢిల్లీ, నవంబర్ 8 (పి టి.ఐ)

వారసత్వంలో జ్యేష్ఠ భాగం పద్ధతిని రద్దు చేయడానికి శాసనం నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరుతున్న అనధికార తీర్మానంపై రాజ్యసభలో ఈ నెల 22వ తేదీనచర్చ జరుగుతుందని తెలుస్తున్నది.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ అలిఖ్ అలీ ప్రతిపాదించిన ఈ తీర్మానానికి అనధికార తీర్మానాలలో ప్రథమస్థానం లభించింది.

బ్యాంకులను జాతీయం చేయాలని కోరుతూ శ్రీ జె. వెంకటప్ప ప్రతిపాదించిన తీర్మానానికి రెండవస్థానం లభించింది.

ఉన్నత పదవులలో ఉన్నవారిపై వచ్చిన అవినీతి ఆరోపణల దర్యాప్తుకు ఉన్నతాధికార సంఘాన్ని ఏర్పాటు చేయాలనికోరుతూ శ్రీ ఏ. బి. వాజపాయ్ ప్రతిపాదించిన తీర్మానంతో సహా మరి రెండు అనధికార తీర్మానాలపై ఆనాడు చర్చ జరుగుతుందని భావిస్తున్నారు

డానికి ఈ బిల్లులో అవకాశం కల్పించారు.

ప్రభుత్వం నియమించే ఉద్యోగాలు పోను, తక్కిన వాటిలో జీతం 80

అభ్యర్థిస్తారు.

సాంస్కృతిక సంబంధాల మార్పిడి కార్యక్రమం క్రింద కొందరు సోవియట్ కళాకారులు, గాయకులు, రచయితలు వచ్చే శీతాకాలం భారత దేశ పర్యటన నిమిత్తం వస్తారు.

1964వ సంవత్సరం జనవరి నెలలో, భారతదేశంలోని ప్రధాన నగరాలలో రష్యన్ సర్కస్ కొన్ని ప్రదర్శనాలు యిస్తుంది.

ప్రపంచ ఖ్యాతిగాంచిన బోల్షాయి థియేటర్, భారత దేశంలో పర్యటించటానికి ఒక బాలెట్ బృందాన్ని సిద్ధపరచాలని సంకల్పించింది. కాని భారత దేశంలో ప్రదర్శనశాల యొక్క రంగస్థలము, బాలెట్ అవసరములకు చాలినంత వైశాల్యము కలిగి యుండందు వల్ల బోల్షాయి థియేటర్ సంకల్పము యీ దేశంటానికి అవకాశం లేదు.

గోవాభవితవ్యంపై కాంగ్రెస్ వైఖరి: కె. కె. షా వివరణ

బొంబాయి, నవంబరు 8 (పి. టి. ఐ)

గోవా కేంద్ర పాలితప్రాంతంగా ఉండాలా లేక పొరుగురాష్ట్రమైన మహారాష్ట్రలో చేర్చాలా అన్న విషయంపైన కాంగ్రెస్ ఇదమిత్థంగా నిర్ణయమేమీ గైకొనలేదని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. కె. షా వేడిక్కడ ప్రకటించారు.

మహారాష్ట్రలో గోవా విలీనీకరణను ఎన్నికలలో ప్రధాన సమస్యగా చేయడానికి ప్రజా సోషలిస్టుపార్టీ గైకొన్న నిర్ణయంపై వ్యాఖ్యానిస్తూ శ్రీ షా కాంగ్రెస్ పార్టీ వైఖరిని పై విధంగా వివరించారు.

డిశంబరు 9వ తేదీన జరుగుతున్న ఎన్నికలలో పి. యస్. పి. గోవా విలీనీకరణ సమస్యపై ఇతరపార్టీలతో ఐక్య సంఘటన నిర్మించింది

గోవాప్రజలు తమ భవిష్యత్తును తామే నిర్ణయించుకొనే వరకు ఈ మధ్యకాలంలో గోవా కేంద్రపాలిత ప్రాంతంగా ఉండాలని ప్రధాని తమ అభిప్రాయాన్ని ప్రకటించారనిఈమధ్యకాలంలో ప్రజలు ఒక నిర్ధారణకు రావటానికి అవసరవాతావరణం కల్పించడం జరుగుతుందని కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఉందని ఆయన స్పష్టీకరించారు.

కొందరు కాంగ్రెస్‌వాదులు రాజీనామాలు చేసినందువల్ల ఏర్పడిన పరిస్థితిని పరిశీలించడానికి శ్రీ షా రేపు పాంజిమ్‌కు వెళ్ళుతున్నారు.

తిరుగుబాటుదారుల అభిప్రాయాలే మిటో తెలుసుకొని శ్రీ లాల్ బహదుర్ శాస్త్రికి నివేదించగలనని ఆయన చెప్పారు.

శ్రీ శాస్త్రి ఎన్నికల ప్రచారం నిమిత్తం నవంబరు 11న పాంజిమ్‌కు వస్తారు.

సంయుక్త వైమానిక శిక్షణ విన్యాసాలలో పాల్గొనే నిమిత్తం ఈ నెల 6వ తేదీన న్యూఢిల్లీకి చేరుకొన్న అమెరికన్ ఎఫ్. 100 విమాన దళానికి రాయబారి చస్టర్ బౌల్స్, భారత ఎయిర్ మార్షల్ ఎ. యమ్. ఇంజనీర్ ప్రభృతులు స్వాగత మిచ్చిన ప్పటి దృశ్యం.

కామన్వెల్త్ పార్లమెంటరీ సంఘ మహాసభలో కాశ్మీర్ ప్రస్తావనపై పాకిస్తాన్‌కు శృంగభంగం

కౌలాలంపూర్, నవంబర్ 8 (పి.టి ఐ)

కామన్వెల్త్ పార్లమెంటరీ సంఘ మహాసభ సాధారణ చర్చలో కాశ్మీర్ సమస్య ప్రస్తావన కొనివచ్చిన పాకిస్తాన్‌కు చేదు శృంగభంగమైనది.

ఈ పాకిస్తాన్ కాశ్మీర్ సమస్యను ప్రవేశపెట్టడంతో భారత, పాక్ ప్రతినిధుల మధ్య వాగ్వివాదం జరిగింది, ఈ ఘర్షణలో మలేసియా, తదితర ఆసియా ఆఫ్రికా ప్రతినిధి వర్గాలలో అధికభాగం ఇండియాకే సమర్థిస్తున్నట్టు వ్యక్తమైనది.

కాశ్మీర్‌లో ప్లెబిసైట్ జరగాలని కోరుతూ, ఉపఖండంలో శాంతి ఇండియాముప్పుచేటుగాపరిణమిం చినదని పాక్ ప్రతినిధి సర్దార్ ఖైజర్ హయాత్ ఖాన్ ఇండియానుదూషించడంప్రారంభించారు. పాకిస్తాన్ కోరుతున్న దల్లా కాశ్మీర్ ప్రజలకు స్వయంనిర్ణయహక్కు మాత్రమే పాకిస్తాన్‌కు ఇండియాపట్ల దుర్భావతలేదనీ శాంతియుతంగా జీవితం నేరపాలని కాంక్షిస్తున్నది అని సర్దార్ హయత్ ఖాన్ అన్నారు.

"పైనాతో ఒప్పందం మాచేమిటి?" అంటూ భారత ప్రతినిధులు ఒక్కుమ్మడిగా సవాలుచేశారు "ఒక కుటుంబ సభ్యుల సమావేశంవంటిదైన ఈ మహాసభలో కాశ్మీర్ వంటి సమస్యలను ప్రస్తావించడం సబబుకాదని కెన్యా ప్రతినిధి అభ్యంతరం తెలిపారు. అయితే పాకిస్తాన్ ఈ సమస్యను ఎలాగుప్రస్తావించిందిగనుక ఇండియాకు సమాధానం చెప్పేహక్కు ఉన్నదనిసభాధ్యక్షుడు అన్నారు.అభ్యంతరాన్ని త్రోసిబుచ్చారు.

భారత ప్రతినిధి శ్రీ యస్. వి. కృష్ణమూర్తి రావుపాక్ ఆరోపణలను ఖండిస్తూ ప్రసంగించారు.

పైనాతో సరిహద్దు ఒప్పందాన్ని కుదుర్చుకొని తద్వారా రెండు చదరపు మైళ్ళ విస్తీర్ణం కల భారతభూభాగాన్ని పాకిస్తాన్ అన్యాక్రాంతం చేసినదని శ్రీ కృష్ణమూర్తి రావు విమర్శించారు.

స్వయం నిర్ణయాధికారాల గురించి ఇంతగావాదిస్తున్న పాకిస్తాన్ ఇంతవరకు జనరల్ ఎన్నిక యొక్క పర్యాయమైనా జరగనేలేదని ఆయన అన్నారు.

ఇండియా హిట్లర్ ధోరణిలో మె. గుతున్నదట

భుట్టో అపనింద

కరాచీ. నవంబర్ 8 (పి.టి.ఐ.)

ఇరుగు పొరుగు దేశాలతో ఎలా మెలగాలనే విషయంపై పాక్ విదేశాంగ మంత్రి శ్రీజుల్ఫికర్ అలీ భుట్టో నేడు తిరిగి మరోసారి ఇండియాకు ఉపదేశం చాలని పూనుకొన్నారు.

గర్వోన్మత్తంగా మెలగడం తగదనీ, సమానత్వం అంతర్జాతీయ సంబంధాలకు ప్రాతిపదిక కావాలనేది శ్రీభుట్టో ఉపదేశ సారాంశం.

జైపూర్ ఎ.ఐ.సి.సి సమావేశంలో శ్రీకృష్ణమేనన్ ప్రసంగంపై వాఖ్యానిస్తూ "ఆయన హిట్లర్‌ను నిరిపోలిన పదజాలంతో" మాట్లాడారు.

ఇటీవల ఎన్నడూ జనవినీ ఎరుగని జాతీయ దురహంకారం ఆయన మాటల్లో ప్రతిధ్వనించినవి" అని భుట్టో తన అక్కసు వెళ్ళబోసుకొన్నారు.

భారత ప్రతినిధి శ్రీ యస్. వి. కృష్ణమూర్తి రావుపాక్ ఆరోపణలను ఖండిస్తూ ప్రసంగించారు.

"ఛాక్‌నోట్ గ్రామం చుట్టూ ఇండియా తన సైనిక బలాన్ని పెంపొందించుకోవడాన్ని కొనసాగిస్తున్నది అనే ఆరోపణ ద్వారా కాశ్మీర్‌లో యుద్ధవిరమణరేఖ పొడవునా ఉద్రిక్తతోనుకొనసాగించేందుకుయత్నించాయి.

"అదనపు దళాలను కొనివిలావడం ద్వారా ఛాక్‌నోట్ సమీపంలోఇండియా తన సైనిక బలాన్ని బ్రిగేడ్ వరకు పెంపొందించినదని "తాజాసమాచారం" అందినట్టుగా ఒకే విధమైన కట్టుకథను పాకిస్తాన్ పత్రికలు ప్రచురించాయి. అధికార వర్గం వారే ఈ కథలను ప్రచారంలోకి తెచ్చినట్టు భావించడం జరుగుతున్నది.

ఇంతకుపూర్వంకూడా పాక్ పత్రికలు ఇలాంటి ఆరోపణ ప్రచారం చేయడానికి పాకిస్తాన్ దురాక్రమణ చర్యలకు కప్పిపుచ్చుకోవాలన్న ఉద్దేశమే కారణమని తదువరి సంఘటనలవల్ల రుజువైనది ఇప్పుడు కూడాఅదే పద్ధతిలో పాకిస్తాన్ మరోచర్యకు సిద్ధ పడుతున్న దేమోఅనిపరిశీలకులు పరిశీలిస్తున్నారు.

జీవరాజ్ మెహతాకు కంటి ఆపరేషన్

న్యూఢిల్లీ, నవంబర్ 8 (పి. టి. ఐ.)

బ్రిటన్‌లో భారత హైకమిషనర్‌గా నియమితులై త్వరలో వదలివ్వబోతున్న డాక్టర్ జీవరాజ్ మెహతాకు నేడు కంటి ఆపరేషన్ జరిగింది.

చార్మినార్ ఫ్యాక్టరీ కార్మికుల ఊరేగింపు

హైదరాబాద్, నవంబర్ 8 (ఎ.ఎన్.ఎస్)

చార్మినార్ సిగరెట్టు ఫ్యాక్టరీ కార్మిక సంఘం కార్యదర్శిపై చర్య గైకొనలని కోరుతూ ఆ ఫ్యాక్టరీ కార్మికులు సుమారు 600 మంది నేడు మధ్యాహ్నం ఊరేగింపు జరిపారు.

కార్యదర్శిపై కొందరు కార్మికులు కొన్నిఆరోపణలు చేసినసంగతి పాఠకులకు విదితమే. రెండువారాల క్రితం జరిగిన కార్మికుల సమావేశంలో కొంత గలభాజరిగింది.

Printed by K R Pattabhiram B A for the Proprietor at the Deccan Chronicle Press 36, Sarojini Devi Road Secunderabad Managing Editor & Publisher: K R Nandagopal L.M.L.E. Editor: Gora Sastry.

కైరాన్‌పై ఆరోపణలు అవినీతి నిర్మూలన సంఘానికి సమర్పణ

రాజీనామాలు తగవని చెప్పినట్లు సంజీయ్య వెల్లడి

న్యూఢిల్లీ నవంబర్ 8 (యు ఎన్.ఐ)

పంజాబ్ కాంగ్రెస్ తిరుగుబాటుదారులు ముఖ్యమంత్రి కైరాన్‌పై సమర్పించిన ఆరోపణలను కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీసంజీవయ్య "పంజాబ్ సి.సి. అవినీతి నిర్మూలన సంఘం" కి పరిశీలార్థంపంపారు.

అవినీతి నిర్మూలక సంఘం పరిశీలన సాగిస్తున్న సమయంలో కాంగ్రెసుండి వైదొలగడంముచితం కాదని శ్రీ దర్యాలసింగ్, శ్రీ బ్రిష్‌భాన్‌తో రెండురోజులక్రితం చెప్పానని శ్రీ సంజీవయ్య పత్రికావిలేకరులకు తెలిపారు.

తిరుగుబాటు దారులకు సంజాయిషీ నోటీసులు

నవంబరు 2వ తేదీన ఢిల్లీలో, నిన్న చండీగఢ్‌లో తిరుగుబాటు దారులు ఏర్పాటుచేసిన సమావేశాలలో పాల్గొన్న కాంగ్రెసు వారులు, శాసన సభ్యులందరికీ సంజాయిషీ నోటీసులు జారీ చేయాలని పంజాబ్ ప్రదేశ్ కాంగ్రెస్ నిర్ణయించింది.

తిరుగుబాటు దారులు శాసనసభ కాంగ్రెసుపార్టీ నుండి రాజీనామా చేయాలని నిర్ణయించుకొన్నందు వల్ల ఏర్పడిన పరిస్థితిని గూర్చి విచారించడానికి నవంబరు 10వ తేదీ వాడు రాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గం, క్రమశిక్షణ సంఘ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని వి. సి. సి. అధ్యక్షుడుశ్రీ భగవత్‌దయార్ శర్మ పత్రికా గోష్ఠిలో నేడు వెల్లడించారు.

ప్రకటనలుచేసిన వారందరూ నిజంగా రాజీనామాలు చేస్తారని తనకు నమ్మకం లేదని శ్రీ శర్మ అన్నాడు. ఒత్తిడితీసుకరావడానికే ఈ ఎత్తుగడలు వేయడం జరుగుతున్నదని, కాంగ్రెస్ పార్టీ, ప్రతాప్‌సింగ్ కైరాన్‌కు వ్యతిరేకంగా ప్రచారం సాగిస్తున్నవారిని పార్టీ నుండి బహిష్కరించడం జరుగుతుందని హెచ్చరించారు. రాజీనామాలు చేస్తామని బెదరించడం అర్థంలేదని ఆయన అన్నారు.

నవంబరు 2వ తేదీ నాడు తిరుగుబాటుదారులు వెలువరచిన ప్రకటన క్రమశిక్షణకువిరుద్ధమని, కేవలం బాధ్యతారహితమైనదని ఆయన అన్నారు.

విచ్ఛిన్నకారులు పార్టీ నుండి వైదొలగితే పార్టీ బలహీనంకాబోదని పైగా ఇంకా బలాన్ని పుంజుకొంటుందని వారు నిజంగానే పార్టీ నుండి వెళ్ళిపోతే రాష్ట్ర కాంగ్రెస్‌లో శాంతి ఏర్పడి సంస్థ పటిష్టమవుతుందని కూడా పంజాబ్ పి.సి.సి అధ్యక్షుడు అన్నారు.

తిరుగుబాటుదారులందరూ అసెంబ్లీ, కౌన్సిల్ స్థానాలకు రాజీనామాలిచ్చి తిరిగి ఎన్నికకు నిలువాలని ఆయన సవాల్ చేశారు.

భువనేశ్వర్ మహాసభలో 'సోషలిజం' ప్రధానాంశం

శ్రీ సంజీవయ్య ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 8 (పి. టి. ఐ)

వచ్చే జనవరిలో భువనేశ్వర్‌లో జరిగే కాంగ్రెస్ మహాసభలో ప్రజాస్వామిక సోషలిజంపై ప్రతిపాదించనున్న అధికార తీర్మానం అన్నిటి కంటే ముఖ్యమైన అంశంగా ఉండగలదని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య అన్నారు.

జైపూర్ సమావేశంలో ప్రతిపాదించిన ముసాయిదా పత్రం, సవరణలతో సహా అభిప్రాయాల కోసం పి. సి. సీలకు పంపడం జరుగుతున్నదని శ్రీ సంజీవయ్య చెప్పారు.

పి. సి. సీలు ఒకనెలరోజుల తమ అభిప్రాయాలు తెలుపవలసి ఉంటుంది.

అధికార తీర్మానం ముసాయిదాను రూపొందించడానికిముందు ఏ. ఐ. సి. సి ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాల అభిప్రాయాలను పరిశీలిస్తుందని కూడా ఆయన చెప్పారు.

కె. పి.సి.సి. అధ్యక్ష పదవికి అభ్యర్థిత్వంపై అనిశ్చిత పరిస్థితి

పోటీ విషయం నిర్ణయం గైకొనలేదని శ్రీ మాధవన్ నాయర్ ప్రకటన

కాలికట్, నవంబర్ 8 (పి. టి. ఐ)

కేరళ పి.సి.సి. అధ్యక్ష పదవికి పోటీ జేసే విషయంలో తానింకా నిర్ణయం గైకొనలేదని శ్రీ కె. పి. మాధవన్ నాయర్ నేడిక్కడ ప్రకటించారు.

మరి రెండు, మూడు రోజులలో తాను నిర్ణయానికి రాగలనని ఆ విషయం పార్టీ వర్గాలకు తెలుపగలనని శ్రీ మాధవన్ నాయర్ అన్నారు.

హైదరాబాద్ గుంటూరు మధ్య అదనపు డీలక్స్ సర్వీసు

హైదరాబాద్, నవంబర్ 8

ఆంధ్రప్రదేశ్ స్టేట్‌రోడ్ ట్రాన్స్‌పోర్టు వారు, హైదరాబాద్-గుంటూరు మధ్య అదనపు డీలక్స్‌బస్సు రాత్రి సర్వీసును త్వరలో ప్రవేశ పెడతారు విజయవాడ-హైదరాబాద్‌ల మధ్య రాత్రిళ్ళు పార్సిళ్ళు రవాణా చేయడానికి కూడా ఈ సర్వీసును ఉపయోగిస్తారు.

శిక్షణ విన్యాసాలలో వాంపైర్ ఫైటర్లు పాల్గొనే ఏర్పాటు

న్యూఢిల్లీ, నవంబర్ 8 (యు.ఎన్.ఐ.)

సంయుక్త వైమానిక శిక్షణ విన్యాసాల సందర్భంగా చీకటి వేళలో శత్రు విమానాలను అటుకాయించే కార్యక్రమంలో రాత్రులందు పయనించడానికి అనువైన వాంపైర్ ఫైటర్లను కూడా భారత వైమానిక దళం వినియోగించనున్నది.

ఈ విన్యాసాలలో వందకు పైగా హంటర్, గ్నాట్, శాన్ చెర్రా, జెట్ విమానాలను ఉపయోగించడానికితోడుగా "వాంపైర్ - నైట్ - ఫైటర్లను" కూడా ప్రవేశపెట్టాలని సంకల్పించినట్టు పశ్చిమ మండల వైమానిక దళ సేనానిశిక్షణ విన్యాసాలలోపాల్గొననున్న భారత అమెరికన్ వైమానిక సిబ్బందికి పాలం విమానాశ్రయంలో అదేశాలను ఇస్తూ ఈ విషయాన్ని వెల్లడించారు.

గత ఆగస్టు నెల వరకు భారత వైమానిక బలం రవాణా దళాలతో పాటు అమెరికా వైమానిక బలగానికి చెందిన సి-130 స్క్వాడ్రన్ చేసిన "మహత్తర సేవను" ఆయన ప్రశంసించారు. తామిరివరకే ఆర్జించుకొన్న అనుభవ పైపుణ్యాలను ఈ సంయుక్త సమావేశంద్వారా అందరూ పెంపొందించుకోగలరని ఆయన ఆశాభావం ప్రకటించారు.

భారతవైమానిక దళ వ్యవస్థగురించి ఈ విన్యాసాల సందర్భంగా పశ్చిమమండలంలో జరిగే కార్యక్రమాలను ఆయన క్లుప్తంగా వివరించారు.

నర్సాపూర్ రాత్రి బస్సు డీలక్స్‌సర్వీసుగామార్పు

హైదరాబాద్, నవంబర్ 8

ఆంధ్రప్రదేశ్ స్టేట్‌రోడ్ ట్రాన్స్‌పోర్టుకార్పొరేషన్ వారు ప్రస్తుతంనడుపుతున్న, హైదరాబాద్ —నర్సాపురం, రాత్రిఎక్స్‌ప్రెస్ సర్వీసును యీ నెల 10వ తేదీనుంచి డీలక్సుసర్వీసుగా మారుస్తారు ఈరాత్రి డీలక్స్‌సర్వీసుకుతాత్కాలికంగా హైదరాబాద్‌నుంచి, విజయవాడకు రూ 10-40 ఏలూరుకు రూ 12-80 నర్సాపురానికి రూ 17-00 నర్సాపురం హైదరాబాద్‌రాత్రి సర్వీసులు యీనెల 11వ తేదీనుండిప్రారంభమవుతాయి.

అంజలి = సికింద్రాబాద్
బసంత్ = హైదరాబాద్



నర్తనశాల
మహాభారతంలోని ఒకానొక ఘట్టం
నటనాధ్యక్షులు శ్రీ రామేశ్వరరావు గారి
రోజు 3 ఆటలు :
2-30, 6-15, 9-30

జంటనగరాల ప్రజలకు ముఖ్యగమనిక
ఇంకా పదిరోజులు మాత్రమే
ఆదివారం, 1963 నవంబరు 17 వరకు
త్వరపడండి-అరుదుగా లభించే ఈ అవకాశాన్ని వదలకండి
కమల సర్కస్
★
ప్రతిరోజు 2 ప్రదర్శనలు:
6-30, 9-30
★
శనివారం, 3 ప్రదర్శనలు:
3-00, 6-30, 9-30
ఆదివారం 4 ప్రదర్శనలు
10-00, 3-00, 6-30 9-30
గంటలకు



రేట్లు : బాక్స్ సీటు రు. 5/-, ప్రత్యేక తరగతి రు. 3-50, మొదటి తరగతి రు. 2-80, రెండవ తరగతి రు 1-66 గ్యాలరీ రు 0-84
కూపన్లను కలిగియున్న నిజమైన విద్యార్థులకు ప్రత్యేక కన్సెషన్
ఎగ్జిబిషన్ గ్రౌండ్ — హైదరాబాద్
గమనిక : సికింద్రాబాద్ కు సర్కసు ఎంతమాత్రం మార్చబడదు.

ఛాక్‌నోట్ వద్దకు ఇండియా అదనపు సేన తరలించినదట

పాక్ పత్రికల దుష్ప్రచారం

కరాచీ, నవంబర్ 8 (పి.టి.ఐ)

"ఛాక్‌నోట్ గ్రామం చుట్టూ ఇండియా తన సైనిక బలాన్ని పెంపొందించుకోవడాన్ని కొనసాగిస్తున్నది అనే ఆరోపణ ద్వారా కాశ్మీర్‌లో యుద్ధవిరమణరేఖ పొడవునా ఉద్రిక్తతోనుకొనసాగించేందుకుయత్నించాయి.

"అదనపు దళాలను కొనివిలావడం ద్వారా ఛాక్‌నోట్ సమీపంలోఇండియా తన సైనిక బలాన్ని బ్రిగేడ్ వరకు పెంపొందించినదని "తాజాసమాచారం" అందినట్టుగా ఒకే విధమైన కట్టుకథను పాకిస్తాన్ పత్రికలు ప్రచురించాయి. అధికార వర్గం వారే ఈ కథలను ప్రచారంలోకి తెచ్చినట్టు భావించడం జరుగుతున్నది.

హిందీని ప్రవేశ పెట్టడానికి సంఘం

(1 వ పేజీ తరువాయి)

మైన చర్యలను సూచించే నిమిత్తంఅన్ని రాష్ట్రాలకు ప్రాతినిధ్యం కలిగిన సంఘాన్ని ఏర్పాటుచేయగలమని ప్రభుత్వం హామీఇచ్చింది. ఈహామీని పురస్కరించుకొని ఇప్పుడు ఈసంఘాన్ని ఏర్పాటు చేసారు.

ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాన్ని మరి మూడేళ్ళు పొడిగించాలన్న కేంద్రంప్రతిపాదనకు ముఖ్యమంత్రులు అంగీకరించారు.

విద్యార్థులలో క్రమశిక్షణా రాహిత్యాన్ని అరికట్టడానికి కాలేజీలు, యూనివర్శిటీలలో రాజకీయాలను ప్రవేశపెట్టకుండా రాజకీయ పార్టీలు తమమధ్య ఒక ఒప్పందానికి రావాలని యూనివర్శిటీ గ్రాంట్స్‌కమిషన్ చేసిన సూచనతో ముఖ్యమంత్రులు అంగీకరించారు.

ముగ్గురు పాకిస్తానీయుల అరెస్టు

జల్‌పాయిగిరి, నవంబర్ 9 (యు ఎన్ ఐ)

ఇద్దరు ఫార్వర్డ్ బ్లాకు సభ్యులు శ్రీ అమర్ రాయిప్రధాన్ ఎం.ఎల్.ఎ, ప్రొఫెసర్ నిర్మలోస్, బెరుబారి ప్రతిఘటన సభ్యులైన శ్రీ సుభాష్ మజుందార్, శ్రీ నితీష్ రాయిప్రధాన్‌ను ఇవ్వాళ దక్షిణ బెరుబారిలో మనిక్ గంజ్ ఘాట్ వద్ద అరెస్టు చేశారు.